




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 150 బుధవారం 21 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 24 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## నితిన్ నబిన్ సిన్హా ఏకగ్రీవం

### భాజపా కొత్త సారథిగా పార్టీ కార్యాలయంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ

**హాజరైన ప్రధాని మోదీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**కార్యకర్త అత్యున్నత స్థానానికి ఎదగడం భాజపాలోనే సాధ్యం**

వివిధ అంశాగీ పై నితిన్ భావోద్వేగ ప్రసంగం

నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం



భారతీయ జనతా పార్టీ నూతన గీతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన గీతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు గీపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాగ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు.

3

## శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

విచారణలో దూకుడు పెంచిన ఈడీ

మూడు రాష్ట్రాల్లో ఏకకాగీంలో సోదాగీం



3



## బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

### పెట్టుబడుగీకు గమ్యస్థానం ఇండియా

### దావోస్‌లో ఇండియా లాంజ్ ప్రారంభంలో చంద్రబాబు

**దావోస్ :** భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందుతోందని గీపీ నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే భారత్ ఇప్పుడు పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానమని పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇండియా లాంజ్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తి చాటేలా టీమ్ ఇండియాగా అంతా కలిసి పనిచేద్దామని వివిధ రాష్ట్రాల

మిగతా 2 లో



**దావోస్‌లో బిజీగా సీఎం చంద్రబాబు**

**పలువురు ప్రముఖులతో భేటీలు**

**పారిశ్రామిక విధానంపై బాబు వివరణ**

## పెట్టుబడులకు ఏపీ అతిపెద్ద మార్కెట్

నాలెడ్జ్ ఎకానమీ మీదనే దేశ ఆర్థిక వ్యవస్థ

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగువారు ఫస్ట్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు

క్యాంటం కంప్యూటింగ్‌పై ఐబీఎం సీఈవోతో చర్చ

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు

యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ

## ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్

### రాష్ట్రంలో 50శాతం పచ్చదనం

**్రన్ కవర్, గ్రేట్ ్రన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్షాలకు ప్రాధాన్యం**

**తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకం**

**నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సన్నద్ధం కావాలి**

**అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులతో పవన్ కళ్యాణ్ సమీక్ష**



**అమరావతి :** రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉ ప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు

మిగతా 2 లో



## టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు

.. వివరాలు 2లో

## వీధి కుక్కలపై ఇచ్చిన తీర్పుపై విమర్శలు

మేనకాగాంధీ తీరుపై సుప్రీం ఆగ్రహం

.. వివరాలు 3లో

## ఏపీలో లక్షకోట్ల ప్రాజెక్ట్

**ముందుకు వచ్చిన ఆర్ఎంజెడ్ సంస్థ**

**మంత్రి లోకేశ్ సమక్షంలో చర్చలు**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల గీర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. గీపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ఆర్ఎంజడ్ సంస్థ గీపీలో మరో భారీ పెట్టుబడి పెట్టనుంది. మంగళవారం దావోస్‌లో

మిగతా 2 లో

**విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్**

**ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు**



## ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

### అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం

**విజయవాడ :** ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

మిగతా 2 లో

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్



మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రులు, మంత్రులకు పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు భారత్ వైపు మాత్రమే చూస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం అంతా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉందని వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి అగ్రస్థానానికి చేరుతుందని సీఎం పేర్కొన్నారు.మన దేశానికి బలమైన నాయకత్వం ఉందని... మన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పామని తెలిపారు. పటిష్టమైన వ్యవస్థల రూపకల్పన కూడా జరుగుతోందని వివరించారు. దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా భారత్‌కే ప్రాతినిధ్యం వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాలుగా పోటీపడినా.. దేశంగా ఒక్కటిగానే ఉన్నామని, పరస్పరం సహకరించుకుంటున్నామని వెల్లడించారు. సంపద ఒక్కటే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఏపీలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోందో నేర్చుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

## పెట్టుబడులకు ఏపీ అతిపెద్ద మార్కెట్

నాలెడ్జ్ ఎకానమీ మన దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తోందని.. దీని ద్వారా సంపద సృష్టి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని పేర్కొన్నారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందని ఆయన వెల్లడించారు. మంగళవారం.. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలతో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై చర్చించారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి, ఏపీ సానుకూలతలపై మాట్లాడారు. దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటానని.. కొత్త ఆలోచనలు పంచుకుంటానని వెల్లడించారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వివరించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని ఏపీని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని చెప్పుకొచ్చారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉందని, దీంతో తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌లు అత్యుత్తమ గమ్య స్థానాలని చెప్పుకొచ్చారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారని తెలిపారు సీఎం.

గతంలో పారిశ్రామిక వేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూలాంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. తమకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలని.. అందుకు ఏపీకి రావాలని పిలుపునిచ్చారు. దీనికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామని.. ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని వ్యాఖ్యానించారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్సును ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని వివరించారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్‌పోర్టులు రాష్ట్రానికి ఉన్న బలమని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని తెలిపారు. అక్కడ అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితులను స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరోకటి లేదని.. పారిశ్రామికవేత్తలకు ఏపీ అతిపెద్ద మార్కెట్ అవుతుందని

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి




**అమరావతి :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్‌గఆ నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలం గా స్పందించారు. కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు. ఇకపోతే యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా

ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

# ఏపీలో లక్షకోట్ల ప్రాజెక్ట్

మొదటి పేజీ తరువాయి

ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉఅఅ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్ఎంజడ్ సంస్థ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుందన్నారు. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ఎంజడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది.

## విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

## ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు



విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు.

# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్



మొదటి పేజీ తరువాయి

ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెళగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బ్జడెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

## మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌న్నే ÷నైల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం మంగళవారం పాఠశాలలకు సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా ఉంది. మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్.,మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.,మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.,మార్చి 23వ గణితం.,మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.,మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్. మార్చి 31వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ



మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు.. అప్రమత్తతే రక్షణ

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి:** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రవ-త్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. ఈమేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వివిధ సైబర్ మోసాలను ఉదహరిస్తూ, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను, ఇటీవల జరుగుతున్న ప్రధాన సైబర్ మోసాలను ఆయన వివరించారు. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, లోన్ యాప్స్, కేవైసీ అప్‌డేట్,లింక్స్ వంటి మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ సంస్థలు లేదా బ్యాంకులు ఎప్పుడూ వీడియో కాల్స్ చేసి డబ్బులు అడగవని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దని అన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు కానీ, ఓటీపీలు కానీ ఎవరికీ చెప్పవద్దని, సోషల్ మీడియాలో వచ్చే అనవసరపు ప్రకటనలు, పార్ట్-టైమ్ ఉద్యోగాల ఆఫర్లను నమ్మవద్దని అన్నారు. వీడియో కాల్స్ మాట్లాడేటప్పుడు ముఖం చూపించకుండా బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటి గంట లోనే స్పందించాలని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలందరూ సైబర్ భద్రతా నియమాలను పాటిస్తూ, సైబర్ నేర రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దడంలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో కర్ణాటక ఉన్నతస్థాయి అధ్యయన బృందం పర్యటన



**విజయవాడ:** కన్నడ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ కేఎం గాయత్రి సారథ్యంలోని ఎనిమిది మంది సభ్యులతో కూడిన కర్ణాటక ఉన్నతస్థాయి అధ్యయన బృందం జిల్లాలో పర్యటించింది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ భాష, సాంస్కృతిక శాఖతో పాటు మైనారిటీ శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృంద సభ్యులు కలిశారు. కర్ణాటకలో ద్రావిడ భాష తుళును రెండో అధికారిక భాషగా గుర్తించాలనే సంకల్పం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో ద్వితీయ భాషగా ఉర్దూ అమలు తీరును అధ్యయనం చేసేందుకు ఈ బృందం పర్యటించింది. విద్యా రంగంతో పాటు పంచాయతీలు, పోలీస్ స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో రెండో అధికార భాష అమలు తీరుపై బృందం సమాచారాన్ని సేకరించింది. రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ అధికారులతో పాటు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు బృందానికి అవసరమైన సమాచారాన్ని అందించారు. కలెక్టర్ లక్ష్మీశ... బృందంతో ముచ్చటించి, సందేహాలు నివృత్తి చేశారు. ఈ బృందంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కన్నడ చైర్ ప్రొఫెసర్ తో పాటు తుళు కమిషన్ చైర్మన్ తదితరులు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు తెలిపారు.

# సే నో టు డ్రగ్స్-డ్రగ్స్ వద్దు బ్రో

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు




**నర్సీపట్నం:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టారు." సే నో టు డ్రగ్స్ -- డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో మంగళవారం అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, పెదబొడ్డేపల్లి జంక్షన్, చోడవరం రోడ్డు మొదలైన ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సి ఎం ఆర్ జ్యువెల్లరీ సంస్థ సామాజిక బాధ్యతగా సహకారం అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. యువతను డ్రగ్స్ ముప్పు నుంచి కాపాడడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని, మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం లభిస్తే పోలీసులకు వెంటనే తెలియజేయాలని పట్టణ సిఐ గఫూర్ ప్రజలను కోరారు.

# తహసీల్దార్ ప్రసాద్ ఆకస్మిక మృతి

**విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో అకాల మరణం**

**రెవెన్యూ శాఖలో విషాదఛాయలు**



**కొయ్యూరు:** మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎల్.వి. ప్రసాద్ మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన ఆయనను వెంటనే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయంలో సుదీర్ఘకాలం సేవలందించిన ప్రసాద్, పదోన్నతిపై గొలుగొండ మండలంలో కొంతకాలం పనిచేశారు. అనంతరం ఇటీవలే అల్లూరి జిల్లా కొయ్యూరు మండలానికి బదిలీపై వచ్చి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మృదుస్వభావం కలిగిన వ్యక్తిగా రెవెన్యూ శాఖలో మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రసాద్ మృతి వార్తతో ఆశాఖలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా తహసీల్దార్ ప్రసాద్ మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన అకాల మరణం తీరని లోటని పేర్కొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరు మార్పు కుట్ర పూరితం

**ప్రజల హక్కులపై ప్రత్యక్ష దాడి**

**చట్టాన్ని పథకంగా మార్చే ప్రయత్నం రాజ్యాంగ విరుద్ధం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మ దేవదానం**



**సూళ్లూరుపేట:** భారతదేశ గ్రామీణ పేదల జీవితాల్లో ఆశాజ్యోతిగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) పేరును మార్చి, దాన్ని జి రామ్ జి అనే కొత్త నామకరణంతో ఒక పథకంగా మలచే ప్రయత్నం జరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మ దేవదానం అన్నారు. ఇది కేవలం పేరు మా-ర్పు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై, ప్రజల హక్కులపై జరిగిన ప్రత్యక్ష దాడి అని ఆయన ఆగ్రహం వ్య చేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఏ ఒక చట్టం అని, ప్రభుత్వం దయాదాక్షిణ్యంగా ఇచ్చే పథకం కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. గ్రామీణ పౌరులకు సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధిని హక్కుగా కల్పించే చట్టబద్ధమైన హామీ ఇది. ఈ చట్టాన్ని పథకంగా మార్చడం ద్వారా ప్రజలకు ఉన్న చట్టబద్ధమైన హక్కును తొలగించి, ప్రభుత్వ ఇష్టానుసారం ఇచ్చే సహాయంగా చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవన హక్కు), ఆర్టికల్ 39 (జీవనోపాధి హక్కు) స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ఈజీఏలో మహాత్మా గాంధీ పేరు యాదృచ్ఛికంగా చేరలేదని, గ్రామ స్వరాజ్యం, శ్రమ గౌరవం, స్వయం ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వంటి గాంధీజీ ఆలోచనల సారాంశానికి ప్రతీకగా ఆ పేరు ఉందని కాంగ్రెస్ గుర్తు చేశారు. ఆ పేరును తొలగించడమంటే గాంధీజీ సిద్ధాంతాలను, చారిత్రక సంస్కరణలను ప్రజల జ్ఞాపకాల నుంచి తొలగించే ప్రయత్నమేనని ఆరోపించారు. దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, గ్రామీణ వలసలు, ఉపాధి కొరత వంటి అసలు సమస్యలను పక్కనపెట్టి, పేరు మార్పులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం విచారకరమని కాంగ్రెస్ వ్యాఖ్యానించారు. ఇది పాలనా సంస్కరణ కాదు, కేవలం బ్రాండ్ మార్పు రాజకీయాలు మాత్రమేనని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసే ఏ చర్యనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఏ ఒక పథకం కాదని, అది పేదల జీవనాధారం, శ్రమకు గౌరవం, ప్రజాస్వామ్యానికి ప్రతీక అని తుమ్మ దేవదానం పేర్కొన్నారు.

# సరైన అవగాహనతోనే సైబర్ నేరగాళ్లకు కళ్లెం

**ఆశ, భయం.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కేలా చేస్తాయి**


**అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

**సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్.శ్రీనివాస్**



**విజయవాడ:** ప్రజల కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్లు గద్దల్లా తన్నుకుపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సరైన అవగాహన ద్వారానే సైబర్ నేరగాళ్లకు కళ్లెం వేయొచ్చని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నగరంలోని ఏపీ స్టేట్ గెస్ట్ హౌజ్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో సైబర్ నేరాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఒకవైపు మనం ఎన్నో సౌకర్యాలు పొందుతున్నాం.. ఇదే సమయంలో మరోవైపు సాంకేతికత ఆసరాతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం, సురక్షితంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించే విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకునేందుకు కారణమవుతాయని.. అందువల్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ నేరాలకు సంబంధించిన ఉదాహరణలు, ఇప్పటికే నమోదైన కేసులతో సహా వివరించి, ఎలా మోసాలు జరుగుతున్నాయో స్పష్టంగా తెలియజేశారు. డిజిటల్ అరె-స్టులు, ఏసీబీ అధికారులమంటూ వచ్చే ఫేక్ కాల్స్ తదితరాలపైనా అవగాహన కల్పించారు. ఒకవేళ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, గోల్డెన్ అవర్‌లో టోల్ ఫ్రీ నంబర్ (1930) ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా పోలీస్ వెబ్సైట్ లోని సమాచారాన్ని కూడా పొంది, సరైన అవగాహనతో సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ పొందాలన్నారు. సైబర్ నేరాలపై కేవలం వ్యక్తిగతంగా కాకుండా, బంధువులు, స్నేహితులు, సహోద్యోగులతో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఐ ఎన్. శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎసచవతీతీచ బీడబ్ల్యూ దాసన్, డీఐపీఆర్వో కేవీ రమణరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణ, భూ సేకరణ కోర్టు రిజిస్ట్రార్ ఎన్.సూర్యనారాయణ, ఐ అండ్ పీఆర్, డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అపాచీ కంపెనీలో కార్మికుడి అనుమానాస్పద మృతి



**తడ:** అపాచీ కంపెనీలో కార్మికుడు అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపింది. నాయుడుపేట మండలం గొట్టిప్రోలు, తనమాల గ్రామానికి చెందిన దార్ల యుగంధర్ (41) అపాచీ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం కంపెనీలోని ప్లాంట్--బి బాత్రూంలో యుగంధర్ ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. బాత్రూంలోకి వెళ్లిన తోటి కార్మికులు వేలాడుతున్న మృతదేహాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే విషయం యా-జమాన్యం, పోలీసులకు తెలియజేశా-ారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ రెడ్డిని ఫోన్‌లో వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ "ఈ సంఘటన ఇంకా నా దృష్టికి రాలేదు. విషయం తెలిసిన వెంటనే డెవలప్మెంట్ కమిషనర్, సెజ్ విశాఖపట్నం అనుమతులతో కంపెనీలోకి ప్రవేశించి విచారణ జరిపి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని వెల్లడించారు. ఈ కంపెనీలో వేరే ఇతర కార్మిక వెల్ఫేర్ సమస్యలు ఉన్న మీడియా ద్వారా గాని, నేరుగా నాకు గాని తెలియపరచిన యెడల లోతైన విచారణ జరిపి తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్మికుడి మృతి అనుమానాస్పదంగా ఉండటంతో సహ కార్మికులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం నిజాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం!

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్ల ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వ-రలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న

ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.




కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఇస్తేమాకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రుల ఆదేశం**

**5 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా**

**ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్ష చేసిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**కడప:** నగరంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. కొప్పర్తి పారిశ్రామికవాడ సమీపంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జాతీయ స్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను మంత్రులు ఆదేశించారు. మంగళవారం మంత్రుల బృందంతో పాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేత్, వివిధ శాఖల అధికారులతో కలసి ఇస్తేమా నిర్వహణ తుది ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు తరలివస్తున్నారు. దాదాపు 5 లక్షల పైగా ముస్లింలు ఇస్తేమాకు హాజరవుతారని పేర్కొన్న మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. లక్షలాదిగా తరలివస్తున్న వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అన్ని ప్రభుత్వ శాఖలు ముందుకు సాగాలని మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనలు చేశారు. ఇస్తేమాకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు భద్రతా ఏర్పాట్లు, రవాణా నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య శిబిరాలు తదితర అంశాలపై మంత్రులు ఫరూక్, సవితమ్మ, రాంప్రసాద్ రెడ్డిలు అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. ఇస్తేమాకు తరలి వచ్చే భక్తులు భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కార్యచరణబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని మంత్రులు ఆదేశించారు. జాతీయ స్థాయి జమాతే తబ్లిగి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించిన మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్ల ను చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగగా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారని, ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ స్థానిక శాసనసభ్యులు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారనన్నారు. ప్రభుత్వం అన్ని విభాగాల ద్వారా అవసరమైన వసతులు, తాగునీరు, రోడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేసిందని. 100 పడకల ఆసుపత్రి, 350 మంది పారిశుధ్య కార్మికులు, బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని,మైనార్టీలను గౌరవించే కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనన్నారు. ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, డిఆరచవతీతీచ విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడచవతీతీచం శ్రీనివాస మూర్తి, డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎనచవతీతీచ రమణ,ఆర్ డబ్ల్యు ఎస్ ఎసచవతీతీచ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎసచవతీతీచ చంద్ర శేఖర్, నాయకులు బిటెక్ రవి, అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖ ఉత్సవ్

## లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేసిన అనిత




**విశాఖపట్నం:** విశాఖపట్నం ప్రజలకు, ఎన్డీఏ కూటమికి అవినాభావ సంబంధం ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. హెల్దీ, వెల్తీ, హ్యాపీనే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటుందని తెలిపారు. అనకాపల్లి జిల్లా వైభవం చాలా గొప్పదని చెప్పుకొచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కర్టెన్ రైజ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనిత, కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి ఎంపీ, ఎమ్మెల్యేలు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత ప్రసంగించారు. ఏకకాలంలో విశాఖపట్నం, అనకాపల్లిలో ఈ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగరం నుంచి శిఖరం వరకు టైటిల్‌తో.. ఇండియాస్ బి÷-గగెస్ట్ బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. ఏటికొప్పాక బొమ్మలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని హోంమంత్రి అనిత సూచించారు. మూడు జిల్లాల్లో విశాఖ ఉత్సవ్‌ను అద్భుతంగా డిజైన్ చేశారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రోజులు ఉన్నాయని తెలిపారు. విశాఖలో యోగా డే గిన్నిస్ రికార్డ్ సాధించిందని వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ గ్రాండ్ సక్సెస్ అవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తాగితే ఆరుకు కాఫీ తాగాలి, తింటే అనకాపల్లి బెల్లం తినాలని.. చూస్తే విశాఖ ఉత్సవ్‌ను చూడాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు అందాలను మరింత అందంగా చూపించేలానే ప్రయత్నంతో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ ఉత్సవ్‌ను మూడు జిల్లాల ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్‌ను దేశంలోనే పెద్ద బీచ్ ఫెస్టివల్‌గా బ్రాండింగ్ చేస్తున్నామని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. సంక్రాంతి ఘనంగా చేసుకున్నామని అన్నారు. విశాఖ ఉత్సవ్ ఘనంగా నిర్వహించుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న వంటకాలను విశాఖ ఉత్సవ్‌లో ప్రోత్సహించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు

# ట్రాఫిక్ క్లియర్‌లో ప్రత్యేక శ్రద్ధ

## కానిస్టేబుల్ జయశాంతికి హోంమంత్రి అభినందన

**అమరావతి :** మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వ-రలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమీపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సమయంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి విధి నిర్వహణలో లేకపోయినా తన బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 21 జనవరి 2026



# పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, జనవరి 20 (మనసు లో మాట) :** జిల్లా లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు తో కలిసి పదవతరగతి పబ్లిక్ పరీక్షల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు కొరకు నియమించిన 266 మంది అడాప్షన్ అధికారులతో పాటు గిరిజన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు, అన్ని మండలాల ఎంఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పది పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు మెదటి ప్రయత్నం లోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్దంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదప మాత్రమే ఇంటికి పంపించాలన్నారు. బాలికల హాస్టలు లోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించ కూడదన్నారు. విద్యార్థుల కు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ద తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# అనకాపల్లి లో ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు





**అనకాపల్లి, జనవరి 20 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణం లో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణం లో ఉత్సవ కమిటీ అధ్వర్యం లో మంగళవారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అనకాపల్లి పురవీదులలో వెండి రథం పై శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో ఘనంగా ఊరేగించారు. ముఖ్యఅతిథి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శ్రీ కన్యకా పరమేశ్వరి కి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణ ని ఆలయ కమిటీ పూర్ణకుంభం తో స్వాగతం పలికి అమ్మవారి మూలవిరాట్టు కు క్షీరాభిషేకాలు, పంచామృతాలు అభిషేకం గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు వుప్పల రవిజవహర్, కార్యదర్శి శ్రీధరాల సోమరాజు, కోశాధికారి కడిమిశెట్టి అచ్యుతరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి మాణిక్, కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డోల బాల వీరాంజనేయులుకు వినతి

## పత్రం అందజేస్తున్న డొక్క నాగభూషణం



**మునగపాక, జనవరి 20, మనసులో మాట..** సెక్రటేరియట్ లో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి గారు డోల బాల వీర ఆంజనేయులు స్వామి చాంబర్ లో వారి ని కలిసి దళిత కులానికి చెందిన ఆడపడుచులు ఇతర కులాల ఏ ఒక్కరి చేతిలో హత్యచారానికి గురైన అమ్మాయిలకు ఆయా జిల్లాల్లో, మండలంలోని పోలీస్ వారు ఎఫ్ ఐ ఆర్కట్టి చార్జషీట్ కూడ నమోదు చేసిన పిమ్మట వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు వరకు నష్టపరిహారం భాద్యతూరాలకు ఇప్పించాలని రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం వినతి పత్రం అందజేశారు. అన్ని జిల్లాల్లో డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ వారికి పెండింగ్ లో కేసులు అన్ని కూడ పూర్తి చేయగలరందులకు కోరడము అయినది. అంతేకాకుండా అనేక మండలంలోని రాష్ట్ర వ్యాప్తంగా దళితు రైతు సోదరులు జీరాతీ భూములను ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా బంజరు భూములు ఆ యొక్క భూముల్లో పంట పండించి జీవనోపాధి పొందుటాకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో షెడ్యూల్ కాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడి వారికి బోర్ వేయించి మోటార్ కూడా మంజూరు చేయటకు కూడా సదరు మంత్రి వారిని ధరఖాస్తు ద్వారా కలిసి విన్నవించారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని డొక్కా నాగభూషణం




# సాగరం నుంచి శిఖరం వరకు

## జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు వైభవంగా 'విశాఖ ఉత్సవ్ 2026'

**పాడేరు రూరల్ జనవరి 20 (మనసులు మాట)..** ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవం, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో 'విశాఖ ఉత్సవ్ 2026'ను జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నంతో పాటు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఏకకాలంలో ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు.

ఈ మేరకు విశాఖ కలెక్టరేట్ మీటింగ్ హాలులో రాష్ట్ర మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, హోంమంత్రి వంగలపూడి అనిత, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం డైరెక్టర్ ఆమ్రపాలి కాట పాల్గొని ఉమ్మడి సమీక్ష నిర్వహించారు. అనంతరం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ అరేనాలో 'విశాఖ ఉత్సవ్' కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ



సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఈ ఏడాది 'సీ టూ స్కై' (సాగరం నుంచి శిఖరం వరకు) థీమ్‌తో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు జిల్లాల వ్యాప్తంగా 20 వేదికల్లో 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక కార్యక్రమాలు జరగనున్నాయని వెల్లడించారు. ఈ ఉత్సవాల ద్వారా సుమారు రూ.500 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరగడంతో పాటు 3,000 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అంచనా వేశారు. విశాఖలో ప్రారంభమై అనకాపల్లి జిల్లాలో ముగింపు వేడుకలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయని తెలిపారు. స్థానిక కళాకారులకు ప్రాధాన్యతనిస్తూ, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. భద్రత, రవాణా, మౌలిక సదుపాయాల్లో ఎక్కడా లోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయ కృష్ణన్, దినేష్ కుమార్, నగర సీపీ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖ ఉత్సవ్‌ను ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు.

## అభివృద్ధిలో ఆంధ్ర రాష్ట్రం

# దేశానికి తల మాణికం

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.. - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన...





**కె కోటపాడు, జనవరి 20 (మనసులో మాట)..** ఆంధ్ర రాష్ట్రాన్ని భారతదేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని భూగర్భ గనుల,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి జిల్లా కోటపాడు మండలం లో రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం. పెద్దాడ పంచాయతీ శివారు బొట్ట వారి పాలెం లో 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి కన్నూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సరిగడి కార్యక్రమానికి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం రొంగ లి నాయుడుపాలెం గ్రామంలో ఒక కోటి 68 లక్షల రూపాయలతో మూడు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర రాష్ట్రాన్ని దోపిడీ కి గురైందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి విజన్ తో చంద్రబాబు నాయుడు ఇద్దరూ సమన్వయంతోబ 20 లక్షల ఉద్యోగాలు తో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని ఉద్దేశంతో ముందుకు వెళ తున్నారని అన్నారు. దేశం మొత్తం కూడా ఆంధ్ర రాష్ట్రం వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సుమారు 55 వేల కోట్ల రూపాయలతో పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణము వంటి ఎన్నో ఖర్చుతో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఇంత అభివృద్ధి జరుగుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని, ఎంతోమంది అమాయక ప్రజలను రౌడీ మూకలతో హత్యలు చేయిస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కూకటి వేళ్ళతో వైసిపి ప్రభుత్వం భూస్థాపితం అవడం ఖాయమని మంత్రి కొల్లు రవీంద్ర జోష్యం చెప్పారు. అంతకుముందు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయ ణ మూర్తి మాట్లాడుతూ ఎంపీ సీఎం రమేష్ తో ప్రణాళిక ద్వారా మాడుగల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని, అలాగే పినగాడి నుండి మాడుగుల వరకు నాలుగు రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఆయా గ్రామాలకు రోడ్డు నిర్మాణం జరిగినట్లయితే ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని అన్నారు. సభాధ్యక్షులు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జూ రెడ్డి రాము స్థలం సమకూర్చుకుం దామని కళ్యాణ మండ నిర్మాణానికి సహకరించాలని మంత్రి కొల్లు రవీంద్రను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్లు పి వి జి కుమార్, బత్తుల తాతయ్య బాబు మరియు కూటమి నాయకులు అలాగే అన్ని శాఖల అధికారులు, కూటమి కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 25 న రాజుపాలెం సూర్యనారాయణమూర్తి దేవాలయం లో

# రథసప్తమి మహోత్సవానికి సన్నహాలు

## - ముఖ్య అతిథి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పర్యవేక్షణ



**అనకాపల్లి, జనవరి 20 (మనసు లో మాట):** అనకాపల్లి మండలం రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆలయంలో ఈనెల 25 న ఘనంగా నిర్వహించడానికి రథసప్తమి మహోత్సవానికి సన్నహలు జరుగుతున్నాయి. మంగళవారం ముఖ్య అతిథి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మహోత్సవ ఏర్పాట్లు ను ఆదికారులతో కలిసి పర్యవేక్షించారు. మహోత్సవ ఏర్పాట్లపై క్యూలైన్లు, రోడ్లు, పార్కింగ్, దర్శనార్థమై విచ్చేసే భక్తులకు వసతులు, పర్యవేక్షణ చేసి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు, లైటింగ్, మంచినీరు, ఆరోగ్యం, రక్షణ, ట్రాఫిక్ సమస్యలు గురించి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు, దేవస్థానం కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రామకృష్ణ ని స్వామివారిని దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, సీఐ అశోక్ కుమార్ , ట్రాఫిక్, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ డిపార్ట్మెంట్ల అధికారులు, దేవస్థానం కమిటీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎన్జిటి కమిటీ సమావేశం

**విజయనగరం,( మనసులోమాట )జనవరి 20:** జాతీయ హరిత ట్రిబ్యునల్ జిల్లాస్థాయి కమిటీ తొలి సమావేశం కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో జరిగింది. ఎన్జీటీ సూచనలకు అనుగుణంగా కమిటీ చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను నిర్వహించి నివేదికలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణ, ఏరివేత తదితర అంశాలను పరిశీలించాలని కే.అప్పలరాజు, పబ్లిక్ హెల్త్ ఈఈ జ్యోతి, పర్యావరణ సహాయ ఇంజనీర్ చంద్రకళ, ఇతర మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## - అరకు శాసన సభ్యులు రేగం మత్స్య లింగం పిలుపు



**అనంతగిరి జనవరి 20 (మనసులో మాట)..** అనంతగిరి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సొంత ప్రయోజనల కోసం కాకుండా పార్టీ కోసం కష్టపడితే ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్య లింగం పిలుపునిచ్చారు మండలంలో కొండిబా గ్రామంలో గల ఏపిల్ రిసార్ట్స్ నందు మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలు మండల కమిటీ సభ్యులు కమిటీలు ఏర్పాటు చేసి అవగాహనం కల్పించాలని ఆయన అన్నారు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు మెడికల్ కాలేజీలు చేపట్టిన ఘనత వైఎస్ఆర్ పార్టీ దేనని ఆయన పేర్కొన్నారు

అనంతరం అరకు నియోజకవర్గ పరిశీలకులు సత్యారావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ భాగంగా కోటి సంతకాలు సేకరించిన ఘనత అరకు నియోజకవర్గం దేనని అభినందించారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో 24 పంచాయితీల సర్పంచులకు 14 ఎంపీటీసీ స్థానాలకు అత్యధిక మెజారిటీతో గెలిపించి మండలంలో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్ర సూర్యనారాయణ దూరు గంగన్న దొర మాజీ జెడ్పిటిసి సభ్యులు రేగబోయిన స్వామి ఎస్టీ సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షురాలు తెడబరికి మిత్తుల గుజ్జల మధుసూదన్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీపీ శెట్టి నీలవేణి పాంగి అప్పారావు ఫోరం అధ్యక్షులు దోనేరు దానియేలు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పాడేరు రోడ్డు ప్రమాదంలో

# ఐదుగురికి తీవ్ర గాయాలు



**పాడేరు । రూరల్ జనవరి 20 (మనుసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కొత్త పాడేరు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. లెగిసాపల్లి నుంచి ప్రయాణికులతో పాడేరు వైపు వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో పలువురు ప్రయాణికులు ఉన్నారు. వేగం లేదా రోడ్డు పరిస్థితుల కారణంగా ఆటో అదుపు తప్పి రోడ్డుపై పలుమార్లు తిరుగుతూ బోల్తా పడినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ రామచంద్ర, ఈఎంటి సుజాత గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.



### అర్హులందరికీ ఎస్.వై.ఎం., ఎన్.పి.ఎస్.

# పింఛన్లను వర్తింపజేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**

**విజయనగరం,(మనసులోమాట) జనవరి20:** అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రత కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ధన్, అదేవిధంగా ఇటీవలే చిరు వ్యాపారుల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ధన్ పథకాలను అర్హులందరికీ వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ రెండు పథకాలను లక్ష్యం మేరకు ఈ ఏడాది మార్చిలోగా సుమారు 15 వేల మందికి వర్తింప, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కమిటీ సభ్యులకు సూచించారు. ఇప్పటివరకు సుమారు 9,300 మంది ఈ పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

**26 నుంచి స్పెషల్ డ్రైవ్..**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు స్పెషల్ డ్రైవర్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లును కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. హోటల్లు, దుకాణాలు, వ్యవసాయ పనుల్లో బాల కార్మికులు ఉండే అవకాశం ఉందని, వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిఎల్ ప్రసాదరావు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# గాయపడిన పోలీస్ కానిస్టేబుల్ ఆరోగ్యంపై హోం మంత్రి అనిత ఆరా

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు**

**విజయనగరం, (మనసులోమాట) జనవరి 20:** విజయనగరం జిల్లా గజపతినగరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ తిరుపతిరావు విధి నిర్వహణ సమయంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన తిరుపతిరావు ప్రస్తుతం జిల్లా సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోం మంత్రి అనిత, కానిస్టేబుల్ తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, ప్రస్తుతం అందిస్తున్న వైద్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ తిరుపతిరావుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మంత్రి అనిత ఆదేశించారు. అవసరమైతే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు.

అదేవిధంగా తిరుపతిరావు భార్యతో ఫోన్‌లో మాట్లాడిన హోం మంత్రి, ఆమెకు ధైర్యం చెప్పారు. తిరుపతిరావు కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో కూడా మాట్లాడిన హోం మంత్రి, చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.

# సంస్థాగత నిర్మాణం పై సీఆర్పీలకు, ఈనారీస్ కు శిక్షణ

**ఏపిఎం బాలరాజు**




**మునగపాక, జనవరి 20, మనసులో మాట..** వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న రైతాంగానికి చేయూతనిచ్చే అంశంలో భాగంగా మంగళవారం సి ఆర్ పి, ఈనారీస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎం బాలరాజు మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం, ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు, జెండా గూర్చి సమావేశంలో అవగాహన కల్పించారు. బ్యాంకు లింకేజీ, మహిళల ఉన్నతి కోసం, వ్యవసాయదారిత జీవనో పాదులు, వ్యవసాయతర జీవనోపాదులు గూర్చి ఈ సమావేశంలో క్షుణ్ణంగా శిక్షణఇవ్వడం జరిగిందని బాలరాజు తెలిపారు. ఈ శిక్షణ అనంతరం షార్ట్ లపై ప్రజెంటేషన్ చేయించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా సిఆర్పిలు, ఈనారీలు, సీసీలు పాల్గొన్నారు

# పి.జి.ఆర్.ఎస్., రెవెన్యూ క్లినిక్ విశేష స్పందన

**- 177 వినతుల స్వీకరణ రెవెన్యుకు సంబంధించిన 86 వినతులు - వినతులు పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదు**

**- రెవెన్యూ సమస్యలపై వినతులను సకాలంలో పరిష్కరించాలి - జిల్లా కలక్టరు ఎస్ రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, (మనసులోమాట) జనవరి, 20:** సోమవారం కలక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూల ల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు.

**రెవెన్యూపై ఫోకస్:** అందిన మొత్తం 177 వినతుల్లో అత్యధికంగా 86 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగం పెంచాలని, వినతులు పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, రెవెన్యూ సమస్యలపై వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలక్టరు ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 86, డిఆర్డిఎ-33, పంచాయతీ రాజ్: 13, మున్సిపల్ -3 విద్యుత్ శాఖ-3, హౌసింగు-2, డిఎం అండ్ హెచ్ఒ-3, డిసిహెచ్ఎస్-1, గ్రామ సచివాలయ శాఖ-6, విద్య శాఖ-1, ఇతర శాఖలు-26 వినతులు వచ్చాయి.

నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి పలు భోగాపురం అంతార్జతీయ విమానశ్రయం అప్రోచ్ రోడ్లు, ఎం ఎస్ ఎం ఇ పార్కు, మాష్టరు ప్లాన్లురోడ్లు, యువతకి ఉపాధి అవకాశాలు, నియోజక వర్గ సమస్యలు తదితర ప్రజా సమస్యలపై జిల్లా కలక్టరుకు వినతి పత్రం అందజేసారు. జిల్లా కలక్టరు సమస్యలు సావధాన ంగా విని, సంబంధిత అధికారులకు వెను వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

**డిజిటల్ పర్యవేక్షణ:** 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు జిల్లా కలక్టరు ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగ తిపై స్వయంగా సమీక్షిస్తానని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. అర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అదికారి ఇ.మురళి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి. శాంతి, కళావతి, విజయనగరం ఆర్.డి.ఒ. డి.కీర్తి, చీపురుపల్లి ఆర్.డి.ఒ. సత్యవాణి, బొబ్బిలి ఆర్.డి.ఒ. రామ్మోహనరావు, జిల్లా సర్వే, భూమి రికార్డులు శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయకుమార్, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, సి.పి.ఒ. బాలజి, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాది ,కారి మణిక్యంయుడు, సర్వశిక్ష అభియాన్ ఎ.పి.సి.రామారావు, సెట్విజ్ సి.ఇ.ఒ విశ్వేశర రావు, వ్యవసాయ శాఖ జెడి వి.టి.రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అన్నపూర్ణమ్మ, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, డి.పి.ఒ. మల్లిఖార్జునరావు, పంచాయితీరాజ్ ఎస్.ఇ. ఆర్.డబ్ల్యుఎస్ మరియు ఆర్ అండ్ బి ఎస్.ఇ.లు, ఎపిఈపిడిసిఎల్ ఎస్.ఇ. ఎస్.లక్ష్మణరావు, మార్కఫెడ్ మేనేజరు వెంకటేశ్వరరావు, ఐ.సిడి.ఎస్. పి.డి. విమలరాణి, డిఆర్ డి ఎ పిడి శ్రీనివాస్ పాణి, మైక్రోఇరిగేషన్ పి.డి. లక్ష్మీనారాయణ, హౌసింగు పి.డి., జిల్లా అధికారులు, జిల్లాలో అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించిన... ఏ ఈ ప్రకాష్



**కశింకోట, జనవరి 20 మనసులో మాట..** మండలంలో పలు గ్రామాల్లో సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పిస్తూ ఏపీఈ డీసీఎల్ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

అందులో భాగంగా మండలంలోని జమాదులపాలెం గ్రామంలో ఏపీఈడీసీఎల్ ఏ ఈ ప్రకాష్ సోలార్ విద్యుత్ పై గ్రామ వాసులకు అవగాహన కల్పించారు.

దాని ఫలితంగా అక్కడికక్కడే గ్రామంలో 30 మంది సోలార్ విద్యుత్ వేయించుకొనుటకు అనుమతులు తెలిపారు.

ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య గుర్ యోజన పథకం ద్వారా అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని , ఇంటి పైకప్పు పై కనీసం 10 చదరపు మీటర్లు లేక 100 చదరపు అడుగులు స్థలములో 1కే డబ్ల్యూ సామర్థ్యం కలిగిన సోలార్ రూపు టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈ పథకం ద్వారా బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తున్నాయి అన్నారు.

అనంతరం సోలార్ విద్యుత్తు గోడ వ త్రి క ల ను , క ర వ త్రా ల ను ఆవిష్కరించారు.

వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్తు ని పొదుపు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓమ్మి గంగు నాయుడు, ఓమ్మి శ్రీనివాసరావు, బొట్ట రాజారావు, కరకు బాబురావు, పరవాడ వరహాలమ్మ మొల్లి రమణ, చందనాల రాజు, ఓమ్మి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగానే ప్రభుత్వ భవనాల నిర్మాణం





దేవరాపల్లి, జనవరి 20, (మనసులో మాట) : పాలకులు మారుతున్నా వాలాబు పంచాయతీలోని గిరిజన గ్రామాల సమస్యలు మాత్రం తీరడం లేదు. నిధుల మంజూరులో జాప్యం, అధికారుల నిర్లక్ష్యం వెరసి అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు ఏళ్ల తరబడి అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి.

**నిధులు రాక.. పనులు సాగక!**

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మధ్య వాలాబు, పాత వాలాబు గ్రామాల్లో రూ. 5 లక్షల చొప్పున రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి సగం పూర్తి చేసినా, ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ నిర్మాణాలను పట్టించుకోకపోవడంతో భవనాలు నేడు పిచ్చిమొక్కలకు నిలయంగా మారాయి. ప్రస్తుతం ఒక్కో కేంద్రానికి నెలకు రూ. 1,500 చొప్పున అద్దె చెల్లిస్తూ ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇరుకైన గదుల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.

**పునాదులకే పరిమితమైన పంచాయతీ భవనం**

అదేవిధంగా రూ. 10 లక్షల వ్యయంతో మంజూరైన పంచాయతీ కార్యాలయ భవన పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కేవలం పునాదుల దశలోనే ఈ నిర్మాణం ఆగిపోయింది. సొంత భవనం లేకపోవడంతో పంచాయతీ కార్యకలాపాలన్నీ కమ్యూనిటీ హాల్‌లోనే సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్ నిధులు విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలన్నింటినీ పూర్తి చేయాలని గిరిజనులు, చిన్నారుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# నడక పోటీలు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్



**విజయనగరం: (మనసులోమాట) జనవరి 20: చిరంజీవి వాకర్స్ క్లబ్** వాకర్స్ క్లబ్ అంజనీపుత్ర వ్యవస్థాపకులు సుంకరి ఆల్వార్ దాస్ వర్ధంతి సందర్బంగా నిర్వహించింది.

ముఖ్య అతిధిలుగా హాజరైన డిస్ట్రిక్ట్-102 గవర్నర్ ఎ. తిరుపతి రావు, ప్రముఖ సాహితీవేత్త డి.వి.జి.శంకరరావు హాజరుయ్యారు.

వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు సుంకరి ఆల్వార్ దాస్ వర్ధంతి సందర్బంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు సి హెచ్ రమణ అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న మున్సిపల్ నడకమైదానంలో మంగళవారం ఉదయం పోటీలు జరిగాయి.

కార్యక్రమంలో భాగంగా ముందుగా సుంకరి ఆల్వార్ దాస్ చిత్రపటానికి ముఖ్య అతిధిలుగా హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎ. తిరుపతి రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ డి.వి.జి.శంకరరావు, క్లబ్ గౌరవ అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు)మరియు తదితర పెద్దలంతా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నడక పోటీలను ఎ. తిరుపతి రావు,డాక్టర్ డి.వి.జి. శంకరరావు జెండాఊపి ప్రారంభించారు.

ఈ సందర్బంగా ఎ. తిరుపతి రావు, డాక్టర్ డి.వి.జి. శంకరరావు మాట్లాడుతూ

సుంకరి ఆళ్వార్ దాస్, విశాఖపట్నానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడని, విద్యావేత్తఅని, మరియు గొప్ప ప్రజా సేవకుడని,ఆయన రెండుసార్లు విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిలర్‌గా, 1978లో వైస్-ఛైర్మెన్‌గా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రిగా కూడా ఎదిగి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్ మంత్రిగా సేవలందించారని, ఆయన సేవలను కొనియాడారు.

విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిలర్‌గా రెండు సార్లు ఎన్నికై,1978లో వైస్-ఛైర్మెన్‌గా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ తరపున ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యునిగా ఎన్నికై, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్ మంత్రిగా పదోన్నతి పొందారని, సుంకరి ఆళ్వార్ దాస్ విశాఖపట్నం రాజకీయ, సామాజిక రంగాలలో చెరగని ముద్ర వేశారని, ఆయనను ఒక దార్శనికుడిగా, దేశభక్తుడిగా ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు.

కొన్ని స్వచ్ఛంద సంస్థలు విదేశాలనుండి భరతదేశానికి వచ్చి నడుపుతుంటే.. ఆల్వార్ దాస్ అందరి ఆరోగ్యం కోసం భారతదేశంలో స్థాపించిన వాకర్స్ సంస్థ విదేశాల్లో కూడా నడుస్తుండడం మనకు గర్వకారణమని, ప్రతీ నడక సభ్యుడూ ప్రతీరోజూ నడిస్తే.. అదే ఆయనకు ఇచ్చే నిజమైనఘనమైన నివాలని అన్నారు.

చివరగా నడక పోటీల్లో 50,60,70 వ సంవత్సరాల విభాగాల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను క్లబ్ అధ్యక్షులు సి హెచ్ రమణ, డిప్యుటీ గవర్నర్ తాడ్డి ఆదినారాయణ, క్లబ్ కార్యదర్శి కోట్ల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు పెనుమత్స అప్పలరాజు, జి. సూర్యప్రకాశరావు, జాయింట్ సెక్రటరీ ఇందుకూరి అప్పలరాజు అందజేశారు. కార్యక్రమంలో జాలీవాకర్ వై. నలమహారాజు,క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ,ఐ.వి. ప్రసాదరావు, జి. గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# నరసింగబిల్లి గ్రామంలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ జన్మదిన వేడుకలు..

**కశింకోట, జనవరి 20 మనసులో మాట..** మండలం లోని నరసింగబిల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఆడారీ ఆనంద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు విశాఖ డైరీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశాఖ డైరీ మేనేజర్ ఎర్ర శ్రీనివాస్ సూపర్వైజర్ కాయల సత్యనారాయణ తో కలిసి శివాలయంలో శివునికి పంచామృత అభిషేకములు ఆనందబాబు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ఆవరణంలో కేక్ కట్ చేసి సిబ్బంది ప్రతి ఒక్కరికి పంపిణీ చేశారు. సిబ్బందితో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు ఆనందబాబుకు అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాలసంఘం అధ్యక్షులు గూడుపు ప్రకాష్ కసిరెడ్డి కన్నయ్య. నారాయణరావు. పి యస్ లు గొంతిన శ్రీనివాసరావు జెర్రిపోతుల నూకు నాయుడు. నాగేంద్ర. అబ్బులు. శ్రీను. ఈశ్వరరావు. పీలా కిరణ్ కుమార్. సూరిబాబు. డైరీ డాక్టర్ యశోద శంకర్ సత్తిబాబు పాల్గొన్నారు.

### తామరం గ్రామంలో ఘనంగా

# సంక్రాంతి సంబరాలు



**మాకవరపాలెం జనవరి 20 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం తామరం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన సంబరాలు ఘనంగా సాగాయి. వైసీపీ నాయకుడు శ్రీ హరిబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు గ్రామస్తుల ఉత్సాహం, సందడితో సందడిగా కొనసాగాయి. సంక్రాంతి సంబరాల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. గ్రామంలో ఐక్యత, సౌహార్ద భావాలను పెంపొందించేలా నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు గ్రామస్తుల ప్రశంసలు పొందాయి. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

### వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా

# సామూహిక కుంకుమ పూజలు



**పాయకరావుపేట జనవరి 20 మనసులో మాట.** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పాయకరావుపేటలో వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలంతా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి,కార్యదర్శి మాత,కోశాధికారిణి నాగ దుర్గ,వనితా క్లబ్ సభ్యులు,వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### మండల స్థాయి సర్పంచ్

# కప్ వాలీబాల్ పోటీలు




**పరవాడ జనవరి 20, (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీ పరిధిలో మంగళవారం జరగబోవు రాములవారి తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామంలో మండలస్థాయి సర్పంచ్ కప్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పల్లా నాగమణి హాజరై రాముల వారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి మొత్తం 20 టీమ్ లు పాల్గొన్నాయి అని అందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి గా 10000 రూ,రెండోవ బహుమతి గా రూ 5000,మూడవ బహుమతి గా రూ 3000 అందచేయడం జరుగుతుంది అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పల్లా అప్పారావు (కబడ్డీ) కలవలపల్లి సత్యనారాయణ, ఎలమర్తి బుజ్జి, కేదార శెట్టి రాజేష్, చిట్టిబాబు, బంధం వెంకటరమణ, నందవరపు శ్రీనివాస్, పల్లా పైడిరాజు, బర్ల వెంకయ్య నాయుడు, పల్లా పెద్దబ్బాయి, నారపీని శ్రీనివాస్, దాలిపోయిన పైడిరాజు, ఉరుకుటి సింహాచలం, సునీల్ జోషి, గున్నూరు నాగార్జున, పిల్ల బాబి, ఉప్పులూరు శ్రీను, జన్నారప ప్రవీణ్, మారేడుపూడి సందీప్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సిన్హా కు శుభాకాంక్షలు

**- బీజేపీ నేత చొక్కాకుల వెంకటరావు**



**సబ్బవరం, జనవరి 20, మనసులో మాట:** భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నితిన్ నవీన్ సిన్హా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం సబ్బవరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ పరిశ్రమ వేత చొక్కాకుల వెంకటరావు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అంకితభావంతో పనిచేసే సామాన్య కార్యకర్తలకు సైతం గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.
దీనికి తాజా ఉదాహరణగా కేవలం 46 ఏళ్ళ వయసులో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నవీన్ సిన్హా ను ఎన్నుకోవడం జరిగిందన్నారు . రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ల ఆదేశాల మేరకు భారతదేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న బిజెపి సంబరాలు భాగంగా ఈరోజు ఇక్కడ పార్టీ శ్రేణులు అంతా జాతీయ పార్టీ అధ్యక్షుడు కు శుభాకాంక్షలు తెలిపి పండగ వాతావరణం లో మిఠాయిలు పంచుకు తినమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ బర్త్డే ఈరోజే రావడంతో, ఇక్కడ బిజెపి శ్రేణులు ఆయన బర్త్డే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి సబ్బవరం మండల బిజెపి అధ్యక్షులు, గొంప నరసింగరావు స్వాగతం పలక గా, పెందుర్తి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామానాయుడు, అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శరగడం శంకర్రావు, అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్, సబ్బవరం మండలం బీజేపీ అధ్యక్షులు గొంప నర్సింగరావు, సబ్బవరం మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శి మండల స్వామి చక్రవర్తి, అనకాపల్లి జిల్లా ఐటీ సెల్ కో కన్వీనర్ మొండి ప్రభు కుమార్, అనకాపల్లి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు ఆకాష్ కుమార్, కండిపల్లి ఈశ్వర రావు, సబ్బవరం మండలం ఉపాధ్యక్షులు బొడ్డు స్వామినాయుడు, వరప్రసాద్, గొర్లి దేముడు బాబు, రామకృష్ణ, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



**నర్సీపట్నం, జనవరి 20 (మనసులో మాట)..** జనసేన పార్టీ సేవా కార్యక్రమాల్లో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పిల్లలకు పౌష్టికాహారం (సెరిలాక్) పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీరసూర్యచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పౌష్టికాహారాన్ని పిల్లల తల్లులకు అందజేశారు.
ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ సేవా కార్యక్రమాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సమాజంలో బలహీన వర్గాల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పీఏసీఎస్ డైరెక్టర్, జనసేన నాయకులు రేగుబళ్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు బస్ స్టేషన్‌లో వీడని రవాణా కష్టాలు

**బిఅధిక ఛార్జీలతో ప్రయాణికులపై భారం. -బస్సుల కోసం పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు**




**పాడేరు రూరల్ జనవరి 20 (మనుసులో మాట)..** పాడేరు బస్ స్టేషన్‌లో గత రెండు రోజులుగా రవాణా కష్టాలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. పంట సీజన్ ప్రారంభం కావడం, అలాగే సంక్రాంతి సెలవులు ముగియడంతో పాఠశాలలు, కళాశాలలు తిరిగి ప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, సాధారణ ప్రయాణికుల రాక పెరిగింది. అయితే అవసరానికి తగినంత బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. బస్సుల కొరతను అవకాశంగా మలుచుకున్న ప్రైవేట్ వాహనదారులు ఇష్టారాజ్యంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. పాడేరు నుంచి చోడవరం వరకు రూ.150 వరకు, విశాఖపట్నం వరకు ప్రయాణానికి రూ.300 వరకు వసూలు చేస్తూ ప్రయాణికులపై భారం మోపుతున్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉన్నప్పటికీ, బస్సుల కొరత కారణంగా వారు కూడా ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక ఛార్జీలు చెల్లించలేక అనేక మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి అదనపు బస్సులు ఏర్పాటు చేసి, ప్రైవేట్ వాహనాల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.


# రబీ కాలంలో ఈ. పంట ద్వారా నమోదు చేసుకోవాలి..



**కె కోటపాడు, జనవరి 20 ( మనసులో మాట):** ఈ రబి కా లం లో రైతులు వేసుకున్న పంటలను ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీమతి ఆశా దేవి మండలం లో ఉన్న రైతులకు సూచించారు . నేడు మేడిచెర్ల గ్రామములో రైతులతో మాట్లాడుతూ ఈ పంట ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ముక్యంగా విపత్తుల సమయములో పెట్టుబడి సహాయము కానీ పంటల భీమా కానీ ప్రొక్యూర్మెంట్ కు కానీ అదే విధంగా పంట రుణాల కైనా రైతు బజార్ కార్డు లు కోసం అయినా అన్నిటికి ఈ పంట ఆధారమని కావున పంట వేసిన ప్రతి రైతు కు ఇది తప్పని సరి అని సూచించారు . ఈ రబి ఈ పంట లో రైతులకు ఈ పంట చేసిన వెంటనే వారియొక్క సెల్ ఫోన్ కు వారి కి చేసిన ఈ పంట వివరాలు మెసేజ్ వస్తుందని వివరాలను సరిచూసుకోవచ్చని తెలిపారు, అదే విధంగా యూరియా అధికంగా వాడుటవలన వలన కలుగు దుష్ప్రయోజనాలను వివరించారు , గత ఏడాది కు ఈ సంవత్సరానికి వచ్చిన వరి పంట దిగుబడులు పెట్టుబడులు లాభాలను అడిగి తెలుసుకున్నారు ...తదుపరి రైతు రొంగలి సత్యనారాయణ గారి మినప చేను లో స్వయంగా పొలం లో దిగి మేడిచెర్ల గ్రామా వ్యవసాయ అధికారి చేత ఈ పంట నమోదు ప్రక్రియ ను పరిశీలించి నమోదు చేయించారు నమోదు చేసిన వెంటనే రైతు సెల్వ ఫోన్ని కు వచ్చిన న పంటల నమోదు వివరాలను చూపించి వివరించారు ..ఈ విధంగా అందరు రైతులు చేసుకోవాలని అక్కడ ఉన్న రైతులకు చెప్పారు అదే విధంగా APAIMS ఆప్ ద్వారా రైతులే స్వయంగా వాళ్ళు వేసిన పంటను ఈ పంట నమోదు చేసుకోవచ్చని డి ఏ ఓ మేడం తెలిపారు ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయాధికారి సోమ శేఖర్, ూజూ ప్రియాంక ూూ జనార్ధన హరీష్ అప్పారావు రైతులు రొంగలి దేముడు బాబు, సత్యనారాయణ కుమార్ పాల్గొన్నారు.

# వైసీపీ హత్య రాజకీయాలకు బాధ్యుడు జగనే ..

**- రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి**



**కె కోటపాడు, జనవరి 20 (మనసులో మాట ) :** వైసిపి హత్య రాజకీయాలకు త్వరలో శుభం కార్డు పడుతుందని, దీనికి ఆధ్యుడు, బాధ్యుడు జగన్మోహన్ రెడ్డి నని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ అన్నారు. మంగళవారం కింతాడ పంచాయతీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్. మహేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, తన అనుచరులు నాయకులు కార్యకర్తలతో రాష్ట్రంలో అమాయక ప్రజలపై, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, ప్రజాక్షేత్రంలో వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు త్వరలో శుభం కార్డు పడబోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను తీవ్రంగా తెలుగుదేశం పార్టీ ఖండిస్తుందని అమాయకులైన బీసీలపై జరుగుతున్న దాడులను హత్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, వైసిపి పార్టీ భూస్థాపితం కానుందని పి.వి.జి జోష్యం చెప్పారు. తెలుగుదేశం రెండేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉన్నారని, ఇది చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి తన హత్య రాజకీయాల బుద్ధిని చూపిస్తూ రాష్ట్ర ప్రజలను భయకంపితలను చేసేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ హత్య రాజకీయాలను ఖండిస్తూ ఈ దాడులలో ప్రమేయం ఉన్న వారందరినీ త్వరలో జైలుకు పంపేందుకు ఏమాత్రం వెనుకాడ బోరని స్పష్టం చేసినట్లు పి వి జి విలేకరులకు తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో కూటమి పార్టీ నాయకులు మండల సర్పంచులు ఎంపీటీసీలు తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.



## గుర్ల పిహెచ్ సి లో
# వైద్య సేవలపై ఆరా
### సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

**చీపురుపల్లి, గుర్ల (విజయనగరం), జనవరి 20 :** చీపురుపల్లి మండల కేంద్రంలోని సచివాలయం - 2,5 లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరును, హాజరు పట్టికలను పరిశీలించారు. విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారికి షోకాజ్ నోటీసులివ్వాలని అధికారులను ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును కలెక్టర్ పరిశీలించారు.

**గుర్ల పీహెచ్సీ తనిఖీ**

గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి, వైద్యులు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. ఆసుపత్రిని, పరిసరాలను, మందులను పరిశీలించారు. రోగులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఐవిఆర్ఎస్ సర్వే పై దృష్టి సారించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీఓ రవి, వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# దేవి తీర్ధ మహోత్సవాల నిర్వహణపై సమావేశం



**దేవరాపల్లి, జనవరి 20, (మనసులో మాట) :** మండల కేంద్రంలో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరుగు శ్రీ ఉమామహేశ్వరి దేవి తల్లి తీర్థ మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు ఉమామహేశ్వరి దేవి ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆలయ ప్రాంగణంలో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. అయిదు రోజుల పాటు జరగనున్న కార్యక్రమాలను భక్తులను ఆకట్టుకునేలా రూపొందించాలని సభ్యులు సూచించారు. కళ్యాణం జరిపించుకునే దంపతులు ముందుగా కమిటీ వారికి తెలియజేయాలని తెలిపారు. తీర్థం చివరి రోజు జరుగు సాంస్కృతిక కార్యక్రమాలపై మరో రెండు రోజుల్లో సమావేశపరిచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, ఎల్లేటి కరుణాకరరావు, వరదపురెడ్డి లలిత ప్రసాద్, గొర్లె సన్యాసినాయుడు, సబ్బవరపు మాలిబాబు, బంధం అప్పలరాజు,దీవి శంకర్, కొల్లి ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి, అర్జునరావు, వాలేటి నాగరాజు,పేరు సోమినాయుడు, పరవాడ రవి, ఇట్లా వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక రుణాలు యాక్షన్ ప్లాన్ విడుదల

**ఏప్రిల్ 11 నుండి దరఖాస్తులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు**



**నర్సీపట్నం రూరల్, జనవరి 20, ( మనసులో మాట) :** ఎస్సీ కేటగిరి లబ్ధిదారుల కోసం కూటమి ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు అందించడానికి మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి. ఇందులో మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలక్ట్రిక్ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, ఎలక్ట్రిక్ ఆటో, పాసింజర్ కార్ , గూడ్స్ ట్రక్ తదితర యూనిట్ల ద్వారా అవకాశం కల్పించనున్నట్లు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య తెలిపారు.




## అప్పలరాజును విడుదల చేయాలని
# సిపిఎం నిరసన

**దేవరాపల్లి, జనవరి 20, (మనసులో మాట) :** నక్కపల్లి మండలం రాజయ్యపేటలో జరుగుతున్న బల్క్ డ్రగ్ పార్క్ పరిశ్రమను రద్దు చేయాలని, ప్రజల పక్షాన నిరసన తెలిపిన నాయకుడిని అక్రమ అరెస్టు చేయడం దారుణమని మండల సిపిఎం కార్యదర్శి బి.టి దొర అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజును అరెస్టును ఖండిస్తూ మండలంలోని రామన్నపాలెం గ్రామంలో నిరసన తెలియజేస్తూ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అదే నియోజకవర్గంలో హోం మినిస్టర్ గా ఉన్న అనిత ఆనాడు బల్క్ డ్రగ్ పార్క్ లాంటి పరిశ్రమం రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి. ఈనాడు అధికారంలోకి రాగానే ప్రజల పక్షాన నిలబడేటటువంటి రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఎం అప్పలరాజును అరెస్టు చేశారని, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ దొడ్డి దారిలో అరెస్టు చేయడం దుర్మార్గమని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నాన్నారు. మర్డర్లు, రౌడీ షీటర్లు, దొంగతనాలు, స్మగ్లింగ్ చేసేటటువంటి కేసులు ఉద్యమాలు చేసేటటువంటి నాయకులు పైన పెట్టడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అప్పలరాజుని బెసరత్తుగా విడుదల చేయకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని, అవసరమైతే బంద్ కూడా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు దేముడు, ఎరకన్న దొర, తామర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం... పరిరక్షణ పై సదస్సు



**విజయనగరం (మనసులోమాట) జనవరి 20:** పట్టణంలోని ఆదిత్యమహిళాడిగ్రీకళాశాలలో మంగళవారం సంస్కారభారతి విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం గురించి సదస్సు జరిగింది.కళాశాలప్రిన్సిపాల్ ఎల్.వి.రాజ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన సదస్సులో నలభై మంది విద్యార్థినులు పాల్గొని రాజ్యాంగంలోని హక్కులు-బాధ్యతలుగురించి ప్రసంగించారు. పదిమంది ప్రతిభ చూపిన విద్యార్థినులను ఎంపికచేసారు. వీరికి ఈనెల 23నకళాశాలలో సంస్కారభారతి వజ్రోత్సవం,సుభాష్ చంద్రబోస్ జయంతి సభలో ముఖ్య అతిథిచేతులమీదుగా బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులుతెలియజేసారు.ఈకార్యక్రమంలో భాగంగా చిత్రప్రదర్శన ఏర్పాటు చేసారు.అధ్యాపకులు,విద్యార్థులనుండి మంచి స్పందనవచ్చింది.


## నియోజకవర్గ సమన్వయకర్తగా
# సూర్యచంద్ర కు అర్హత లేదు
### జనసేన వార్డు కౌన్సిలర్ సౌజన్య



**నర్సీపట్నం ,జనవరి 20 (మనసులో మాట)..** నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్తగా ఒక్క క్షణం కూడా ఉండటానికి రాజన్న సూర్యచంద్ర అర్హుడు కాదని నర్సీపట్నం 9 వ వార్డ్ జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య విలేకరులతో అన్నారు. జనసేన పార్టీలో ఒక మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళలకు తగిన గుర్తింపు ఇచ్చిన పార్టీ జనసేన పార్టీ. అటువంటి పార్టీల్లో ఉన్న వ్యక్తి వల్ల మహిళలకు అన్యాయం జరగడం వలన పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సదురు వ్యక్తి వైఖరికి నర్సీపట్నం ప్రజలుకు జనసేన పార్టీ నుండి క్షమాపణలు కోరుకుంటున్నాము అని ఆవిడా విలేకరులకు తెలియజేశారు. సూరి చంద్ర వ్యవహార శైలి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉందని పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొక దుర్వినియోగ పరుస్తున్నాడని చెప్పారు. పార్టీ అధిష్టానం సూర్యచంద్ర పనితీరు ఆరా తీసి తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము. సదురు వ్యక్తి తరచూ వివాదాల్లో తలదుర్చి పార్టీ ప్రతిష్టను భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడు. ఇటీవల నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో డ్రింకింగ్ చేసి పార్టీ పరువు తీశారు. దయచేసి పార్టీ పెద్దలు ఈ వ్యక్తి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

**- మరొకరికి తీవ్ర గాయాలు**



**అనంతగిరి జనవరి 20 (మనసులో మాట)..** అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ చీడివలస గ్రామం నుండి తమ సొంత పనుల నిమిత్తం దమ్ముకు వైపు వెళుచుండగా లంగపర్తి సమీపంలో గల వంతెన దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి లోయలో పడడంతో పుట్టబోయిన సంతోష్ (40 ) ఘటన స్థలంలో అక్కడికక్కడే మృతి చెందారు వెనుక భాగంలో కూర్చున్న పుట్టబోయిన సురేష్ ( 45 ) తీవ్రంగా గాయాలు కావడంతో శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు స్థానికులు అందించిన వివరాల ప్రకారం మృతుడు సంతోష్ కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని వారిలో ఒక్కరు దివ్యాంగులు కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై కన్నీరు మున్నీరవుతున్నారని గ్రామస్తులు తెలిపారు



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**కె. కోటపాడు జనవరి 20 (మనసులో మాట):** సమాజంలో బాలలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనల పై ప్రతి ఒక్కరూ తీవ్రంగా స్పందించాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ భక్తి రాజశేఖర్ అన్నారు. మంగళవారం తన స్వగ్రామం కె కోటపాడులో గ్రామస్తులు స్నేహితులు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల స్థాయి అధికారులు స్థానికంగా ఉన్న పోలీసులు పాఠశాలల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కలిగించి వారిలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. అంతకుముందు కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని మాజీ సర్పంచ్ దోకల నరసింహమూర్తి జనసేన నాయకులు ఉగ్గిన త్రినాథ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు పైలా అమ్మాజీ బొంతు మంగపతిరావు, బొంతు మంగపతి, బొడ్డు వేణు మాస్టర్, మండల మురళీకృష్ణ మధుబాబు బత్తి శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### యువతా మేలుకో.. డ్రగ్స్ వదులుకో..

## భవితను మలచుకో

### మాదకద్రవ్యాల నివారణకై పోలీసుల హోర్డింగ్ ల ఏర్పాటు






**నర్సీపట్నం రూరల్, జనవరి 20, ( మనసులో మాట) :** డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని మలిచేందుకు పోలీసు శాఖ అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నది. డ్రగ్స్ వినియోగం వలన జరిగే నష్టాలు, ఎదుర్కోవాల్సిన కష్టాలపై పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే విస్తృతమైన అవగాహన సదస్సులు నిర్వహించారు. మంగళవారం నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో పట్టణంలో పలుచోట్ల మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా హోర్డింగ్ లను పట్టణ పోలీసులు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాంప్లెక్స్, పెద్ద బొడ్డేపల్లి జంక్షన్ లలో వీటిని ఏర్పాటు చేశారు. యువతా మేలుకో, డ్రగ్స్ వద్దు బ్రో.... మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు.. మీ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..అంటూ, డ్రగ్స్ మనిషికి ఎంత చేటు చేస్తాయో అవగాహన బోర్డులపై వివరించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, నేటి యువతలో అనేకమంది మాదక ద్రవ్యాలకు, మత్తు పానీయాలకు బానిసలై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, చదువుకున్న యువత వివేకంతో ఆలోచించి ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీటి వలన అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వీటి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. ఎవరైనా గంజాయి, మాదకద్రవ్యాలు వినియోగించినా, సరఫరా చేసినా, రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని, లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం ఇచ్చి పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ హైస్కూల్లో స్పెల్ బి కార్యక్రమం



**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 20:** కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పెల్ బీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీషులో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇంగ్లీష్ స్పెల్లింగ్ చదవడం రాయడంపై మండల స్థాయిలో పోటీ నిర్వహించినట్లు తెలిపారు. జూనియర్ సీనియర్ విభాగాల్లో పోటీలు జరిగాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు ఇటువంటి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనాలన్నారు. సుకుమార్ పాల్గొన్నారు.

## ఈనారి, సీఆర్‌పీల మండల స్థాయి శిక్షణను సందర్శించిన పీడీ మురళి

### - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలి




**హుకుంపేట జనవరి 20 (మనసులో మాట)..** మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈనారి, సీఆర్‌పీలకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 20 నుంచి 24 వరకు కొనసాగనున్నట్లు ఎల్.హెచ్.ఏ.పీ.ఎం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనారి, వీఓఏలు పాల్గొనగా, తాడిగిరి, కొట్నాపల్లి, బాకూరు, సూకూరు, రంగశీల, రూఢ, కొంతిలి, సరసపడు, రాప గ్రామాల నుంచి సుమారు 50 మంది సభ్యులు హాజరయ్యారు. పుస్తకాలు రాయడం, మన డబ్బులుమన లెక్కలు నిర్వహించడం, జీవనోపాధి అవకాశాలు మెరుగుపరచడం వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు శిక్షణ ఎల్.హెచ్.ఏ.పీ.ఎం ప్రభాకర్ తెలిపారు. అనంతరం జరుగుతున్న మండల స్థాయి శిక్షణ తరగతులను ప్రాజెక్టు డైరెక్టర్ (డీఆర్‌డీఏ) మురళి సందర్శించారు. శిక్షణలో పాల్గొన్న ఈనారి, వీఓఏలతో ముచ్చటించి, శిక్షణ నిర్వహణ తీరును, అందుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ మురళి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా డ్వాక్రా మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికే ప్రభుత్వం నుంచి వివిధ రకాల రుణాలు అందుతాయని, వాటిని వ్యాపారాభివృద్ధికి ఉపయోగించుకుని స్వావలంబన దిశగా ముందుకెళ్లాలని తెలిపారు. ఎస్ఎస్‌జీ డ్వాక్రా సంఘాల బలోపేతానికి విద్యావంతుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చదువుకున్న మహిళలు, యువకులు డ్వాక్రా గ్రూపుల ద్వారా రుణాలు తీసుకుని ఆర్థికంగా ఎదిగి లక్షాధికారులుగా మారేలా ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అప్పాయమ్మ, సీసీలు, వీఓఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోలుగుంటలో మండల స్థాయి స్పెల్ బీ పోటీలు



**రోలుగుంట మనసులో మాట, జనవరి 20..** అనకాపల్లి జిల్లా రోలుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయి స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలు మూడు రౌండ్లుగా జరిగాయి. మొదటి రౌండ్ స్పెల్లింగ్, రెండో రౌండ్ మీనింగ్ అండ్ యూసేజ్, మూడో రౌండ్ రీడింగ్తో నిర్వహించారు. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతికి ఒక్కొక్క పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నారు. 6వ తరగతి: పి. యామిని ( జెడ్ పి హెచ్ హై స్కూల్ బుచ్చంపేట)7వ తరగతి: వి. హారిక (జెడ్.పి.హెచ్ హై స్కూల్ జె. నాయుడుపాలెం) 8వ తరగతి: ఎస్. పావని (జెడ్ పి హెచ్ హై స్కూల్ జె. నాయుడుపాలెం)9వ తరగతి: ఎం. సుస్మిత ( కేజీబీవీ రోలుగుంట) 10వ తరగతి: బి. శిరీష (జెడ్ పి హెచ్ హై స్కూల్ రోలుగుంట) విజేతలుగా ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ,ఈ పోటీలు విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంచుతాయి.జిల్లా స్థాయిలో మండలం పేరు నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలి అన్నారు. సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కనకరాజు, సీఆర్పి నతీష్, మండల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆధ్వర్యం వహించిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి.వి.ఎం. నాగజ్యోతి మాట్లాడుతూ, "విద్యార్థుల ప్రతిభ అద్భుతం. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలి. విజేతలు జిల్లా స్థాయిలో కూడా గెలుపొందాలని ఆశిస్తున్నాను" అని అన్నారు. అలాగే మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఇటువంటి పోటీలు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంచుతాయని తెలిపారు.

### 5వ షెడ్యూల్ ప్రాంతంలో

## అక్రమ టోల్ వసూలు వెంటనే రద్దు చేయాలి

- పాడేరు ఆర్టీసీ బస్సు ప్రయాణికులపై అదనపు భారం -సీపీఎం తీవ్ర వ్యతిరేకత
- సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న
- సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర



**హుకుంపేట జనవరి 20 (మనసులో మాట)..** 5వ షెడ్యూల్ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో గ్రామ సభ ఆమోదం లేకుండా చట్ట విరుద్ధంగా టోల్ గేట్ ఛార్జీల వసూలు చేయడాన్ని సీపీఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. పాడేరు నుంచి అరకువేలి వెళ్లే ఆర్టీసీ బస్సు ప్రయాణికుల నుంచి టికెట్లపై అదనంగా రూ.10 టోల్ ఛార్జీ వసూలు చేయడం తక్షణమే రద్దు చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. పాడేరుఅరకువేలి సాధారణ బస్ చార్జీ ఇప్పటివరకు రూ.50గా ఉండగా, పెదగరువులో హైవే516 రోడ్డుపై ఇటీవల టోల్ గేట్ ప్రారంభించిన అనంతరం బస్సు టికెట్‌పై అదనంగా రూ.10 టోల్ ఛార్జీ వసూలు చేస్తూ మొత్తం రూ.60 తీసుకోవడం అన్యాయమని సీపీఎం నేతలు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం ప్రకారం గ్రామ సభల ఆమోదం తప్పనిసరిగా ఉండాల్సి ఉండగా, అలాంటి అనుమతులు లేకుండా టోల్ ఛార్జీలు వసూలు చేయడం పూర్తిగా చట్ట విరుద్ధమని వారు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు ఎక్కువగా ప్రభుత్వ ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడి ప్రయాణం సాగిస్తారని, ఇలాంటి పరిస్థితుల్లో అదనపు టోల్ ఛార్జీల వసూలు చేయడం వల్ల గిరిజన ప్రజలపై రోజువారీ ఆర్థిక భారం పెరుగుతుందని విమర్శించారు. అలాగే ఊపిరి కోసం జీపులు, ఇతర వాహనాలు నడిపే వారిపై రూ.50 వరకు టోల్ ఛార్జీ వసూలు చేయడం కూడా తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ఆదివాసుల హక్కులు, గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ గ్రామ సభల ఆమోదం లేకుండా అక్రమంగా వసూలు చేస్తున్న అన్ని టోల్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల సీపీఎం పార్టీ నాయకులు టి.కృష్ణారావు, కె.సోమన్న తదితరులు పాల్గొన్నారు.

### మా ఆటోలు తిప్పొద్దా అంటే

## ప్రభుత్వం బాధ్యత వహించాలి

- శిథిల రోడ్లపై జనసేన నాయకుడు సిరిగం శోభన్‌బాబు ఆగ్రహం
- రాళ్ల తేలిన రోడ్డు వద్ద నిరసన తెలుపుతున్న శోభన్ బాబు





**పాడేరు, రూరల్ జనవరి 20 (మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సలుగు పంచాయతీ పరిధిలోని లోతట్టు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈదులపాలెం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే దాదాపు 15 కిలోమీటర్ల మేర రహదారి గుంతలమయంగా మారి, రాకపోకలు అస్తవ్యస్తంగా మారాయి. ఈ పరిస్థితిపై జనసేన పార్టీ నాయకుడు సిరిగం శోభన్‌బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేము కష్టపడి సంపాదించిన డబ్బులతో ఆటోలు కొనుగోలు చేసుకున్నాం. కానీ రోడ్డు దారుణంగా పాడైపోవడంతో ప్రతి వారం ఆటోలు రిపేర్లకే వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల ఆదాయం లేక జీవనం కష్టంగా మారింది. మా ఆటోలు తిప్పొద్దా అంటున్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందా?" అంటూ ప్రశ్నించారు. రోడ్డు పూర్తిగా గుంతలతో నిండిపోయి వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారిందని, ప్రయాణికులు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల వైఫల్యమే, లేక పంచాయతీ ప్రజాప్రతినిధుల అలసత్వమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు ఏ అధికారి కూడా ఈ రోడ్డును పరిశీలించకపోవడం దారుణమని విమర్శించారు. గ్రామ పెద్దలు జంబు కృష్ణారావు, ప్రసాద్, కాంత్ రాజ్‌తో పాటు పలువురు గ్రామస్తులు కూడా తమ ఆవేదన వ్యక్తం చేశారు. "రోడ్డు బాగుచేయండి బాబు" అంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, సలుగు పంచాయతీ పరిధిలోని 15 కిలోమీటర్ల రహదారిని తక్షణమే రిపేర్ చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టకపోతే ఉద్యమాలు తప్పవని జనసేన నాయకులు హెచ్చరిస్తున్నారు.



### జల జీవన్ మిషన్ పథకం ద్వారా

## గ్రామీణులకు స్వచ్ఛమైన నీరు

**అనకాపల్లి రూరల్, జనవరి 20 (మనసులో మాట):** జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మంగళవారం శంకరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకంపై సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని డి ఈ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మరుగుదొడ్ల నిర్మాణం చేసుకోలేని వారు తక్షణమే పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ప్రసాద్, ఏఈ హిమబిందు, ఎం.ఆర్.సి లక్ష్మీ పాల్గొన్నారు.

### రహదారి నిబంధనలు అతిక్రమిస్తే

## కఠిన చర్యలు తప్పవు

### - వాహనదారులకు జిల్లా రవాణా శాఖ హెచ్చరిక



**పాడేరు రూరల్ (హుకుంపేట) జనవరి 20 (మనసులో మాట)..** హుకుంపేట మండల కేంద్రంలో రహదారి భద్రతపై జిల్లా రవాణా శాఖ గట్టిగా హెచ్చరిస్తోంది. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుంచి రాళ్లగెడ్డ వంతెన వరకు ద్విచక్ర వాహన అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సహాయ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సాయి రమేష్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్ అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటుబెల్టు తప్పక ఉపయోగించాలని సూచించారు. అధిక వేగం ప్రమాదాలకు ఆహ్వానం పలికినట్టేనని హెచ్చరించారు. వేగంగా వెళ్లడం కంటే నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణిస్తే ప్రాణ నష్టం నివారించవచ్చని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే, లైసెన్స్, ఆర్‌సీ బుక్ లేకుండా పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ఇకపై నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అన్నాజీ, హరిశ్చంద్ర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న దళిత మహిళ దుర్గపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**నర్సీపట్నం ,జనవరి 20 (మనసులో మాట)..** దళిత మహిళ బంకుల దుర్గపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గను పరామర్శించి మాట్లాడారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ శివారు రెల్లలపాలెం గ్రామానికి చెందిన దుర్గపై ఈ నెల 16న అర్ధరాత్రి 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన బంకుల రాజులమ్మ, చిన్నారి కలిసి అన్యాయంగా అక్రమంగా ఇంటిలో ఉన్న ఆమెను బయటికి పిలిచి కర్రలతో విచక్షణారహితంగా కొట్టి గాయపర్చారన్నారు. ఈ ముగ్గురు మహిళలను కఠినంగా శిక్షించాలని దుర్గ ఆమె నలుగురు పిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంగారి అప్పలనాయుడు, బంగారి నాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

### నిండుగొండలో పాడి పశువుల ఆరోగ్యం కొరకు

## ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**రోలుగుంట మనసులో మాట జనవరి 20.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం నిండుగొండ గ్రామంలో మంగళవారం నిండుగొండ గ్రామంలో పాడిపశువుల ఆరోగ్యం కొరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.రోలుగుంట పశు వైద్యాధికారి డా.సూర్యనారాయణ , స్థానిక పశు సంవర్ధక సహాయకులు హరిక,గోపాలమిత్ర సత్తిబాబు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ శిబిరాన్ని కోఆపరేటివ్ ఛైర్మన్ బాబులు నాయుడు ప్రారంభించారు.శిబిరం ద్వారా లేగ దూడల నుండి ఈతల పశువుల వరకు,జీవాలకు నట్టల నివారణ, ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు చైర్మన్ గారు మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల ను సద్వినియోగం చేసుకోని పాడిపశువుల సంపద పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఈ శిబిరం ద్వారా 41 ఆవులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు,92 పశువులకు నులి పురుగుల నివారణ మందులు 265 జీవాలకు ఉచితంగా పంపిణీ చేశారు.పలువురు పాడిరైతులు, సిబ్బంది అన్నపూర్ణ,రాజు,కృష్ణమూర్తి రాజేశ్వరి పాల్గొన్నారు



## రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 క్వాలిఫైయింగ్ పరీక్షలు

**రోలుగుంట మనసులో మాట, జనవరి 20..** అనకాపల్లి జిల్లా రోలుగుంట, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఐపిఇ–2026కు సంబంధించి రెండు క్వాలిఫైయింగ్ పరీక్షలు నిర్వహించబడతాయి. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. అప్పలరాజు విద్యార్థులందరినీ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. ఈ పరీక్షల వివరాలను ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి ప్రత్యేకంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. నైతికత మానవీయ విలువలు పరీక్ష జనవరి 21, బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనుంది. "పర్యావరణ విద్య" పరీక్ష జనవరి 23, శుక్రవారం అదే సమయంలో నిర్వహణకు ఏర్పాటు చేశారు. రెండు పరీక్షలూ కళాశాల వేదికగా జరుగుతాయి. ఈ పరీక్షలు క్వాలిఫైయింగ్ పరీక్షలుగా ఉన్నందున విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలి. ఏ పరీక్షకైనా హాజరు చేయకపోతే ఇంటర్ పాస్ సర్టిఫికేట్ మంజూరు చేయబడదని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. బోర్డు నిబంధనల ప్రకారం ఈ పరీక్షలు పాస్ అవ్వకపోతే మెయిన్ పరీక్షలకు కూడా అర్హత లభించదని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎం. అప్పలరాజు మాట్లాడుతూ, "విద్యార్థులు ఈ అవకాశాన్ని వదులుకోకూడదు. నైతికత, పర్యావరణ విద్య వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన పెంచుకోవడమే ఈ పరీక్షల ఉద్దేశ్యం. అందరూ సమయానికి హాజరై, విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

## మెరుగుపడ్డ ఆటస్థలం



**చీడికాడ, జనవరి 20, (మనసులో మాట)..** మండలంలో మంచాల గదబూరు గ్రామంలో వాలీబాల్ గ్రౌండ్, లోతట్టు స్థలం లో ఉండడం వలన వర్షం నీరు వలన పిల్లలకు ఆడడానికి ఇబ్బంది కలిగేది. ఆ ఊరి గ్రామస్థులు అందరు ఆ ఇబ్బందులు అన్ని మంచాల గ్రామానికి చెందిన పాటూరి రమణ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆయన స్పందించి విశాఖపట్నం లో ఎస్ ఎస్ ఎన్ ఆర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో జనరల్ మేనేజర్ – అకౌంట్స్ పైలా వెంకటరావు ( రమణ ) దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ఆయన తన సొంత నిధులు 10వేలు రూపాయలు ఏర్పాటు చేయించి, ఆ పనులు జరగాలని పాటూరి రమణ కి అప్పగించగా, సంక్రాంతి సందర్భంగా ఆ సమస్య ని పరిష్కరించారు. గ్రామస్తులు అందరు ఆ సమస్యని పరిష్కరించిన పైలా వెంకటరావు పాటూరి రమణ కి గ్రామస్తులైన మంచాల గదబూరు పెద్దలు చిన్ని జగ్గారావు, కుమ్మరి నోవా రాజు, పశువుల బోగుండా, నగుడు అప్పారావు,గత్తుం జగ్గారావు, ధన్యవాదములు తెలిపారు

## పాఠం చెబుతూ గుండెపోటుతో కుప్పకూలి ఉపాధ్యాయుడు మృతి



**రావికమతం జనవరి 20 (మనసులో మాట) :** విద్యార్థులకు పాఠం చెబుతూ గుండెపోటుతో కుప్పకూలి ఉపాధ్యాయుడు మృతి చెందారు . మండలంలో కొత్తకోట జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోషల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పూడిమాణీలు మంగళవారం పాఠం చెబుతూ కుప్పకూలిపోయారు. సహచర ఉపాధ్యాయులు హుటాహుటిన స్థానిక పిహెచ్సి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. మాణీలు భార్య రెండు సంవత్సరముల క్రితం మరణించింది. కుమారుడు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కళ్ళముందే కుప్పకూలి మరణించిన ఉపాధ్యాయుడును తలుచుకొని విద్యార్థులు చలించి పోయారు. సహచర ఉపాధ్యాయులు కళ్ళనీళ్ళ పర్యంతమయ్యారు.

# వీబీజీరామ్ జీ వద్దు.. ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ ముద్దు

**- ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళనను జయప్రదం చేయాలి**
**- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర**



**హుకుంపేట జనవరి 20 (మనసులో మాట)..** సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎమ్ఎన్ఆర్ఈజీఎస్) పునరుద్ధరణ కోరుతూ ఈ నెల 18 నుంచి 21 వరకు చేపట్టిన "ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళన" కార్యక్రమం హుకుంపేట మండలంలో కొనసాగుతోంది. ఈ ఆందోళనలో భాగంగా రెండవ రోజు మండలంలోని తీగలవలస పంచాయతీ పరిధిలోని పనసబంధ, పంతేలచింత గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు సీపీఎం పార్టీ మండల కమిటీ పత్రిక ప్రకటనలో వెల్లడించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ కొత్త చట్టం ద్వారా భవిష్యత్తులో ఉపాధి హామీ చట్టాన్నే పూర్తిగా రద్దు చేసే కుట్ర దాగి ఉందని విమర్శించారు. అందుకే "వీబీజీరామ్ జీ వద్దు.. ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ ముద్దు" నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం జీవనాధారమని, దీనిని పునరుద్ధరించాల్సిందేనని డిమాండ్ చేశారు. చట్టాన్ని బలహీనపరచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కపట నాటకాలను ప్రజలకు తెలియజేయడానికే సీపీఎం పార్టీ ఈ ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళనకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ఉద్యమం భవిష్యత్ కార్యాచరణకు పునాది అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హుకుంపేట మండల కమిటీ నాయకులు పి.సోమన్న, టి.కృష్ణారావు, చంద్రబాబు, వంశీతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నువ్వులు సమగ్ర యాజమాన్యంతో నాణ్యమైన దిగుబడులు

**- రబీ నువ్వు సాగుపై శిక్షణ**



**మునగపాక, జనవరి 20, మనసులో మాట..** నువ్వులలో సమగ్ర యాజమాన్య చర్యల ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకొని అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చునని బిసిటీ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రాఅన్నారు. మంగళవారం బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రంలో నువ్వు సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సమగ్ర నూనె గింజల అభివృద్ధి పథకంలో భాగంగానూనె గింజల పంటలలో దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరి రావు మాట్లాడుతూనూనె గింజల పంటలలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కిలోలు ఆఖరి దుక్కిలో వాడడం ద్వారా నూనె శాతాన్ని పెంచవచ్చునని వివరించారు. విత్తిన 48 గంటలలోపు ఎకరాకు ఒక లీటరు పెండిమితాలిన్ కలుపు మందును పిచికారి చేయడం ద్వారా వెడల్పాకు కలుపు మొక్కలను రాకుండా చేయవచ్చునని సూచించారు. సరైన మొక్కల సాంద్రతను పాటించడం, ఒక్కసారైనా కలుపు తీయడం, కనీసం రెండుసార్లు తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా ఇప్పుడు వస్తున్న దిగుబడిని రెట్టింపు చేసే అవకాశం ఉందని రైతులకు వివరించారు. తెగుళ్ల నియంత్రణకు ట్రైకోడెర్మా వాడే విధానాన్ని, చీడపీడల నియంత్రణ గురించి సేద్యశాస్త్రవేత్త డాక్టర్ వాన ప్రసాద్ రావు వివరించారు. వ్యవసాయ యాంత్రికరన శాస్త్రవేత్త శ్రీకాంతగౌడ వ్యవసాయం గురించి వివరించారు కార్యక్రమంలో కశింకోట మునగపాక మరియు అచ్యుతాపురంమండల రైతులు 85 మంది పాల్గొన్నారు.

## విధులకు వెళ్తూ కొయ్యూరు తహసీల్దార్ ఎస్.ఎల్.వి. ప్రసాద్ ఆకస్మిక మరణం



పాడేరు జిల్లా ఆస్పత్రిలో సందర్శించి వైద్యుల వద్ద వివరాలు తెలుసుకుంటున్న పాడేరు ఆర్డీవో ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు

**పాడేరు,రూరల్ జనవరి 20 (మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల తహసీల్దార్ శ్రీ ఎస్.ఎల్.వి. ప్రసాద్ మంగళవారం విధి నిర్వహణలో భాగంగా కార్యాలయానికి వెళ్తుండగా ఆకస్మికంగా అస్వస్థతకు గురై మృతి చెందారు. ఈ విషాదకర ఘటన రెవెన్యూ విభాగాన్ని తీవ్ర దుఃఖంలో ముంచింది. ఎప్పటిలాగే విధులకు హాజరయ్యేందుకు బయలుదేరిన తహసీల్దార్ ప్రసాద్ మార్గమధ్యంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన సిబ్బంది, స్థానికులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం రాజేంద్రపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, ఆయన పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలోనే తుదిశ్వాస విడిచారు. తహసీల్దార్ మృతి వార్త తెలియగానే జిల్లా యంత్రాంగం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. పాడేరు ఆర్డీవో ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, అల్లూరి జిల్లా కలెక్టరేట్ ఏఓ తదితర అధికారులు వెంటనే రాజేంద్రపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసాద్ గారి భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తదుపరి కార్యక్రమాలను అధికారులే స్వయంగా పర్యవేక్షించారు. మృదు స్వభావి, క్రమశిక్షణతో కూడిన సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందిన తహసీల్దార్ ప్రసాద్ మరణం తీరని లోటుగా మారిందని కొయ్యూరు మండల కార్యాలయ సిబ్బంది, తోటి రెవెన్యూ అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## వాడ్రాపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ తీర్థ మహోత్సవం

**విజేతలకు, పేదలకు దుప్పట్లు, బహుమతులు అందజేస్తున్న మల్లవరహా నరసింహారావు**



**మునగపాక, జనవరి 20, మనసులో మాట..** మండలంలోని వాడ్రాపల్లి లో స్వర్గీయ ఎన్టీఆర్ 3వ వర్ధంతి సందర్భంగా వాడ్రా పల్లిలో గ్రామంలో అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ కి పాలభిషేకం చేసి పూల మాలవేసి ఉదయం నుండి కూడా మందు గుండు మరియు ముగ్గుల పోటీలు, సైకిల్, గోనె పట్టుకొని రన్ చేయడం, అలాగే మహిళలతో తాడు లాగడం ,అలాగే పురుషులతో తాడు లాగటం, గవర్ల అనకాపల్లి మహిళలతో సేవ గరిడి మరియు వాడ్రా పల్లిసేవ గరిడి, చిడతలు పోటీలతో అంగరంగ వైభవంగా ఈ యొక్క ఎన్టీఆర్ తీర్థం జిల్లాలోని ఎక్కడా లేనటువంటి విధంగా ఈ వాడ్రాపల్లి గ్రామం మునగపాక మండలం విశాఖపట్నం జిల్లా లో ఈ యొక్క కార్యక్రమం జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా 200 మందికి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మల్ల వరద నర్సింగరావు చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడారి బాలాజీ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్ల శంకర్, బూత్ కన్వీనర్ సూరిశెట్టి శివ, మరొక బూత్ కర్నే ఉన్నారు సూరిశెట్టి నరసింహ మూర్తి, ఎర్రవరపు ప్రసాద్, సూరిశెట్టి జగదీష్, విల్లూరు సూరిబాబు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాండ్రేగుల రాము, జనసేన అధ్యక్షుడు బత్తిన తలుపులరావు, కోయిలాడ రెడ్డి నాయుడు, కోయిలాట సత్య పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# దావోస్ మాట దేవుడెరుగు

**- గోవాడ ఫ్యాక్టరీ సంగతి చూడండి - సీఎం కు సిటు శ్రీనివాసరావు వినతి**



**చోడవరం , జనవరి 20(మనసులో మాట ):** దావోస్ వెళ్లి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురావడం మాట అటుంచి జిల్లా రైతాంగం ఆధారపడిన చోడవరం లోని గోవాడ సహకార చక్కెర కర్మాగారాన్ని ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు కు సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేసారు. గోవాడ షుగర్స్ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేటికి 19 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. మంగళవారం 19వ రోజు దీక్ష లో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులుగా చెరకు రైతులు రిలే దీక్షలు చేస్తున్నా అధికార పార్టీ ఎమ్మెల్యేలు అనకాపల్లి ఎంపీగా నీ ఏమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు .దావోస్ నుంచి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామంటూ డాబులు పలికే బాంబులు రైతు కార్మికుల 30 కోట్ల బకాయిలు ఎందుకు చెల్లించలేక పోతున్నారని, వంద కోట్లు కేటాయించి ఎందుకు ఫ్యాక్టరీ ని ఆధునీకరించ లేకపోతున్నారని ప్రశ్నించారు. కార్పొరేటర్లు పెట్టుబడిదారులకు ప్రజల భూములు ఆస్తులను కట్టబెట్టడానికే ప్రభుత్వం శ్రద్ధ చూపుతుంది దుయ్యబట్టారు. ప్రభుత్వం గోవాడ ఫ్యాక్టరీని పాడుకోని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రైతు నాయకులు రెడ్డి అప్పలరాజు, కోన మోహన్, ఎస్.వి.నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ, రాయి సూరిబాబు , బలిరెడ్డి నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలి

**హుకుంపేటలో జెండా ఆవిష్కరణ మహిళా సంఘం పిలుపు**

**హుకుంపేట జనవరి 20 (మనసులో మాట)..** అల్లూరి జిల్లాలో నిర్వహించనున్న ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ హుకుంపేట మండలంలో అల్లూరి జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి. ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి. మాట్లాడుతూ, సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింస, దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం, మత్తు పదార్థాల వినియోగం పెరగడం వల్ల కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయని, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మద్యం, మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలని కోరారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరుమార్పు పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఉపాధి చట్టాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల జీవనాధారాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మహిళా సంఘం తరఫున డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా మహాసభ ద్వారా మహిళల హక్కులు, ఉపాధి భద్రత, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రతి మహిళ, కార్మికుడు, పేద ప్రజలు ఈ మహాసభలో పాల్గొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిక్కాల రామారావును శాలువాతో సన్మానించిన బొడ్డు హరిబాబు



**పాయకరావుపేట జనవరి 20 మనసులో మాట..** పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన బొడ్డు హరి బాబు వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోడా కోటేశ్వరరావు,మోసా శ్రీను మైలపల్లి శివాజీ,గోసల కాశీరావు,సూరడా గోపి దైలాపల్లి బాబూజీ,కోడా గాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



**నర్సీపట్నం రూరల్, జనవరి 20, ( మనసులో మాట) :** జనసేన పార్టీ సేవా కార్యక్రమాల్లో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పిల్లలకు పౌష్టికాహారం (సెరిలాక్) పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీరసూర్యచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పౌష్టికాహారాన్ని పిల్లల తల్లులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ సేవా కార్యక్రమాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సమాజంలో బలహీన వర్గాల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పీఏసీఎస్ డైరెక్టర్, జనసేన నాయకులు రేగుబల్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి - సిపిఎం..



**డుంబ్రిగుడ, జనవరి 20, (మనసులో మాట):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు, గసభ పంచాయతీ మాజీ సర్పంచ్ సురేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి జి – రాంజీ పథకం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిందని చెప్పారు. జి– రాంజీ పథకం రద్దుచేసి ఉపాధి హామీ చట్టం బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద ప్రజలపై తీవ్ర భారం చూపుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు ప్రశ్నించకపోవడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా మేల్కొని ప్రజల పక్షాన పోరాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాజ్ కుమార్, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తమోడిన పెదమదిన... భయాందోళనలో గ్రామస్తులు

- జనసేన, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ - రాళ్లు, కర్రలతో కొట్లాట - పలువురి కి గాయాలు
- గ్రామంలో పోలీస్ పికెట్ - ఆగని రచ్చ... గ్రామంలో ఉద్రిక్త వాతావరణం..!
- అకేషియా చెట్లు తొలగింపులో ఇరు వర్గాలు కొట్లాట... - పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీస్ బలగాలతో రంగంలోకి డిఎస్పి..
- అధికారుల తీరుతో భయాందోళన చెందుతున్న సామాన్య ప్రజలు



**బుచ్చయ్యపేట, జనవరి 20 (మనసులో మాట) :** ప్రభుత్వ భూముల్లో అకేషియా చెట్లు నరికివేతకు సంబంధించి మంగళవారం పెదమదిన గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తతకు, గొడవలుకి దారితీసింది. మొక్కలు నరికివేయాలని జనసేన వర్గీయులు, వద్దని టీడీపీ శ్రేణులు ఘర్షణకు దిగారు. ఇది ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో కొట్టుకునే వరకు వెళ్లగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పెదమదిన గ్రామపంచాయతీ పరిధిలో ఈనెల 10వ తేదీన గ్రామ రెవెన్యూకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం మేరకు సర్వేనెంబర్ 81 లో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఫారెస్ట్ అధికారులు గుర్తించిన 740 అకేషియా చెట్లు నరికివేసి వాటి స్థానంలో తిరిగి మొక్కలు పెంచాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి చెట్ల తొలగింపు జరపాలని నరికిన చెట్లను చోడవరం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులకు సరైన లెక్కలతో పంపించాలని మండల తాసిల్దార్ ఎం లక్ష్మి సర్క్యులర్ జారీ చేసారు. అయితే అకేషియా చెట్లు తొలగించి ప్రభుత్వం తమ భూములను సోలార్ పవర్ ప్లాంట్ కు కట్టబెడుతుందని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని మెజారిటీ ప్రజలు గత పదవ తేదీన చెట్లను నరుకుతున్న వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్త చోటు చేసుకోవడంతో పోలీసుల జోక్యం చేసుకొని చెట్ల నరికివేతను ఆపు చేయడం జరిగింది. దీనిపై స్పందించిన స్థానిక తహసీల్దార్ గ్రామ పెద్దల సహకారంతో 20 వ తేదీన గ్రామసభ ఏర్పాటు చేసుకొని ఏకాభిప్రాయానికి రావాలని ఇరు వర్గాలకు తెలియజేయడంతో గ్రామ ప్రజలు మంగళవారం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో సమావేశం అయ్యారు. తమ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న అకేషియా చెట్లు తొలగింపుకు ఒప్పుకునేది లేదంటూ తమ భూములను సోలార్ పవర్ ప్లాంట్లకు ఇచ్చేది లేదని మెజారిటీ ప్రజలు అభిప్రాయం తెలపడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత దారితీసి పరస్పరం ఇరువర్గాల వారు కర్రలతో, రాళ్లతో దాడులు చేసుకున్నారు. పరిస్థితి చేయి దాటి పోవడంతో స్థానిక సీఐ కోటేశ్వరరావు,డిఎస్పి శ్రావణి సమక్షంలో పోలీస్ బలగాలతో మోహరించి గ్రామస్తులను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

**బితుకు బితుకుమంటున్న గ్రామస్తులు..**

తమ గ్రామంలో ఇప్పటి వరకు ఇటువంటి పరిస్థితులు చూడలేదంటూ గ్రామస్తులు వాపోతున్నారు. కేవలం అధికారులు, నాయకుల అనాలోచిత నిర్ణయంతోనే ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయంపై ఆధారపడుతూ పశు పోషణ పశువుల మేతకు ఉపయోగించుకుంటున్న తమ భూములను గ్రామస్తుల అభిప్రాయం తీసుకోకుండా సోలార్ పవర్ ప్లాంట్ కు భూములు కట్టపెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్థానిక తహసిల్దార్‌కు పలు దఫాలుగా విన్నవించుకుంటున్నప్పటికీ తాసిల్దార్ గ్రామ ప్రజలపై ఒత్తిడి పెంచి భయాందోళనకు గురిచేస్తూ సోలార్ పవర్ ప్లాంట్ కు భూములు ముట్ట చెప్పే ప్రక్రియ చేపడుతున్నారంటూ వినిపిస్తున్న ఆరోపణలపై పలు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అసలు ప్రజలలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టకుండా లీకులు ఇస్తున్నారని అధికారులు ద్వారా ఇప్పటివరకు సోలార్ పవర్ ప్లాంట్ కు భూములు కేటాయిస్తున్నామంటూ ప్రభుత్వం ఎక్కడా కూడా ఎటువంటి ప్రకటన చేయలేదని కానీ ప్రజలలో తమ భూములు పోతాయి అంటూ భయాందోళన చెందేటట్టు ప్రజలను భయాందోళనకు గురి చేస్తు గ్రామ సభలు ఏర్పాటు చేయడం తగదని ప్రజల సందేహాలను నివృత్తి చేసే విధంగా అధికారిక ప్రకటన వెలువరించాలని అసలు అకేసియా చెట్లు తొలగింపు దేనికొరకు అనేది స్పష్టత ఇవ్వాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా లీకులు ఇస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### గ్రామీణ పేదలు, కార్మికులు, ఆదివాసీల పని హక్కును కాపాడుకోవాలంటే

# ఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని పునరుద్ధరించాలి

### - సి. పి. ఎం పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస డిమాండ్



**పెదబయలు జనవరి 20 మనసులో మాట:** పెదబయలు మండలం, కిముడి పల్లి పంచాయతీ, పులిగొంది గ్రామాల్లో లో నిర్వహించిన 'ఇంటింటికి ఉపాధి' ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎమ్‌జిఎన్ఆర్ఇజిఎస్) ను రద్దు చేసి, వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) లివిబి-జి రామ్ జిరి చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సి. పి. ఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాదాని, ఉపాధి హామీ చట్టం రద్దు వల్ల కార్పొరేట్ కంపెనీలకు భారీ లాభాలు చేకూరుతాయి, అయితే రాష్ట్రాలకు మరిన్ని ఆర్థిక భారాలు మోపుతుంది. "ఎన్ఆర్ఇజిఎస్ చట్టం 2005లో అమలులోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ భారతదేశంలోని మిలియన్ల మంది పేదలకు 100 రోజుల ఉపాధి హామీ ఇచ్చింది. ఇది హక్కు ఆధారిత చట్టం, డిమాండ్ డ్రివెన్ స్కీమ్. కానీ 2025 డిసెంబర్ 19న పార్లమెంట్ వింటర్ సెషన్‌లో కేంద్ర ప్రభుత్వం దీన్ని రద్దు చేసి, విబి-జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది. ఇది 125 రోజుల ఉపాధి హామీ ఇస్తుందని చెప్పుకుంటున్నప్పటికీ, ఇది కేంద్ర నియంత్రిత, బడ్జెట్ పరిమితి ఉన్న స్కీమ్. రాష్ట్రాలు అదనపు ఖర్చులు భరించాలి, వ్యవసాయ సీజన్‌లలో 60 రోజుల వరకు పనిని రద్దు చేశారు. ఇది పని హక్కును బలహీనపరుస్తుంది. ఎన్ఆర్ఇజిఎస్ గ్రామీణ వేతనాలను పెంచింది, ముఖ్యంగా లోయర్ ఎండ్ లేబర్ మార్కెట్‌లో ఇది రద్దు కావడంతో గ్రామీణ కార్మికుల వేతనాలు తగ్గుతాయి, కార్పొరేట్‌లు చౌక లేబర్ పొందుతాయి. అలాగే, కాంట్రాక్టర్-డ్రివెన్ మెకానిజమ్‌లు పెరగడంతో కార్పొరేట్ ప్రయోజనాలు పెరుగుతాయి. కొత్త చట్టం ప్రకారం కేంద్రం ముందస్తు బడ్జెట్ నిర్ణయిస్తుంది, అదనపు ఖర్చులు రాష్ట్రాలు భరించాలి. ఇది ఫిస్కల్ స్ట్రెస్‌లో ఉన్న రాష్ట్రాలకు భారం, పని రేషనింగ్, ఆలస్య చెల్లింపులకు దారి తీస్తుంది.ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఆదివాసీ ప్రాంతాల్లో ఎన్ఆర్ఇజిఎస్ కీలకం. ఇక్కడి కాఫీ ప్లాంటేషన్లు, వ్యవసాయం ప్రభావితమవుతాయి. సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా డిసెంబర్ 22, 2025న నిరసన కార్యక్రమం నిర్వహించి ఎన్ఆర్ఇజిఎస్‌ను సేవ్ చేయాలని డిమాండ్ చేసింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో జనవరి 18 నుండి 21 వరకు ఇంటింటికి ఉపాధి కల్పించాలని ప్రచార కార్యక్రమం చెప్పటింది. ఉపాధి కార్మికులు ఈ కార్యక్రమం ను జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు.సిపిఎం డిమాండ్‌లు: ఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని హక్కు ఆధారిత రూపంలో పునరుద్ధరిం చాలి. ప్రతి ఇంటికి ఉపాధి కల్పించాలి, ముఖ్యంగా ఆదివాసీ, దళిత, మహిళలకు.విబి-జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి, కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే నిర్ణయాలను వ్యతిరేకించాలి. రాష్ట్రాలకు అదనపు ఫండింగ్ భారం మోపకుండా కేంద్రం బాధ్యత తీసుకోవాలి.ఈ ప్రచారంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు వి. దాస్, ప్రసాద్, ఎస్. ధర్మన్న పడాల్, గంగాధర్, ఎంపీటీసీ రామారావు, నాయకులు చిన్నరావు, పాపారావు తో పాటు స్థానిక ఆదివాసీలు, కార్మికులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ ఈ అంశంపై మరిన్ని ఆందోళనలు నిర్వహిస్తుంది. పని హక్కును కాపాడుకుందాం అని వారన్నారు.

# వేల్పులవీధి గైరమ్మ జాతరను విజయవంతం చేయాలి

- భారీగా సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు
- విలేకరుల సమావేశంలో వివరాలు అందించిన ఉత్సవ కమిటీ



**అనకాపల్లి రూరల్, జనవరి 20 (మనసులో మాట):** ఈనెల 24 నా నిర్వహించు వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ పేర్కొన్నారు. మంగళవారం అనకాపల్లి పట్టణం, వేల్పులవీధి శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి వివరాలు అందించారు. ప్రతిష్టాత్మకమైన వేల్పుల వీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ, సహకారాలతో ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేసామన్నారు. పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలతో ఆలయ పరిసరాలను అలంకరించడం జరిగిందన్నారు. విద్యుత్ దీప సెట్టింగులు విద్యుత్ అలంకరణలతో డిజిటల్ సెట్టింగ్స్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. భారీగా స్టేజి ఏర్పాట్లు చేశామన్నారు. నేల వేషాలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, భక్తి పారాయణశీ తో గౌరీ పరమేశ్వరుల పండుగ ముందుకు సాగుతుందన్నారు. రాత్రి ఒంటిగంటకు పెద్ద ఎత్తున భారీ బాణాసంచా వెలుగులతో అంబరాన్ని అంటుందన్నారు. భక్తులకు అనుకూలంగా ఉండేటట్టు పలుచోట్ల ప్రసాద వితరణ ఏర్పాటు ఉంటుందన్నారు. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ పలువురు నేతల సహకారంతో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందుగా ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నానేపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు పెద్ద రెడ్ల నాగు, కోశాధికారి పోతల వెంకటరమణ, సహాయ కార్యదర్శి వేముల పాపయ్య శెట్టి, పద్మనాభుని శంకర్, నరిశెట్టి చిన్న, బొద్దపు ప్రసాద్, వాకాడ బాబు, గొర్లి శేఖర్, మద్దాల కుర్మారావు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల జాతర గోడపత్రికను ఆవిష్కరించిన నాగ జగదీష్: అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్సవ కమిటీతో కలిసి గోడ పత్రికను మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా ఈసారి జాతరను బాగా నిర్వహించి చరిత్ర సృష్టించాలని కమిటీ సభ్యులను ఆయన కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జగదీశ్వరరావును జాతరలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోద్దపు ప్రసాద్, కోట్ని రామకృష్ణ, అశోక్, కమిటీ కార్యదర్శి నానేపల్లి రవికుమార్, కోశాధికారి పోతల రమణ, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి నాగు, సూరిశెట్టి చిన్న, సహాయ కార్యదర్శులు వేముల పాపయ్య శెట్టి, పద్మనాభని శంకర్, సభ్యులు పాల్గొన్నారు.



### ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్ర పండుగ

# కాగితాలకే పరిమితం

**రావికమతం జనవరి 20 (మనసులో మాట):** వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్ర పండుగ నిర్వహించాలన్న ప్రభుత్వ జీవో కాగితాలకే పరిమితమైంది. ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అగ్ని ప్రవేశం చేసిన మాఘ శుద్ధ తిధినాడు ప్రతి ఏడాది రాష్ట్ర పండుగ నిర్వహించాలని 2025 జనవరి 27న రాష్ట్ర ప్రభుత్వం 181 నెంబర్ జీవో విడుదల చేసింది.. దీని ప్రకారం ఎండోమెంట్ శాఖతోపాటు ఇతర ప్రభుత్వ శాఖలు కన్యకా పరమేశ్వరి ఆలయం ఉన్న గ్రామాలలో ఆయా ఆలయ కమిటీలతో చర్చించి అధికారికంగా ఈ పండుగ నిర్వహించాల్సి ఉంది. అయితే రావికమతం లో కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఆత్మార్పణ దినోత్సవం ఆలయ కమిటీ మాత్రమే నిర్వహించింది రావికమతం రోలుగుంట మండలాలకు కలుపుతూ కొత్తకోట కేంద్రంగా ఎండోమెంట్ శాఖ ఉన్నప్పటికీ ఈ అధికారులు కన్యకా పరమేశ్వరి ఆలయం వైపు కన్నెత్తి చూడలేదు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన..

### - ఎస్ఐ సురేష్



**డుంబ్రిగుడ, జనవరి 20, (మనసులో మాట):** రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి వల్ల కలిగే నష్టాలపై అల్లూరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మండలంలోని కిలోగూడ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తగ ప్రయాణం చేయాలన్నారు. సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకుచేరుకోవాలన్నారు. అనేకమంది గంజాయి వల్ల కలిగే నష్టాలు తెలియక వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. గంజాయి పండించడంతోపాటు రవణ చేయడం కూడా చట్టరీత్యా నేరమని, అలాగే గంజాయి సేవించడం కూడా నేరమని చెప్పారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు గంజాయి కి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రీ సర్వేను ప్రజలంతా సహకరించాలి

### - రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ జి. సత్యవతి



**దేవరాపల్లి, జనవరి 20, (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రజలంతా సహకరించాలని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ జి.సత్యవతి కోరారు. మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువానిపాలెం రెవెన్యూ, ముసిడిపల్లి గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో రైతులందరూ పాల్గొని వారి వివరాలను సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఎవరైనా భూములు కొనుక్కున్న, మార్పులు చేర్పులు చేద్దామనుకున్న భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. కొత్త పాస్ పుస్తకాల కొరకు రీ సర్వే కి వచ్చేటప్పుడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జిరాక్స్ లేదా వన్ బి జిరాక్స్, బ్యాంకు బుక్ జిరాక్స్ తీసుకొని వచ్చి సర్వే చేస్తున్న ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బందికి అందజేయాలన్నారు. ఆమె వెంట మండల సర్వేయర్ జగదీష్, సచివాలయం సర్వేయర్లు ప్రవీణ్, చాందిని, మురళి, కాసు నాయుడు, కేశవ్ నవీన్, వీఆర్వోలు రమణమ్మ ఉన్నారు.

# షటిల్ బ్యాడ్మింటన్ కోచ్ గా ఉమామహేశ్వరరావు నియామకం



**దేవరాపల్లి, జనవరి 20, (మనసులో మాట) :** మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి. ఉమామహేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ అండర్-19 బాలుర షటిల్ బ్యాడ్మింటన్ జట్టు కోచ్‌గా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆయన ఆధ్వర్యంలో ఏపీ జట్టు పాల్గొననుంది. అక్కడ ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణతో పాటు పోటీలు నిర్వహించనున్నారు. గత 33 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పలు పాఠశాలల్లో ఉమామహేశ్వరరావు సేవలందిస్తున్నారు. క్రమశిక్షణ, శిక్షణ పట్ల అంకితభావంతో పలువురు క్రీడాకారులను తయారు చేసిన ఘనత ఆయనకి దక్కుతుంది. ఈ నియామకం పట్ల గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# రహదారి భద్రతా నియమాలపై అవగాహనా ర్యాలీ

## - ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భారత్, ఎస్ పి బిందు మాధవ్ ఎం ఎల్ సి కర్రీ పద్మశ్రీ

**కాకినాడ ( మనసులో మాట)జనవరి 20..** రోడ్డు భద్రతా మసోత్సవాలలో భాగంగా మంగళవారం అవగాహనా ర్యాలీ జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు రోడ్డు రవాణా ,రహదారుల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలోజనవరి 1 వ తేది నుండి 31 జనవరి 2026 వరకు ఈ సంవత్సరాన్ని జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మాసోత్సవాలను “శిక్షణతో భద్రత“ మరియు “సాంకేతికత ద్వారా పరివర్తన“ అనే ముఖ్య లక్ష్య నినాదాలతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అమలు చేస్తున్నాడు.ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం రహదారి ప్రమాదాల నివారణ, రహదారి వినియోగదారుల్లో బాధ్యతాభావం పెంపొందించడం, భద్రతా నియమాల పాటనను ఒక అలవాటుగా కాకుండా జీవన విధానంగా మార్చడమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా మంగళవారం కాకినాడ నగరంలో రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా రోడ్ సిఫ్టీ వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్ ప్రజల నుంచి అపూర్వ స్పందన పొందింది. ఈ కార్యక్రమంలో 2000 పైగా ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, రహదారి భద్రతకు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ముఖ్యంగా ఆదిత్య కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నినాదాలు, బ్యానర్లు, ప్లకార్డుల ద్వారా “రహదారి భద్రత ప్రతి పౌరుని బాధ్యత“ అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. వాకథాన్ సందర్భంగా హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పనిసరి వినియోగం, మద్యం మత్తులో వాహనాలు నడపరాదు. అధిక వేగం ప్రాణాంతకం, ట్రాఫిక్ నియమాల కచ్చితమైన పాటన వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువతే రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలిచి, సమాజంలో మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో నిర్వహించిన ఈ రోడ్ సిఫ్టీ వాకథాన్, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంలో కాకినాడ జిల్లాలో ఒక ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే రహదారి ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాలో ముఖ్యంగా మెడీకోవర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిచడం జరిగినది.ఈ కార్యక్రమాలో కాకినాడ డిస్ట్రిక్ట్ ఇంచార్జి కలెక్టర్,జేసీ అపూర్వభరత్ కాకినాడ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ కాకినాడ, రాజశేఖర్, కాకినాడ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కె శ్రీధర్ కాకినాడ, ఆర్టీం బి మురళి కృష్ణ కాకినాడ ఆర్టీం పరిపాలనా అధికారి యల్ పెనసీని బాబు మరియు మెడీకోవర్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ శుభకర రావు, బి కాంతం, రోడ్డు సిఫ్టీ మెంబర్ రోడ్డు సిఫ్టీ మెడికల్ డాక్టర్ కుమారి పి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరం

### రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బైక్ నడుపుతూ ర్యాలీ నిర్వహించిన ఎస్పీ



**అమలాపురం (మనసులో మాట) జనవరి 20..** వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి బైక్ ను నడపాలని హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ రాహుల్ మేన పేర్కొన్నారు మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ యంత్రాంగం అమలాపురంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఈ ర్యాలీని జెండా ఊపిప్రారంభించి, స్వయంగా బైక్ నడుపుతూ ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీ ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై ఈదరపల్లి వంతెన, నల్ల వంతెన,ఎర్రవంతెన మీదుగా గడియార స్తంభం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ యువత అతివేగంతో ప్రయాణించడం, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ‘ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మరియు ఎన్ఫోర్స్మెంట్‘ అనే మూడు అంశాలు కీలకమని, ప్రజల్లో అవగాహన పెంచడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఆర్టీవో శ్రీ డి. శ్రీనివాసరావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఇకపై రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, తనిఖీలను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు అనంతరం విధి నిర్వహణలో క్రమశిక్షణతో డ్రైవింగ్ నడిపి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసిన ఆర్టీసీ డ్రైవర్ పి. రాంబాబు మరియు గత 30 సంవత్సరాలకు గా ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా బస్సు సురక్షితంగా నడిపి తోటి డ్రైవర్లకు మరియు వాహనదారులకు ఆదర్శంగా నిలిచిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సుబ్బరాజు అమలాపురం డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ టౌన్ సీఐ వీరబాబు ఎస్బీ సీఐ పుల్లారావు ఆర్ఐ బ్రహ్మానందం మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా ఆసుపత్రి సిబ్బందిపై

# మంత్రి ఆగ్రహం



**ఏలూరు, జనవరి, 20 (మనసులో మాట)..** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 14 రోజుల క్రితం మహిళకు డెలివరీ చేసిన వైద్యులు. కుట్లు విడిపోయి 5 రోజులైనా, ఆసుపత్రిలో బాధితురాలికి వైద్య సిబ్బంది కుట్లు వేయకపోవడంతో బాలింత సుబ్బలక్ష్మి నరకయాతనను తెలుసుకున్న మంత్రి పార్థసారథి జరిగిన సంఘటనపై ఆసుపత్రి వైద్యులను ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అత్యవసరంగా వైద్య సేవలందించాలని ఆసుపత్రి ఆర్.ఎం.ఓ ని మంత్రి ఆదేశించారు. జరిగిన సంఘటనపై విచారణ చేసి, బాధిత మహిళకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యతని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతని నిర్లక్ష్యం చేసి, నిరుపేదలకు వైద్య సేవలందించడంలో అలసత్వం వహించేవారిని ఉపేక్షించేది లేదన్నారు.ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై సవివరమైన నివేదిక అందించాలని డిసిహెచ్ఎస్ ను మంత్రి ఆదేశించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖాధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు.

# రహదారి భద్రతపై అవగాహనా ర్యాలీలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా అంతట వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత పై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు, అవగాహనా ర్యాలీలు తూర్పుగోదావరి జిల్లా పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతి వేగం, నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ హెచ్చరించారు.



### ఆర్య వైశ్యులకు ఇచ్చిన మాటను

# కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది

### - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** ఆర్య వైశ్యులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరి గట్టున ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్యుల ఆహ్వానం మేరకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన పూజాది కార్యక్రమాల్లో మార్కండేయేశ్వర స్వామి ఆలయం మాజీ ఛైర్మన్, 23వ డివిజన్ ఇంచార్జ్ యిన్నమూరి దీపు, మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు, పీ సుభాష్, చొప్పర్ల భద్రరావు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవీ మాత తమ కుటుంబ సంప్రదాయం కోసం అగ్నిప్రవేశం చేసి ఆత్మార్పణ చేసినట్టు పురాణాలు చెబుతాయన్నారు. ఇది శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి త్యాగాన్ని గుర్తుచేస్తూ ఆర్యవైశ్య కులంలో ప్రతిపాదించబడిన పవిత్ర ఉత్సవమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం ఆర్యవైశ్యులకు పవిత్ర క్షేత్రం అని అన్నారు. వాసవీ మాత ఆత్మర్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా గౌరవిస్తూ, పెనుగొండ మండలాన్ని “వాసవీ పెనుగొండ“గా మార్చి కూటమి ప్రభుత్వం వైశ్య కమ్యూనిటీని గౌరవించిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆర్య వైశ్యులకు ఇచ్చిన వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో జాప్యం వద్దు

### - నేడు శాఖల వారీ పనుల జాబితా, అంచనాలకు తుది రూపం అందజేయాలి
### - “గోదావరి పుష్కరాల సన్నాహక“ సమీక్షలో ఇంచార్జి జిల్లా కలెక్టర్, కమిషనర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో గోదావరి పుష్కరాలు2027 నేపథ్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ లోగా అన్ని శాఖల వారీగా చేపట్టాల్సిన పనుల జాబితా, అంచనాలకు తుది రూపం దిద్దాల్సిన అవసరం ఉందని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. పుష్కరాల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు సమర్థవంతంగా సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా సంయుక్తంగా అన్ని శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఈ సారి ముందుగానే సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అలాగే ఘాట్ల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం పటిష్ఠంగా ఉండాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షా సమావేశానికి ముందే శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధంగా ఉండాలని, రేపటి లోగా పనుల జాబితా, అంచనాలకు తుది రూపం దిద్దాలని అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల నుంచి అంచనాలు ఇంకా సిద్ధం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి హెచ్ఓడీలతో ముందుగానే సంప్రదింపులు జరిపి ప్రతిపాదనలను ఖరారు చేయించుకోవాలని సూచించారు. గత పుష్కరాల కంటే ఈ సారి భక్తుల సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉండే అవకాశమున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఘాట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి సమీప ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెబుతూ, శాఖల వారీగా విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను అందజేయాలని ఆదేశించారు. అలాగే ఘాట్ల సమీపంలో టెంట్ సిటీల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని టూరిజం శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, అడిషనల్ ఎస్పీ ఎల్. చెంచురెడ్డి, అడిషనల్ కమిషనర్ పీవీ రామ లింగేశ్వర్, ఎస్ఈ (ఏపీఈపీడీసీఎల్) కే తిలక్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కూరెళ్ళ గోపీనాథ్, జిల్లా టూరిజం అధికారి పీ వెంకట చలం, ఇతర సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 28 న పీడీఎస్ బియ్యం

# బహిరంగ వేలం

### -జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నిత్యావసర వస్తువుల చట్టం1955 కింద 6-ఏ కేసులలో స్వాధీనపరచుకున్న 3335.8286 క్వింటాళ్ల ప్రజా పంపిణీ (పీడీఎస్) బియ్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) వై మేఘా స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం జనవరి 28న మధ్యాహ్నం 3 గంటలకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) కార్యాలయం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఈ నెల 27న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఉంచిన శాంపిల్ పీడీఎస్ బియ్యాన్ని పరిశీలించుకో వచ్చన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.50 వేలు ధరావత్తు సొమ్ముతో పాటు జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని సమర్పించాల్సి ఉంటుందన్నారు. 6-ఏ కేసులు పెండింగ్‌లో ఉన్నవారు ఈ వేలానికి అనర్హులని ఆయన స్పష్టం చేశారు.

# పక్కా ప్రణాళికతో ఉజ్వల భవిష్యత్తు

### - చైతన్య జూనియర్ కళాశాలలో ‘సే నో టూ డ్రగ్స్‘ అంశంపై నిర్వహించిన సదస్సులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు పక్కా ప్రణాళికతో అడుగులు ముందుకు వేయాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్తు మన సొంతం అవుతుందని రాజమహేంద్రరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక వీఎల్ పురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ‘సే నో టూ డ్రగ్స్‘ అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాధ్యతాయుతంగా జీవించాలని, చదువుకోవాలని... డ్రగ్స్ తీసుకోవం, ర్యాగింగ్, రాష్ డ్రైవింగ్ వంటి తప్పులు చేయకూడదని హితవు పలికారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఒక ఘటన గురించి వివరించి... అటువంటి కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రభుత్వం డ్రగ్స్ పై చేపట్టిన కఠిన చర్యలు, యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు, రాష్ట్రానికి తీసుకువస్తున్న పెట్టుబడులు గురించి వివరించారు. మంచి భవిష్యత్తు కోసం చదువుకోవాలంటూ విద్యార్థులకు స్ఫూర్తి వంతమైన సందేశాన్ని అందజేశారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, మంచి చదువుకు అవసరమైన అన్ని సౌకర్యాలు తల్లిదండ్రులుగా సమకూర్చారని.. వాటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే రేపటి ఉన్నత పౌరులు మీరే అని విద్యార్థులకు సూచించారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్లు గంజాయి విచ్చల విడిగా దొరికేదని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దానిపై ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి తోటలను నాశనం చేసి.. రైతులకు ఆదాయం చేకూరే విధంగా మంచి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దావోస్‌లో చలి ఎక్కువగా ఉంటుందని గత పాలకులు ఇండస్ట్రీయల్ సమ్మిట్‌కు వెళ్లలేదని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పెట్టుబడులు రాబట్టేందుకు దావోస్ వెళ్లడంతో పాటు నిత్యం రాష్ట్రానికి ఏదో విధంగా పెట్టుబడులు తీసుకువస్తున్నారని వివరించారు. వీటి కారణంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న విద్యార్థులందరికీ త్వరలోనే ఓటు హక్కు రానుందని, 18 ఏళ్లు వయసు కల్గిన ప్రతీ యువతా ఓటర్లే కాబట్టి... బాధ్యతగా ఉండాలని సూచించారు. మంచి దారిలో వెళితే సక్సెస్ వస్తుందన్నారు. ప్రకాశం నగర్ పోలీసు స్టేషన్ సీఐ బాజీలాల్, ఈగల్ టీమ్ ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, అలా నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ వాహనం ఇచ్చిన వారిపై కేసు పెట్టడం జరుగుతుందన్నారు. గత రెండేళ్లలో జిల్లాలో 500కి పైగా ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగాయని, వాటిలో 40 శాతం మైనర్ల వల్లే జరిగాయన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, వేగవంతమైన డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ఇటువంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దేశ భవిష్యత్తుకు పనికి వచ్చే యువత ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా సిగరెట్లు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు చాలా దూరంగా ఉండాలన్నారు. అలాగే సెల్ ఫోన్‌ను కూడా కెరీర్ బాగు కోసం మాత్రమే వినియోగించుకోవాలన్నారు. చెడు మార్గాలు వదిలి మంచి అలవాట్లు, సమాజం మెచ్చుకునే పనులు చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సే నో టూ డ్రగ్స్ ప్ల కార్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# డ్రైవర్స్ కి ఫేస్ వాష్ అండ్ గో..

**- జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఎస్పీ ఆదేశాలపై చెపట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 20:** జాతీయ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ ఆదేశాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎస్పీ సూచనలకు అనుగుణంగా 'డ్రైవర్స్ కి ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ, నేషనల్ హై వే పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా "డ్రైవర్స్ కి పేస్ వాష్ అండ్ గో" కార్యక్రమంతో ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని వివిధ పోలీసు స్టేషన్స్ పరిధిలో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు, రహదారి ప్రమాదాల నివారణ కొరకు డ్రంక్ అండ్ డ్రైవ్, రాత్రి పూట హైవే పై ప్రయాణించే వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రైవేటు బస్సులు దోపిడీ

**- గగ్గోలు పెడుతున్న వినియోగదారులు**
**- నియంత్రించలేకపోతున్న అధికారులు**



**ముమ్మిడివరం(మనసులో మాట) జనవరి 20:** పండగ తిరుగు ప్రయాణం హడలెత్తిస్తోంది.స్వగ్రామం నుండి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి జేబులకు భారీగా చిల్లు పెడుతోంది. ప్రైవేటు బస్సులు చార్జీల మోత మోగిస్తున్నాయి. పండగ రద్దీని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు దండిగా సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రతి పండగకూ ప్రైవేటు బస్సుల్లో సీటుపై 10 నుంచి 15 శాతం పెంచుకోవడం ఆనవాయితీ. పండగ దృష్ట్యా పెంపును ప్రయాణికులు సైతం అంగీకరిస్తారు. కానీ ఈ సారి 60 నుంచి 100 శాతం అడ్డగోలుగా దోచేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో సాధారణ ధరలే చూపిస్తున్నా.. బుక్ చేద్దామంటే ఖాళీలు కనిపించడం లేదు. ప్రైవేటు బస్సుల సెంటర్లను ఆశ్రయిస్తే.. భారీగా ధరలు చెప్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే సీట్లు ఖాళీ లేవంటున్నారు. ఏసీ స్లీపర్, నాన్ ఏసీ స్లీపర్ కోచ్‌లైతే సీట్లను డబుల్ రేట్లకు విక్రయిస్తున్నారు. ధరల పెంపుపై ఎవరైనా ప్రశ్నిస్తే వాహనాల తనిఖీలు, ఇతర ఖర్చులు, డీజిల్ రేట్లు తడిసి మోపెడవుతున్నాయని, తాము ఏం చేయగలమని అంటున్నారు.

**వేల మంది తిరుగు ప్రయాణం:**

జిల్లాలో సంక్రాంతి పండగకు ప్రత్యేకత ఉంది. కోడి పందేలు, సంప్రదాయ పందేలు తిలకించేందుకు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన స్థానికులు, వారి స్నేహితులు, బంధువులు ఇలా వేల సంఖ్యలో వస్తుంటారు. సుమారు 30 నుంచి 50వేల మంది వరకు ప్రయాణాలు చేస్తుంటారని అంచనా. వీరిలో అత్యధిక శాతం మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాలకు వెళ్ళేవారే. మిగిలిన వారు బెంగుళూరు, చైన్నై, నెల్లూరు, కృష్ణా, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. సంక్రాంతికి మూడు రోజుల ముందుగానే ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణికులు రావడం ప్రారంభమవుతుంది. కనుమ, ముక్కనుమ తర్వాతి రోజు 17, 18,19న తిరుగు ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే సంక్రాంతికి ముందు, తర్వాత రోజుల్లో బస్సులు, రైళ్లకు డిమాండ్ ఉంటుంది. ఆర్టీసీ కంటే ప్రైవేటు ట్రావెల్స్‌నే అధిక శాతం మంది ఆశ్రయిస్తుంటారు. ఇదే తడవుగా వారి జేబులను గుల్ల చేస్తున్నాయి ఆయా యాజమాన్యాలు. నలుగురు సభ్యులున్న కుటుంబం బస్సు ఎక్కాలంటే కేవలం చార్జీలకే రూ.15 వేలు పెట్టాల్సిన పరిస్థితి.

టెకీలే లక్ష్యం:

జిల్లాకు చెందిన ఎందరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు హైదరాబాద్, బెంగళూరు, చైన్నై వంటి నగరాల్లో ఉన్నారు. సంక్రాంతి పండగకు వారు తమ స్వగ్రామాలకు రావాలని కోరుకుంటారు వస్తారు. పండగ ను సంతోషం గా గడుపుతారు. మళ్ళీ తిరిగి ప్రయాణం చేసే టప్పుడు కూడా వొచ్చేటప్పుడు ఎంత హడావిడి గా వస్తారో వెళ్ళేటప్పుడు కూడా అదే హడావిడి ఉంటుంది. అటువంటి వారినే లక్ష్యంగా ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు టికెట్ ధరలు అమాంతం పెంచేసి సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణాల విషయమై ఆఖరి నిమిషంలో తీసుకునే వారి నిర్ణయాల వల్ల ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు దొరకక తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు బస్సులను ఆశ్రయించి ఇలా అడ్డంగా డబ్బులు సమర్పించుకుంటున్నారు.

రవాణా శాఖ చర్యలు శూన్యం:

పండగ రద్దీని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వెబ్‌సైట్లలో అధిక రేట్లను పెట్టినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. మరికొంత మంది ఆన్‌లైన్‌లో సాధారణ ధర పెట్టి బుక్ చేసే సమయంలో మాత్రం పెంచేస్తూ మాయ చేస్తున్నారు.

**జిల్లాలో పరిస్థితి ఇదీ:**

కోనసీమ జిల్లా లో యానాం నుండి అమలాపురం నుంచి హైదరాబాద్‌కు నిత్యం అత్యధికంగా 25-30 బస్సుల వరకు వెళుతుంటాయి. ఇక బెంగళూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు ఓ మాదిరిగా ప్రయాణిస్తారు. సాధారణ రోజుల్లో నాన్ ఏసీ బస్సు టిక్కెట్టు రూ.800 ఉండగా ప్రస్తుతం రూ.2500కు పైగా పెంచేశారు. స్లీపర్ కోచ్ సాధారణ రోజుల్లో రూ.1000 నుంచి రూ.1500 ఉండగా.. ప్రస్తుతం రూ.3,500 నుంచి రూ.4,000పైనే వసూలు చేస్తున్నారు. అబీబస్, రెడ్‌బస్ వంటి వెబ్‌సైట్లలో డిస్కౌంట్లు ఉంటాయి. కానీ పండగ సీజన్‌లో మాత్రం ధరలు అధికంగా ఉంటున్నాయి. ఓ ట్రావెల్స్ సంస్థ అయితే ముమ్మిడివరం నుంచి హైదరాబాద్ కి రూ.2,500-3 వేలు వసూలు చేయడం గమనార్హం. మరో సంస్థ రూ.3,500 చెప్తోంది.

# ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన

**- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** కాకినాడ నగరంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై సమగ్ర అవగాహన ఏర్పడిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇన్చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని, ప్రజాదర్బార్ నిర్వహణపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల వద్దకే వెళ్లి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,126 వివిధ రకాల అర్జీలు స్వీకరించామని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్లు, ఇళ్ల పట్టాలు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలపై వచ్చిన అర్జీల ఆధారంగా ఒక సమగ్ర నివేదిక రూపొందించామన్నారు.

ప్రజాదర్బార్ ద్వారా అధికారులకు ప్రజల అవసరాలు, సమస్యలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని, అలాగే ప్రజా అవసరాలపై కూడా సమగ్ర దృక్పథం కలిగిందన్నారు. ఇకపై ప్రతి డివిజన్‌పై పూర్తి అవగాహన కోసం ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఒక డివిజన్ చొప్పున పర్యటనలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.

వచ్చే ఏడాదిలో కాకినాడ నగరాన్ని సమస్యల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి డివిజన్ అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, టీపీఆర్వో శైలజ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, మేనేజర్ శిరీష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వి. కేర్ లో అందమే శాపంగా మారింది

**అందమైన స్కీమే.... అంద హీనంగా మారిన కొవ్వూరు కృష్ణారెడ్డి**




**కాకినాడ (మనసులో మాట)జనవరి 20..** అందంగా కనిపించాలనే ఆశ, ముఖంపై ఉన్న చిన్న సమస్య కూడా జీవితాన్ని మార్చేస్తుందనే భయం ఇదే కార్పొరేట్ హెల్త్ సెంటర్లు తమ వ్యాపారానికి మూల ధనంగా మార్చు కుంటున్నాయా అన్న సందేహాలకు కాకినాడ భానుగుడిలోని వి కేర్ హెల్త్ క్లినిక్ ఘటన బలమైన ఉదాహరణగా మారింది.గొల్లలమామిడాడకు చెందిన కొవ్వూరు కృష్ణా రెడ్డి ముఖంపై నల్ల మచ్చలు రావడంతో మెరుగైన వైద్యం ఆశించి కాకినాడ భానుగుడి వి కేర్ సెంటర్‌ను ఆశ్రయించారు. బాధితుడి వాదన ప్రకారం, తొలుత రూ.13 వేల స్కీమ్ ప్యాకేజీ అంటూ చికిత్స ప్రారంభించారు. నిర్ణీత గడువులో ఎటువంటి మెరుగుదల కనిపించకపోగా, ముఖ చర్మం మరింత మొద్దుబారిపోయి గతం కంటే అందహీనంగా మారింది.

దీనిపై ప్రశ్నించగా, బెటర్ ట్రీట్మెంట్ పేరుతో మరో ప్యాకేజీ అవసరమని చెప్పి చికిత్స ఖర్చును క్రమంగా పెంచారని బాధితుడు ఆరోపిస్తున్నారు. అలా మొత్తంగా ఖర్చు సుమారు రూ.50 వేలకు చేరినా ఆశించిన ఫలితం రాకపోవడం, పైగా చర్మ సమస్య మరింత తీవ్రమవడంతో చివరికి మరో చర్మ వైద్యుడిని ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు.తమకు జరిగిన అన్యాయంపై వి కేర్ సెంటర్ వైద్యులు, సిబ్బందిని కలిసి వివరణ కోరేందుకు ప్రయత్నించగా, నిర్లక్ష్య సమాధానాలు, బాధ్యత లేని వ్యవహారమే ఎదురైందని బాధితుడు వాపోతున్నారు. ఈ ఘటన తనకు మానసికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టం కలిగించిందని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో, కాకినాడ భానుగుడి వి కేర్ సెంటర్‌పై మోసం, దోపిడీ ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేయాలని బాధితుడు నిర్ణయించినట్టు సమాచారం.ఇది ఒక్కరి గాథ కాదు..!ఇలాంటి ఘటనలు ఇప్పుడు ఒంటరి కేసులుగా మిగలడం లేదు. "ప్యాకేజీలు", "గ్యారంటీ ఫలితాలు", "లేటెస్ట్ టెక్నాలజీ" వంటి ఆకర్షణీయమైన పదాలతో సామాన్యులను ఆకట్టుకుంటూ, వారి భయాలు, బలహీనతలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కార్పొరేట్ హెల్త్ సెంటర్లపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చికిత్స ఫలితం రాకపోతే బాధ్యత ఎవరిది?

పేషెంట్ భద్రత, చర్మంపై జరిగే దుష్ప్రభావాలకు ఎవరు జవాబుదారు?

ప్యాకేజీల పేరుతో జరిగే వాణిజ్య వైద్యం పై పర్యవేక్షణ లేదా? ఈ ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానాలు కనిపించడంలేదు. ప్రభుత్వ నియంత్రణ లోపం, వైద్య నైతికతకు దూరంగా సాగుతున్న వ్యాపార ధోరణే ఇలాంటి ఘటనలకు కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అందం కోసం ఆశ్రయించిన వైద్యం చివరికి బాధగా మారకూడదు.

ఈ ఘటనపై అధికారులు, వైద్య మండళ్లు, వినియోగదారుల హక్కుల సంఘాలు స్పందించి పూర్తి స్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే, అమాయకుల బలహీనతే పెట్టుబడిగా మారి కార్పొరేట్ దోపిడీ మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# డివిజన్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**- ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**




**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.

మంగళవారం ఉదయం ఆయన కాకినాడ నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని బ్యాంక్‌పేట, రంగయ్య నాయుడు వీధి తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపార సముదాయాలను గుర్తించి, వాటిని తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే డివిజన్‌లో నివసిస్తున్న ప్రజలను నేరుగా పలకరిస్తూ, శానిటేషన్ సిబ్బంది నిత్యం విధులకు హాజరవుతున్నారా, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో నిర్వహించిన త్రాగునీటి సాంద్రత (క్వాలిటీ) పరీక్షలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సంత చెరువు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇన్‌చార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ఆహారపు రుచి, నాణ్యతపై భోజనం చేస్తున్న ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నగరంలోని 33వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలు మరియు స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, డీఈ ఆదినారాయణ, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలి



**తణుకు జనవరి 20 (మనసులో మాట)..** విద్యా , వైద్యం మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దాడిని ఖండిస్తూ ఫిబ్రవరి 3 న తణుకులో జరిగే జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని.. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ( ఏ ఐ యస్ ఏ) జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం భీమవరంలో స్థానిక గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించి అనంతరం పలు కళాశాలలో కరపత్రాలు విద్యార్థులకు పంచి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి మాట్లాడుతూ భారతదేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు విద్యార్థులపై వారి అవకాశాలపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని ముఖ్యంగా వికసిత భారత్ శిక్ష అధిష్టాన్ (వి బి ఎస్ ఏ) బిల్లు మరియు. పి పి పి (పబ్లిక్ .ప్రైవేట్ .భాగస్వామ్యం) విధానాలు దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్య వైద్య వ్యవస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రమాదకర చర్యలు చేపట్టడం దురదృష్టకరమని వారు అన్నారు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ, ఏఐసిటిఈ, ఎన్ సి టి ఈ వంటి సంస్థలను తొలగించి అన్ని అధికారాలను ఒకే కేంద్ర నియంత్రణ సమస్త అయిన హెచ్ఐసిఐ చేతుల్లో పెట్టడం అంటే విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నాశనం చేయడమేనని ఇది రాజ్యాంగంలో రాష్ట్రాలకు కల్పించిన సమాంతర హక్కులను కేంద్రీకరించి ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని వారు అన్నారు దేశవ్యాప్తంగా చదువుతున్న విద్యార్థుల్లో దాదాపు 90 శాతం మంది రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నారు కానీ వారి విద్యపై నిర్ణయాలు ఢిల్లీలో కూర్చున్న కొద్ది మంది అధికారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న. వి బి ఎస్ ఏ .బిల్లును తిరస్కరిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అలాగే వైద్య విద్యను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే .పి పి పి విధానాన్ని రద్దు చేయాలని ఈ విధానం వల్ల వైద్య విద్య ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి ప్రమాదం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుపరం చేసే జీ ఓ నెంబర్ 590 ని ఉపసంహరించుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిన నిధులు కేటాయించాలని , రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్ల సాధనకు తణుకు లో జరిగే ఈ జిల్లాస్థాయి సదస్సుకు విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దేవర్ల ప్రకాష్ , బి.జాన్సన్, సిహెచ్. తేజ , పి. రవీంద్ర , ఏ. చంద్రమౌళి ,యు.సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**- గ్యాస్ సిలిండర్ల వినియోగంపై వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలి**
**- ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**

**తణుకు జనవరి 20 (మనసులో మాట)..** తణుకు సొసైటీ రోడ్డులో టీ కార్నర్ లో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన ఆయన వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీ దుకాణాలతో పాటు రోడ్డు పక్కనే చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారంతా ప్రభుత్వానిబంధనలను అనుగుణంగా గ్యాస్ సిలిండర్లను వినియోగించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లు వినియోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చాలా వ్యాపార సముదాయాల్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వ్యాపారస్తులు కచ్చితంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వెంట తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజా చైతన్య ర్యాలీ




**సామర్లకోట (మనసులో మాట) జనవరి 21:** మత్తు పదార్థాలు, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మంగళవారం ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని వివరిస్తూ విద్యార్థులతో హెచ్ ఎం. సాయిరాం కృష్ణ ప్రమాణం చేయించారు. డ్రగ్స్ కారణంగా సమాజంలో సంభవిస్తున్న అనర్థాలను గుర్తించి ప్రజలు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతూ సామర్లకోట వీధుల వెంట విద్యార్థులు ర్యాలీ చేశారు. డ్రగ్స్ వల్ల సంబంధించిన నష్టాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాయి రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని శివకుమార్ హరినాథ్ బ్రహ్మానందం దుర్గాప్రసాద్, ప్రవీణ,బాల శైలజ పద్మావతి, సైదునిషా బేగం శిరీష నిర్మల లక్ష్మీ దుర్గ, భవిత, బేబీ రాణి జ్యోతి,యాదిద్య తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశం లో వామ పక్షం ముందున్న సవాల్ని ఏ విధంగా ఎదుర్కోవాలి

**- సిపిఐ శాతబ్ది ఉత్సవాల్లో సెమినార్**




**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** ఖమ్మం లో జరుగుతున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి భారతం వామపక్షం ముందున్న సవాళ్లు అనే అంశం పై సెమినార్ లో మాట్లాడతున్న సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా , వేదికపై సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం ఏ బేబి , సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపంకర భట్టాచార్య పార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ వరద రాజన్ అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వేదికపై సీపీఐ జాతీయ కార్యదర్శి లు కె రామకృష్ణ, పల్లా వెంకటరెడ్డి, తదితరులు.

# పి.మల్లవరంలో ఘనంగా వీరభద్రుని సంబరం

**- గోపి దంపతులచే నిరుపేదలకు దుస్తులు పంపిణీ**



**తాళ్లరేవు (మనసులో మాట) జనవరి 20:** పి.మల్లవరం గ్రామంలో వీరభద్రుని సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. నీలపల్లి నీటి సంఘం అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు ధూళిపూడి గోవిందరావు(గోపి), సరిత దంపతులచే స్థానిక పంటకాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరభద్రులను డప్పుల వాయిద్యాలు, వీరముట్టుల నృత్యాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా గోవిందరావు దంపతులు పలువురు నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, టేకుమూడి లక్ష్మణరావు, ముత్యాల జయలక్ష్మి, అత్తిలి బాబూరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 20:** కొత్తలంక హై స్కూల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మంగళవారం ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్‌ను ముదునూరి నాగరాజు, సుబ్బలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం, కుమారులు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ఎమ్మెల్యే బుచ్చిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్ గొల్లకోటి దొరబాబు గుద్దటి జమ్మి, దాసరి సాయిబాబా, సాగి రాజు సూరిబాబు రాజు బద్రి రమా సత్యనారాయణ, అర్ధాని శ్రీనివాసరావు, దాట్ల బాబు తాడి జానకిరామ్ గేదెల రఘునాథ బాబా, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాలాజీ విద్యార్థులకు ర్యాంకులు





**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 20:** గత సంవత్సరం 2025 డిసెంబర్ 16న విశ్వ భారతీ ఫౌండేషన్ హైదరాబాద్ వారు నిర్వహించిన సర్ .సి.వి. రామన్ రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ నందు ముమ్మిడివరం శ్రీ బాలాజీ కాన్వెంట్ విద్యార్థులు వై.తనోజ్(4వ తరగతి )రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం, మరియు వి. చభిక(3వ తరగతి)జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం జరిగినది. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఫిబ్రవరి మూడో తేదీన హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే బహుమతి ప్రధానోత్సవం లో వై .తనోజ్ 2000/బి నగదు బహుమతి, గోల్డ్ మెడల్, షీల్డ్ , జిల్లా ప్రథమ స్థానం సాధించిన వి.చ్చబిక గోల్డ్ మెడల్ ,షీల్డ్, ప్రశంశా పత్రం అందుకోబోతున్న సందర్భముగా పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ .పీ.వీ.ఎస్. శాస్త్రి, శ్రీమతి .పి. సుజాత మరియు ఉపాధ్యాయ బృందం చిన్నారులకు అభినందనలు తెలిపారు.

## డైరీ ఆవిష్కరణ



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 20:** కోనసీమ జిల్లా ఏపిఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లో ముమ్మిడివరం నియోజకవర్గం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు మరియు కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి తో కలసి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ డైరీ ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంక్రాతి సందర్భంగా బకాయిలు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కోలా కృష్ణ ఉపాధ్యక్షులు సి హెచ్. సూర్యారావు ముమ్మిడివరం తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు డి.రమేష్, శ్రీమతి కే. నరసమ్మ మురమళ్ళ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సామర్లకోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కి శంకుస్థాపన



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 20:** ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో సుమారు రూ.74 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంగళవారం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “ముమ్మిడివరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. గ్రామ గ్రామానా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గత వైసిపి ప్రభుత్వంలో కమిషన్ల కోసం కక్కుర్తి

**- గ్రామాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన గత పాలకులు - తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శలు**

**- ఇరగవరం మండలంలో గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యే రాదాకృష్ణ**



**తణుకు, జనవరి 20 (మనసులో మాట)..** గత వైసిపి ప్రభుత్వం కమిషన్ల కోసం పనులు చేసి కనీసం అభివృద్ధి అమలు చేయలేని దుస్థితి ఉండేదని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. గ్రామంలో జలజీవన్ పనుల పేరు చెప్పి రోడ్లను తవ్వేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారని గుర్తు చేశారు. కమిషన్ల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనేదానికి కేతావారిపాలెం ఒక నిదర్శనమని అన్నారు. ఇరగవరం మండలం కేతావారిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యే రాదాకృష్ణ పాల్గొని స్థానికుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో గతంలో ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొనే వారని ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సమస్యలను పరిష్కరించాలని గుర్తు చేశారు. లో వోల్టేజీ సమస్య పరిష్కారంతోపాటు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే వేసవికాలంలో సైతం విద్యుత్తు సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రణాళికలు చేపట్టామని అన్నారు. గతంలో కారుమూరి వెంకట నాగేశ్వరరావు మంత్రిగా పనిచేసిన కాలంలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసి రోడ్లు తవ్వేసి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రోడ్ల నిర్మాణం చేసి, డ్రైనేజీ అభివృద్ధి చేసి, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి మరింత సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి**



**అమలాపురం(మనసులో మాట) జనవరి 20..** వైఎస్ఆర్సిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అమలాపురంలోని వాసర్ల గార్డెన్స్‌లో అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణ (వర్క్ షాప్) సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు చిర్ల జగ్గిరెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మిలు పాల్గొన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ చింతా అనురాధ, MLCలు బొమ్మి ఇజ్రాయేల్, కుడుపూడి సూర్యనారాయణ రావు, ZP చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి బాబీ లతోపాటు అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, , రామచంద్రాపురం అసెంబ్లీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ హాజరయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, S.E.C మెంబర్ కుడుపూడి బాబు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం రద్దుకు నిరసనగా సిపిఎం పోస్టర్ ఆవిష్కరణ



**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీరాంజీ పథకాన్ని తీసుకురావడానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యాన “ఇంటింటికీ ఉపాధి” పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఎం కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తెలిపారు. మంగళవారం నాడు స్థానిక సుందరయ్య భవన్ లో సిపిఎం నాయకులు పోస్టర్ ను విడుదల చేసారు. కరణం ప్రసాదరావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జిల్లా వ్యాపితంగా భోగిమంటల్లో జీరాంజీ చట్టం కాపీలను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. పనిదినాలు పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్ని మార్చామని చెబుతున్నారని, దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. వామపక్షాలుగా తాము 200 పనిదినాలు కల్పించాలని డిమాండు చేస్తున్నామని, వాస్తవంగా ఇప్పుడు 50 పనిదినాలు కూడా ఉండటం లేదని తెలిపారు. రూ.304 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఉన్నా ఇప్పుడు కనీసం రూ.220 కూడా రావడం లేదని, వాటిని మెరుగుపర్చాల్సిందిపోయి చట్టాన్ని రద్దు చేశారని అయన విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 18 నుండి 21 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన “ఇంటింటికీ ఉపాధి” పేరుతో ప్రజలను చైతన్యం చేస్తున్నామని అయన తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ కరపత్రం ఇవ్వడంతోపాటు అధికారులకు మహజర్లు ఇవ్వనున్నట్లు కరణం ప్రసాదరావు తెలిపారు. వ్యవసాయ కార్మికులు, పేదరైతులు, చేతివృత్తిదారులు వాస్తవాలను గుర్తించి సిపిఎం చేస్తున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు కె. ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, టేకుమూడి ఈశ్వరరావు, సిహెచ్ . రమణి, కె. వీరబాబు, కె. సింహాచలం, మేడిశెట్టి రమణ పాల్గొన్నారు.

# అంతర్వేది మహా గజమాలయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి - ఆర్డీఓ



**అమలాపురం(మనసులో మాట) జనవరి 20..** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారికి ఆలయ నిర్మాత భక్త శిఖామణి శ్రీ కోపనాతి కృష్ణమ్మ గారికి సమర్పించు 16వ అగ్నికుల క్షత్రియుల అంతర్వేది మహా గజమాలయాత్ర గజమాల కమిటీ పోలీసులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు గజమాల కమిటీ సభ్యులు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఈనెల 28 వ తేదీ కళ్యాణ మహోత్సవం రోజున నిర్వహించే మహా గజ మాలయాత్ర నిర్వహణ ఏర్పాట్లపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామివారి భక్త శిఖామణి శ్రీ కోపనాతి కృష్ణమ్మ గారి స్వగ్రామం ఓడలరేవు నుండి పేరూరు వై జంక్షన్ మీదుగా అంతర్వేది ఆలయం వరకు జరిగే అగ్నికుల క్షత్రియ మహా గజమాలయాత్రకు ఇరు రాష్ట్రాల నుండి అగ్నికుల క్షత్రియ నాయ కులు వస్తారన్నారు. ఈ గజమాల యాత్రలో హైందవ ధర్మ అగ్నికుల క్షత్రియ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అగ్నికుల క్షత్రియ అంత ర్వేది మహా గజమాలయాత్రను విజయవంతం చేయ వలసిందిగా ఆమె సూచిం చారు. సమయపాలన పాటిస్తూ ఓడలరేవు నుండి ఉదయం 8 గంటలకు గజమాల యాత్ర ర్యాలీ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చేరుకుని కమిటీ సభ్యులు వ్యవస్థాపకులు పట్టు వస్త్రాలు సమర్పించి పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ర్యాలీ గజమాలయాత్ర నిర్వ హించే దారి పొడవున మద్యం షాపులు మూసి వేయాలని, బైకులు సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలు నడుపుతూ సౌండ్ పొల్యూషన్ సృష్టించ చరాదని ,మద్యం సేవించి ర్యాలీలో పాల్గొన రాదని ఆమె స్పష్టం చేశారు. గజమాల సమర్పించిన అనంతరం కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు సేక రించాలన్నారు. దారి పొడవునా ర్యాలీలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొంటారని ఆమె స్పష్టం చేశారు. అంతర్వేది ఆలయం వద్ద రెవెన్యూ అతిథిగృహం వరకు గజమాల ర్యాలీ నిర్వ హించాలని సూచించారు. పూర్తి సమన్వయంతో మహా గజమాలయాత్రను విజయవంతం చేయాలని ఆమె కమిటీ పెద్దలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్, గజ మాల కమిటీ పెద్దలు చింతామహారాజు నాగే శ్వరరావు కొల్లు శ్రీనివాస రావు వెంకట రామరాజు, భీమరాజు పాల్గొన్నారు.

# రంగారాయ మెడికల్ కాలేజీలో డా. సృజనాదేవి ఫారెవర్ మిస్ యూనివర్స్ ఇండియా కి ఘన సన్మానం



**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** ఇటీవల జాతీయ స్థాయిలో ఫారెవర్ మిస్ యూనివర్స్ ఇండియా 2025 కిరీటాన్ని సాధించి రాష్ట్రానికి, వైద్య రంగానికి గర్వకారణమైన రంగారాయ మెడికల్ కాలేజ్ అలుమ్నా డా. ఎం. సృజనాదేవికి రంగారాయ మెడికల్ కాలేజీలో ఘనంగా సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. విష్ణు వర్ధన్, అనాటమీ విభాగాధిపతి వైస్ ప్రిన్సిపల్ డా. శశి, ట్రస్ట్ హాస్పిటల్స్ డైరెక్టర్, అలాగే ఐఎంఏ కాకినాడ కార్యదర్శి డా. రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. విష్ణు వర్ధన్ డా. సృజనాదేవిని శాలువా మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం డా. సృజనాదేవి విద్యార్థులతో మమేకమై మాట్లాడుతూ తన విద్యాభ్యాస కాలాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల హాస్టల్‌ను సందర్శించి నాస్టాల్జిక్ బ,ా ఎో దో్వ గాా ల క్ ం లోనయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, “మనందరం పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలి. ఆకాశమే హద్దు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషి ఉంటే ఏ కల అయినా సాకారం అవుతుంది అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విశేష ఉత్సాహం, ప్రేరణను కలిగించిందని కళాశాల యాజమాన్యం తెలిపింది.



## మహిళా కానిస్టేబుల్ జయశాంతికి అభినందనలు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** స్థానిక రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల కాకినాడ- సామర్లకోట ప్రధాన రహదారిపై గంటల తరబడి నిలిచిపోయిన ట్రాఫిక్కును బిడ్డను ఎత్తుకొని నియంత్రించిన జయ శాంతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ రంగంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ జయశాంతి సామర్లకోట రహదారిలో ట్రాఫిక్ స్తంభించి అంబులెన్సులు నిలిచిపోవడంతో తన డ్యూటీ కాకపోయినా సామాజిక బాధ్యతగా బిడ్డని ఎత్తుకొని ట్రాఫిక్కును క్లియర్ చేయడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ట్రాఫిక్ సమస్య నుంచి అంబులెన్స్ ని సురక్షితంగా బయటకు తీసుకు వచ్చిన జయ శాంతి కి దంత వైద్య సంరక్షణ పరంగా ఎటువంటి సమస్య వచ్చినా మా శ్రీ సత్య దంత వైద్యశాల లో ఉచితంగా వైద్యం అందజేస్తామని డాక్టర్ అడ్డాల తెలిపారు. పోలీసు విశ్రాంతి ఉద్యోగి బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం పోలీసు బాధ్యతని అన్నారు. ఆ బాధ్యతను అంకితభావంతో నిర్వహించిన జయశాంతి పోలీస్ శాఖకు వన్నెతెచ్చారని అన్నారు. గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఏపీఐఐసీ కాలనీకి చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి అంకిత భావంతో చేసిన విధులకు సోషల్ మీడియాలో విస్తృత స్థాయిలో ప్రచారం జరగడం కాలనీ వాసులకు గర్వకారణం అన్నారు. జయ శాంతి మాట్లాడుతూ అంబులెన్సు ట్రాఫిక్కులో చిక్కుకుపోవడంతో ఒక బాధ్యతాయుతమైన కానిస్టేబుల్ గా ట్రాఫిక్ ను క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరగడంతో హోం మంత్రి వంగల వనిత, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జిల్లా ఎస్పీ తదితర అధికారులు తనను అభినందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జయ శాంతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్బీడి చలపతిరావు, ప్రసాద్ నాయుడు, ఎస్ శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

**- దేవాలయాన్ని అప్రతిష్టపాలు చేయడం కాదు నేరుగా నన్నే ఎదుర్కొండి**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 20..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి కి వస్తున్న ఆదరణ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వ్యక్తిగత కారణాలతో ఆలయ ప్రతిష్ట దిగజారేలా లేనిపోని ఆరోపణలు చేయడం బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వాడపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మూడు సార్లు ఎమ్మెల్యే గా పనిచేసిన వ్యక్తి,జ్ఞానం లేకుండా, ఆలయ ప్రతిష్ఠను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంటే బాధేస్తుందన్నారు. అంతలా దిగజారి తాము మాట్లాడలేమన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి నోటికి వచ్చినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. తాను నాలుగోసారి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని, మాజీ శాసనసభ్యుడు జగ్గిరెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారని ఆలయ ప్రతిష్టను దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఆయన ఆరోపణలన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను వివరించారు. మొన్న జరిగిన ఉత్సవం, సక్సెస్ కు ఇక్కడ ఒక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందించారని, ఇవన్నీ చూసి ఓర్చుకోలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా పేరిట ఆలమూరు షిరిడి సాయి ఆలయం వద్ద కూడా చందాలు వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వంలో ఉందని, పంచాయతీల్లో బ్లీచింగ్ పేరు చెప్పి బిల్లులు తీసుకున్న ఘనత ఉందని, కరోనా పేరు చెప్పి ఎంత దోచేశారు ఆ భగవంతునికే తెలుసని అన్నారు.

**ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

# పోలీస్ సిబ్బందికి ఖాకీ యూనిఫాం పంపిణీ



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 20..** జగ్గంపేట పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయంలోని 35 మంది పోలీస్ సిబ్బందికి జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యూనిఫార్మ్ పంపిణీచేశారు.మంగళవారం ఉదయం జగ్గంపేట స్టేషన్ సిబ్బందికి ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, జీను మణి బాబుముఖ్యఅతిథిలుగాహాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, గ్రామ పెద్దల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాంద్రంకి రాంబాబు, వేములకొండ జోగారావు,పీలామహేష్,చేలికాని హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## కాకినాడలో సర్వీస్ అబోవు సెల్ఫ్ సందేశంతో విగ్రహ ఏర్పాటు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** కాకినాడ నగరంలోని కొండయ్య పాలెం సర్కిల్ వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవాభావాన్ని ప్రతిబింబించేలా సర్వీస్ అబోవు సెల్ఫ్ అనే నినాదాన్ని సూచిస్తూ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ విగ్రహం ద్వారా రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, మానవీయ విలువలు ప్రజలకు మరింత చేరువ కావాలని నిర్వాహకులు తెలిపారు. కొండయ్య పాలెం సర్కిల్ ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజల్లో సేవా భావనను పెంపొందించేలా ఈ ఏర్పాటు ఉండనుందని పేర్కొన్నారు. త్వరలో విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

## యోగి వేమన బోధనలు నేటికీ ఆచరణీయం



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 20:** సమ సమాజ నిర్మాణానికి తన జీవితాన్నే అంకితం చేసిన తత్వవేత్త యోగి వేమన అని, ఆయన బోధనలు నేటికీ ఆచరణీయమని, కాలాతీతంగా నిలిచిపోయాయని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల భవనంలో యోగి వేమన జయంతిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేమన పద్యాలు తెలుగు ప్రజల జీవితంలో ఒక భాగమని, అవి సులభంగా అర్థమయ్యేలా ఉండటంతో నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. జాతిని జాగృతం చేసే జయపతాకాలు ఆయన పద్యాలు అన్నారు. మానవీయత, సామాజికన్యాయం, దిక్కారతత్వం, శ్రమ గౌరవం. ప్రతిఘటనల ప్రతిబింబమైన వేమన ఈనాటి అవసరాలకు ఆలంబనమేనన్నారు. ప్రజల పట్ల సేవాభావంతో పనిచేయడమే వేమనకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వర రావు, అత్తిలి బాబురావు, బొంతు మోహన్, సంఘాన్ని దాసు, చిక్కం రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 20..** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు (కొండబాబు) అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులను గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు హాజరై అభిషేకాలు, పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కొత్త బైరవకృష్ణ, మానేపల్లి బంగార్రాజు, బోండా నూకబాబు, కొత్త శ్రీరామ కృష్ణ (రాము), కంచర్ల బాబు, వి నాగసత్య, దారా శ్రీనివాస్, నిట్టల శ్రీనివాస్, వెంకటా ప్రగడ రాధాకృష్ణారావు, జగ్గంపేట వాసవి క్లబ్ ఆర్యవైశ్య సభ్యులు మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

### ఏలూరు జాతర మహోత్సవాలకు పటిష్టమైన

# బందోబస్తు ఏర్పాట్లు చెయ్యాలి

- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి
- ప్రతి కుటుంబం సులువుగా అమ్మవారిని దర్శించుకుని, ఇంటికి క్షేమంగా తిరిగి వెళ్ళేలా పక్కా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలి
- ఏలూరు ఎమ్మెల్యే, నగర మేయర్ లతో కలిసి జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి




**ఏలూరు, జనవరి 20 (మనసులో మాట)..** ఏలూరు జాతర మహోత్సవాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ( చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ సంయుక్తంగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం ఏలూరు జాతర మహోత్సవాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ సంయుక్తంగా సంబంధిత అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు నగరంలో అత్యంత వైభవంగా జరిగే జాతర మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. జాతర లో భక్తులు పెద్దఎత్తున పాల్గొనే అవకాశం ఉన్న దృష్ట్యా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు బందోబస్త్ ప్రణాలికను రూపొందించాలన్నారు. గత ఏర్పాట్లను పరిగణలోకి తీసుకుని ఈసారి జరగబోయే జాతర మహోత్సవాలను విజయవంతం చెయ్యాలని అన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రక్షిత మంచినీరు, పారిశుధ్యం, నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, రవాణా, జనరేటర్లు, టిపిటాప్ పందిర్లు, అవసరమైన చోట వైద్య శిబిరాలు, ట్రాఫిక్ నియంత్రణ, తదితర మౌలిక వసతులను సమకూర్చాలని అన్నారు. రహదారులుపై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు, పార్కింగు ప్రదేశాలు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. ఒక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి 24 గంటలు పనిచేసేలా, టోల్ ఫ్రీ నెంబరు అందరికి తెలిసేలా డిస్ ప్లే చెయ్యాలని అన్నారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక వైద్య శిబిరాలు, శిబిరాల్లో హార్ట్ ఎటాక్ ఇంజక్షన్లు, ఫిట్స్ కు సంబంధించిన మందులు, అత్యవసర మందులతో పాటు ఓఆర్ యస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంబులెన్స్, అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమించి, చెత్త తొలగింపు పనులు నిరంతరాయంగా చేపట్టాలని అన్నారు. భక్తులు అధికారులు సూచించే నిబంధనలను పాటిస్తూ సహకరించాలని, పుకార్లు, వదంతులకు తావివ్వకుండా ప్రశాంతంగా జాతరను విజయవంతం చెయ్యాలని అన్నారు. జేబుదొంగలను, ఆకతాయిలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసులను, యన్ సిసి, యన్ యస్ యస్ వాలంటీర్లను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. పలుసేవా, స్వచ్ఛంద సంస్థలు సేవలు వినియోగించు కోవాలని సూచించారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ జాతర కమిటీ నిర్వాహకులు, పోలీసులు సమన్వయం చేసుకుంటే జాతర విజయవంతం అవుతుంది అన్నారు. ఏలూరు జాతర సందర్భంగా ఎవరు కూడా సంక్రాంతి పండుగ కూడా చేసుకోలేదని అన్నారు. ఇంకా కావలసిన ఏర్పాట్లు, సీసీ కెమెరాలు ఎన్ని కావాలో ముందుగా తెలియ జేసినట్లయితే యుద్ధ ప్రాతిపదికన జిల్లా యంత్రాంగం సహకారంతో పూర్తి చేస్తానన్నారు. జాతర మహోత్సవం సందర్భంగా అవసరమైన చోటకి వాటర్ ట్యాంకులు పంపిస్తామని, ప్రతి కుటుంబం ఇంటి అవసరాలతో పాటు ఎగస్ట్రాగా ఒక డ్రమ్ము వాటరు నింపుకోవాలని సూచించారు. జనవరి 25, 26 తేదీలు అమ్మవారికి కుంభం పోయుట, అమ్మవారు ఊరేగింపులు తూర్పువీధి, దక్షిణపు వీధి, పవర్ పేట, లక్ష్మీవారపు పేట, ఆదివారపు పేటలు అయిదు ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 01, 02 తేదీలు కుంభం పొయ్యుట, అమ్మవారు ఊరేగింపులు పడమర వీధిలో మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 08, 09 తేదీలలో కుంభం పొయ్యుట, అమ్మవారు ఊరేగింపులు తంగేళ్లపూడిలో మాత్రమే జరుగుతాయని జిల్లా కలెక్టరు కు వివరించారు. ఇందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లకు సహకరించాలని కోరారు. ముందుగా ఏ గ్రామాల్లో అమ్మవారి జాతర జరుగుతుందో టామ్ టామ్ ద్వారా తెలియజేసినట్లయితే ఇబ్బందులు తలెత్తావని అన్నారు.

ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏడేళ్లకు ఒకసారిజరిగే ఏలూరు అమ్మవారి జాతర మా పాలకవర్గంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. జాతర విజయవంతం అయ్యేలా నగరపాలక సంస్థ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇంకా అవసరమైన ఏర్పాట్లను చెయ్యుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. శానిటేషన్, రక్షిత మంచినీటి సరఫరా 24 గంటలు అందేలా అన్ని చర్యలు తీసుకున్నామని, అధికారులు, సిబ్బంది మొత్తం అమ్మవారి జాతర మహోత్సవ వివిధ పనులలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

# భూ పరిపాలన నిర్దేశిత అంశాల పట్ల పురోగతి సాధించాలి

### - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం(మనసులో మాట) జనవరి 20:** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో ఒకటైన భూ పరిపాలన నిర్దేశిత అంశాల పట్ల పురోగతిని సాధిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ క్లినిక్లు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మ్యుటేషన్లు, రీ సర్వే , కుల విచారణ, వెబ్ లాండ్ కొత్త మాడ్యూల్స్, సవరించిన రిజర్వే టైం లైన్స్ అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రెవెన్యూ క్లినిక్లు రీ సర్వే ప్రక్రియలు భూమి సమస్యల పరిష్కారం, రికార్డుల డిజిటలైజేషన్‌కు సహాయపడతాయన్నారు.
రెవెన్యూ క్లినిక్‌లు భూమి సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఐదు విభాగాలు సమర్థవంతంగా నిర్వహించి భూ సమస్య లను సమగ్రంగా పరిష్కరించాలన్నారు . తహసీల్దా ర్లు, రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్‌బుక్, రీసర్వే వంటి 14 రకాల సమస్యలకు అర్జీలు స్వీకరించడం జరుగు తుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అర్జీదారుల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు . మ్యుటేషన్‌కు ఆటో మ్యుటేషన్ సిస్టమ్ అమలు, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ పూర్తి చేయాలన్నారు.రీ సర్వే సవరించిన టైంలైన్స్ రీ సర్వే పనులు గ్రామాల్లో పూర్తి, 2027 డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. నెలవారీ ప్రగతి నివేదికలు సమర్పించాలన్నారు.
కుల ధ్రువీకరణ పత్రాలు గ్రామ,వార్డు సచివాలయా ల్లో వివిధ దశలలో విచారణతో జారీ చేయాలన్నారు .ఇప్పుడు ఓసి కులాల వివరాలు కూడా ఇంటింటి సర్వే ద్వారా అందుబాటు లో ఉన్నాయన్నారు. రీ సర్వే ప్రక్రియ కొత్త మార్గదర్శకాలు ప్రకారం సమయ ఎ ా ల న త ో నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం రీసర్వే-2026 ను నిర్వహించాలన్నారు గ్రౌండ్ ట్రూత్కింగ్ చేస్తున్నప్పుడు గ్రామ సర్వేయర్ సర్వే బృందంతో పాటు వీఆర్వో లు హాజరు కావాలన్నారు.
గ్రామ సర్వేయర్లు వీఆర్వో లకు రీసర్వే తప్ప మరే ఇతర పని అప్పగించ కూడదన్నారు. కార్య కలాపాలను సకాలంలో పూర్తి చేయడానికి రెవెన్యూ ఇబ్బందితో తరచుగా సమీక్షించాలన్నారు. కరెక్షన్ మాడ్యూల్స్ ద్వారా ఆధా ర్ మిస్ మ్యాచింగ్ అడ్రస్సు ఫోన్ నెంబరు, జెండర్, వ్యక్తిగత వివరాలు వంటి ఏడు రకాల కరెక్షన్స్ పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించాల న్నారు. ప్రస్తుతం వ్యక్తిగత ఖాతాల డౌన్లోడ్ కు అధిక సమయం పడుతున్న నేపథ్యంలో ఆ సమయాన్ని ఉన్నతాధికారులు తగ్గిస్తారని లేదా బల్క్ డౌన్లో డ్కు ఆస్కారం కల్పిస్తారని ఆయన సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు దేవరకొండ అఖిల, పి శ్రీకర్, సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### 77వ గణతంత్ర దినోత్సవమైన

# పటిష్టమైన విస్తృత ఏర్పాటు చేయాలి

### - డిఆర్ఓ వెంకట్రావు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన, విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన.. సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ఈ నెల 26, సోమవారం ఉదయం 9.గం.లకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవ జిల్లా కలెక్టర్ వారు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందోబస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చే ప ట్ట వ ల ని న బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పోలీస్, ఏపీఎస్పీ బెటాలియన్, ఎన్.సీ.సీ క్యాడెడ్స్ కవాతు నిర్వహణ, బారికేడింగ్ వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా కవరేజ్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులను కాకినాడ ఆర్డీవో పర్యవేక్షణ చేయాలన్నారు. వివిధ శాఖల శకటాల ఏర్పాటును జడ్పీ సీఈఓ, పోలీస్ పేరేడ్ మైదానం లోని పారిశుద్ధ్య కార్యక్రమాలు, తగిన తాగునీరు ఏర్పాట్లను కాకినాడ మున్సిపాల్ కమిషనర్ పరిరక్షించాలని ఆయన సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు, ఏపీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.పద్మారావు, ఎన్.సీ.సీ అధికారి మణిదీప్ సింగ్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ, సమాచారం పౌర సంబంధాల శాఖ ఇంచార్జి డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు, ఏఈఐఈ సీ.బాబురావు ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక భరోసా

### - సీఐ, ఎస్సై చేతుల మీదుగా పంపిణీ

**ఎటపాక( మనసులో మాట),జనవరి 20:** సామాజిక సేవలో నిరంతరం ముందుండే వసుధ ఫౌండేషన్ (హైదరాబాద్) మరోసారి తన ఉదారతను చాటుకుంది. ప్రమాదాలు, ప్రాణాంతక వ్యాధులతో ఆర్థికంగా కుంగిపోయిన రెండు కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలో కష్టాల్లో ఉన్న ఇద్దరు బాధితులకు వసుధ ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండాకు చెందిన బాధవత్ నరేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం గడవడమే భారంగా మారింది. అలాగే లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లాల వెంకన్న క్యాన్సర్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ ఉన్నాడు. ఈ విషయాన్ని శ్రీనివాస్ రాజు వసుధ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన వసుధ ఫౌండేషన్ యాజమాన్యం ఒక్కో బాధిత కుటుంబానికి 10వేల చొప్పున 20 వేలు ఆర్థిక సాయాన్ని రెండు కుటుంబాలకు మంజూరు చేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. కన్నపరాజు,ఎస్ఐ జీ.అప్పలరాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం అభినందనీయమని,వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సకాలంలో స్పందించి తమను ఆదుకున్న వసుధ ఫౌండేషన్ ప్రతినిధులకు బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు భద్రతే ధ్యేయం

### అప్రోచ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటురోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 20:** రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జాతీయ రహదారిపై హైవే మొబైల్ సిబ్బందితో కలిసి పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ అప్రోచ్ రోడ్ల వద్ద క్షేత్రస్థాయిలో తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న వై-జంక్షన్, రాపర్తి రోడ్, భోగాపురం మరియు తాటిపర్తి రోడ్ల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. 'విజిబుల్ పోలీసింగ్' ద్వారా వాహనదారులను అప్రమత్తం చేస్తున్నామని, జంక్షన్ల వద్ద వాహనాలు అతివేగంతో రాకుండా ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. తనిఖీల సమయంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు అవసరమని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతను మెరుగుపరచడం, రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని సీఐ పేర్కొన్నారు.

### ఘనంగా వాసవి అమ్మవారి

# ఆత్మార్పణ దినోత్సవం

- విశేష అలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు
- పట్టువస్త్రాలు సమర్పించిన జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల
- అమ్మవారికి వాసవి కపుల్స్ క్లబ్ పట్టు వస్త్రాలు సమర్పణ
- మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పట్టు వస్త్రాలు సమర్పణ



**పిఠాపురం (మనసులోమాట) జనవరి 20:** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కోటగుమ్మం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం విశేష అభిషేకములు అర్చనలు అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం పండుగగా జరుపుకోవాలని సూచించడంతో స్థానిక పిఠాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పట్టు వస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి పిఠాపురం పరిసర గ్రామాల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులంతా వాసవి అమ్మవారిని దర్శించి పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం లో భాగంగా హోమం నిర్వహించారు. అలాగే పిఠాపురం వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు పూజా సామాగ్రి అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు పువ్వులు పండ్లు సమర్పించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వారికి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులు దెంగేటి సత్యనారాయణమూర్తి, వాసవి ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జాతీయ పురస్కారానికి అర్హత సాధించిన వీధి దుర్గారావు

**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 20..**సాహిత్యం మరియు సాంస్కృతిక తపనలో సృజనాత్మక ప్రతిభను కనబరిచిన హిందీ పండిట్ వీధి దుర్గారావు జాతీయ ప్రతిభ పురస్కారానికి అర్హత సాధించడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. అయినవిల్లి మండలం ముక్తేశ్వరం హై స్కూల్ లో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వీధి దుర్గారావు సాహిత్యం సాంస్కృతిక సృజనాత్మకత పై ఆయనకు మక్కువ ఉంది. ఈ నేపథ్యంలో శ్రీ శ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమిక్ బుక్ ఆఫ్ రికార్డ్ గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ సాంబార్ అఫ్ కామర్స్ ఆడిటోరియంలో జరిగే ప్రాచీన కవుల వారసులచే నిర్వహించే సాహితీ సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవానికి ఆయనకు పిలుపువచ్చినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో పాఠశాల హెచ్ఎం నిమ్మకాయల గణేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది దుర్గారావు ను అభినందించారు.

## వెదురుపాక విజయదుర్గా పీఠంలో గాడ్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యేలు వేగుళ్ళ, నల్లమిల్లి



**అనపర్తి, (మనసులో మాట) జనవరి20:** రాయవరం మండలం వెదురుపాక గ్రామంలోని విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) 90వ జన్మదిన వేడుకల్లో సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ గాడ్ కు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి చంటిరెడ్డి, వడ్డాది చినకృష్ణంరాజు (పండు), సత్తి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి నాగేశ్వరరెడ్డి, కఠారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మంత్రి కారుమూరి



**తణుకు జనవరి 20 (మనసులో మాట)..** తణుకు పట్టణంలోని మమత టీ కార్నర్ షాప్ నందు దురదృష్టవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో 6 మంది గాయపడటం చాలా బాధాకరం. సుధా హాస్పటల్ నందు చికత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి అనంతరం వైద్యులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ మరియు మాజీ మంత్రి డా:కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకూడా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు మారిశెట్టి శేషగిరి , రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వెలగల సాయిబాబా రెడ్డి , రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి సీతారాం , జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు జల్లూరి జగదీష్ , నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు జగన్ , పట్టణ వైస్ ప్రెసిడెంట్ యారబాటి రామకృష్ణ , పైబోయిన యేసు , సత్యనారాయణ , పైడి సాయి సూర్య పాల్గొన్నారు.

# 2026లో పెళ్లిళ్లకు అద్భుతమైన ముహూర్తాలు ఇవే..!!



**కాకినాడ (మనసులో మాట) జనవరి 20..** కొత్త సంవత్సరం వచ్చింది. పెళ్లి కానివారంతా పెళ్లి ప్రయత్నాలు మొదలుపెడతారు. ఇంట్లో పెద్దలు కూడా పెళ్లీడు వచ్చిన పిల్లలకు సంబంధాలు చూడటం మొదలుపెడతారు. మరి కొందరు కొంత ముందుగా నిశ్చితార్థాలు పెట్టుకున్నవారుంటారు. వారంతా కొంత సమయం తీసుకొని పెళ్లి చేసుకుందామనుకుంటారు. అందుకు తగినట్లుగా 2026 సంవత్సరం మొత్తం మంచి పెళ్లి ముహూర్తాలు ఎన్ని ఉన్నాయి? అనే వివరాలను తెలుసుకుందాం. జ్యోతిష్యం ప్రకారం గురువు, శుక్రుడు ముహూర్తాలకు కారకులు. ఈ రెండు సూర్యుడితో కలుస్తుండటం తో మౌఢ్యమి అవుతుంది. జనవరిలో ముహూర్తాలు లేవు. ఫిబ్రవరి 14 తర్వాతే ముహూర్తాలు ప్రారంభమవుతాయి. అదే నెల 19 నుంచి మంచి ముహూర్తాలున్నాయి. సాధారణంగా మూఢమి ఉందని చాలామంది ఎటువంటి పనులు 14వ తేదీ వరకు తలపెట్టారు. వివాహ ముహూర్తాలు కూడా ఇంతే.

ఫిబ్రవరి నెలలో 19, 20, 21, 22, 24, 25, 26 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

మార్చి నెలలో 4, 5, 6, 7, 8, 11, 12, 13, 14, 20, 21, 25, 29 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

ఏప్రిల్ నెలలో 1, 2, 3, 4, 5, 6, 7, 8,10, 11, 12, 26, 28, 29, 30 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

మే నెలలో 1, 3, 5, 6, 7, 8,9, 10, 12, 13 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

అధిక జ్యేష్ఠ మాసం కారణంగా మే 18 నుంచి జూన్ 11 వరకు ముహూర్తాలు లేవు.

జూన్ 19, 20, 21, 24, 25, 27, 28 తేదీల్లో ముహూర్తాలున్నాయి.

జూలై 1, 2, 3, 4, 5, 8, 9 తేదీన వివాహా ముహూర్తాలున్నాయి.

ఆగష్టు నెలలో 16, 18, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

సెప్టెంబర్ నెలలో 1, 3, 4, 5 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

అక్టోబర్ నెలలో 11, 14, 29, 30 మంచి ముహూర్తాలున్నాయి.

నవంబర్ కార్తీక మాసంలో 11, 13, 14, 18, 19, 20, 21, 22, 24, 25, 26 తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయి.

డిసెంబర్ 2, 3, 10, 12, 13, 15, 16, 17, 18, 19, 22, 23, 27, 29, 31 తేదీల్లో వివాహా శుభ ముహూర్తాలు న్నాయని పండితులు తెలియజేస్తున్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత సాధ్యం

### ఆలయ నిర్మాణానికి రూ.50,000 విరాళం అందించిన డిఎన్ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర



**కాజులూరు (మనసులో మాట) జనవరి 20..** ఆధ్యాత్మిక ఆలోచనలతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని డిఎన్ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర అన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆలయాలు సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఆధ్యాత్మికత ఎంతో అవసరమని తెలిపారు. మండల కేంద్రమైన కాజులూరు సెంటర్లో శ్రీకృష్ణుని ఆలయ పునర్నిర్మాణం లో భాగంగా ఆలయ నిర్మాణానికి ఆయన రూ.50,000 విరాళంగా అందజేశారు. భక్తి, సేవ, దానధర్మాల ద్వారా వ్యక్తి తన అంతరంగిక శాంతిని పొందగలడని డాక్టర్ నాగేంద్ర వెల్లడించారు. ఆలయాల నిర్మాణం ద్వారా సామాజిక ఐక్యత పెంపొందుతుందని, యువతకు సన్మార్గాన్ని చూపే వేదికలుగా ఇవి ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. డాక్టర్ నాగేంద్ర అందించిన విరాళం స్థానికుల ప్రశంసలను పొందింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇతరులను కూడా సామాజిక, ఆధ్యాత్మిక సేవల వైపు ఆకర్షిస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శివశక్తి మినీ గూడ్స్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పీలా మహేష్



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 20..** స్థానిక గోకవరం రోడ్డులోని జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో జగ్గంపేట శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పీలా మహేష్ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా మండపాక వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా మందపాక సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారందరినీ సభ్యులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పీల మహేష్ మాట్లాడుతూ జగ్గంపేటలో శివశక్తి మినీ వాన్స్ అసోసియేషన్ ఏర్పడి 30 సంవత్సరాలు అవుతుందని ఇందులో 60 మంది సభ్యులు ఉన్నారని వీరికి ఏ అవసరం వచ్చిన ఈ యూనియన్ ముందుంటుందని అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు సహాయ సహకారాలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి మినీ వ్యాన్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## తణుకులో గ్యాస్ ప్రమాద భాధితులను పరామర్శించిన సీపీఐ నాయకులు



**తణుకు,జనవరి 20( మనసులో మాట)..** తణుకు మమత టీ కార్నర్ నందు గ్యాస్ ప్రమాద ఘటనలో గాయాలు పాలై తణుకు సుధా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధిత మున్సిపల్ వర్కర్స్ ను బాధితులను సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు,సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి పరామర్శించారు. ఈసందర్భంగా భీమారావు, నాగరాజు, పుష్పకుమారి మాట్లాడుతూ ప్రమాదఘటనపై విచారణ జరిపించాలని,గ్యాస్ ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యసహాయం అందించాలని, తగిన రీతిలో నష్ట పరిహారమందించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని భవిష్యత్ లో ఇటువంటి ప్రమాదాలకు తావులేని విధంగా భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన విదేశీ నిపుణుల బృందం



**ఏలూరు /పోలవరం, జనవరి, 20(మనసులో మాట)..** పోలవరం ప్రాజెక్ట్ లో విదేశీ నిపుణుల బృందం రెండో రోజు పర్యటించింది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 1 లో మట్టి పటిష్టత ఎలా ఉందొ పరిశీలించారు. ఇప్పటికి మట్టిని గట్టి పరిచిన ప్రాంతంలో కొంత మేర తవ్వి అక్కడ గట్టి దనం ఎలా ఉందొ లోపలకు దిగి పరిశీలించారు. మరో చోట బంక మట్టిని వేసి దానిని పటిష్ట పరిచే తీరును పరిశీలించారు. బంక మట్టి పరిచి రోలర్ తిప్పిన తరువాత ఎంత మేర గట్టి పడుతుందో చూసారు. అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తోలి రోజు ఫీల్డ్ లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్యాప్ 2 ఆకృతులపై చర్చించారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు. వారి వివరాలతో పాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని సందేహాలు తీర్చుకున్నారు.

## మురాల శెట్టి సునీల్ కుమార్ దాతృత్వం



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 20:** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు సహా సర్వం కోల్పోయిన ఖండవిల్లి కృష్ణ, సత్యవతి కుటుంబాన్ని గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ సహా పలువురు జనసేన నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ బాధితులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 2000/- ఆర్థిక సాయాన్ని చిత్రాడ నీటి సంఘం ప్రెసిడెంట్ బసవ నాగసత్తులు అందించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ నంద్యాల జాన్, గ్రామ సర్పంచ్ కొత్తలూరు సునీత, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ దేశి రెడ్డి సతీష్, బూత్, వార్డ్ కమిటీ ఇంచార్జిలు, ఇతర జనసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు, పిఠాపురం శాసనసభ్యులు కొణెదల పవన్ కళ్యాణ్ ఎప్పుడూ బాధితులకు అండగా ఉంటారని, వారికి భరోసా కల్పిస్తారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## సామర్లకోట ముత్యాలమ్మ గుడి ఇక దేవాలయ శాఖదే



**సామర్లకోట (మనసులో మాట) జనవరి 21;** సామర్లకోట కెనాల్ రహదారిలోని ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని ఎట్టకేలకు దేవాదాయ శాఖ అధీనంలోకి చేరింది. మంగళవారం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నేను స్పెక్టర్ వడ్డీ ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారిగా బిక్కిన వెంకటరాయ చౌదరి బాధ్యతలు చేపట్టారు. కాకినాడ కెనాల్ రహదారిలో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి పెద్ద ఎత్తున ఆదాయం లభిస్తున్నప్పటికీ అక్కడ మాత్రం ఏళ్ల తరబడి ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవడం విచిత్రం. కొన్ని కుటుంబాలు ముత్యాలమ్మ తల్లి ఆదాయాన్ని అనుభవిస్తున్నాయి. ఎట్టకేలకు దేవాదాయ శాఖ అధికారులు ఆలయ బాధ్యతలు చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ముత్యాలమ్మ తల్లి తాడి వద్ద ప్రతినిత్యం కెనాల్ రహదారిలో వెళ్లే ప్రజలు ప్రయాణికులు, భక్తులు అమ్మవారికి , నగదు, చీరలు, వెండి బంగారు ఆభరణాలను కూడా అందిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇప్పటికైనా ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ అధికారులు కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**తాళ్లరేవు (మనసులో మాట) జనవరి 20:** పశువుల ఆరోగ్యం, ఉత్పాదకతను పెంచడంతోపాటు పశు వ్యాధుల నియంత్రణ కోసం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరి వైద్యురాలు డి. సుధ కోరారు. మండల కేంద్రమైన తాళ్లరేవు వెటర్నరి ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండలంలో ఈ నెల 19నుంచి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సుధ తెలిపారు. పశువులను ఉచితంగా పరీక్ష చేసి అవసరమైన వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. అలాగే పశువుల్లో నట్టల నివారణ, గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పశుపోషణకు సంబంధించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 44 పశువులకు డీవార్మింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఎస్ శుభశ్రీ. సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
బుధవారం 21 జనవరి 2026


# ఎం.ఐ. ఛాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో రికార్డు సృష్టించిన రిషి విద్యాలయ

**- పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)..** ఎం ఐ చాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో ధర్మవరం రిషి విద్యాలయ పాఠశాల రికార్డు సృష్టించిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రిషి విద్యాలయ ఎం.ఐ. ఛాంప్స్ ఇండియా నిర్వహించిన ఇంగ్లీష్, గణితం, సైన్స్ పోటీ పరీక్షల్లో రిషి విద్యాలయ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఘనవిజయం సాధించారు అని తెలిపారు.ఈ పరీక్షల్లో మా పాఠశాల నుంచి మొత్తం 224 మంది విద్యార్థులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు లెవల్2కు అర్హత సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఇంగ్లీష్ విభాగం లోఇంగ్లీష్ పరీక్షకు 71 మంది విద్యార్థులు హాజరుకాగా, 65 మంది విద్యార్థులు లెవల్2కు ఎంపికయ్యారు అని అన్నారు. వారిలో 12 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. గణితం విభాగంలో గణిత పరీక్షకు 93 మంది విద్యార్థులు పాల్గొనగా, 72 మంది విద్యార్థులు లెవల్2కు అర్హత సాధించారు అని తెలిపారు.అందులో 30 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం విశేషం అని తెలిపారు.సైన్స్ విభాగంలో సైన్స్ పరీక్షకు 93 మంది విద్యార్థులు హాజరుకాగా, 87 మంది విద్యార్థులు లెవల్2కు ఎంపికయ్యారు అని తెలిపారు.వారిలో 65 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించడం జరిగిందన్నారు.ఎం.ఐ. ఛాంప్స్ఇండియా చరిత్రలో,రెండు రాష్ట్రాల్లో ఒకే ఒక్క పాఠశాలగా ఈ స్థాయిలో అత్యధిక అర్హతలు మరియు టాప్ ర్యాంకులు సాధించిన ఘనత రిషి విద్యాలయానికి దక్కింది అని తెలిపారు.ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి, సీఏఓ రవీంద్ర, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, ఏఓ రంగారెడ్డి విద్యార్థులప్రతిభను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కష్టపడి చేసిన సాధన, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు. పాఠశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించింది అని తెలిపారు.



## జి ఎల్ ఎన్ స్వీట్స్ లడ్డు బాబు అండర్-12 అబ్బాయిలకు క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ స్పాన్సర్

ధర్మవరం జనవరి 20 (మనసులో మాట) ఆర్ డి టి స్పోర్ట్స్ సెంటర్ ధర్మవరంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న ఇద్దరు అబ్బాయిలకు క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ స్పాన్సర్ చేసిన జి ఎల్ ఎన్ స్వీట్స్ యజమాని లడ్డుబాబు ఇటీవల పూర్తయిన అండర్-12 మండల స్థాయి టోర్నమెంట్‌కు లడ్డూ బాబు ట్రోఫీలను కూడా అందించారు అని క్రికెట్ కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అండర్-12 టోర్నమెంట్ చివరి ఆటచూస్తున్నప్పుడు లడ్డూ బాబు ఆర్డీటీ ధర్మవరం జట్టు ఆటగాళ్ళు ఎం. రాజా, పి. లోహితాక్షల ప్రదర్శనలకు ముగ్ధుడై, వారికి క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తాను గతంలో హామీ ఇచ్చినట్లుగా, ధర్మవరంలోని ఆర్‌డిటి స్పోర్ట్స్ సెంటర్‌లో ఎం రాజా , పి. లోహితాక్ష ఇద్దరికీ క్రికెట్ బ్యాటింగ్ గ్లోవ్స్‌ను బహుకరించడం జరిగిందన్నారు. లడ్డు బాబు ఆర్ డి టి సంస్థను అడిటి క్రీడలలో పిల్లల అభివృద్ధి పట్ల చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. పిల్లలకు సహాయం చేయడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు. అనంతరం కోచ్ రాజశేఖర్ కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే



పలమనేరు జనవరి 21( మనసులో మాట) : ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓపెన్ డే ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను డిగ్రీ కళాశాలకు ఆహ్వానించి వారి సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ... ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి కోర్సులను గురించి ఎన్ సి సి ట్రైనింగ్ గురించి వివిధ రకాల సదుపాయాలను గురించి ప్యానల్ బోర్డు ద్వారా విపులంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కళాశాలలో చదివినటువంటి గణేష్ సివిల్ సర్వీస్ కు అర్హత సాధించాడని ఎన్ సి సి విద్యార్థిని పావని విజయవాడలో జరగబోయే రిపబ్లిక్ డే క్యాంపుకు ఎన్నుకోబడిందని తెలిపారు. ఈ కళాశాలలో మంచి గ్రంథాలయం ప్రతిభావంతులైన అధ్యాపక బృందం ఉందని ఇలాంటి మంచి సదుపాయాలు ఉన్నటువంటి కళాశాలలో చేరి మంచి చదువును అభ్యసించి దేశానికి ఉపయోగపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్తో

# సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తాం..

**- డీఎస్పీ హేమంత్ కుమార్**



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)..** ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన కమిటీని డిఎస్పి కార్యాలయంలో ప్రకటించారు. ఈ కమిటీలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హరి శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్మాస్టర్, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు చలపతి, ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ గంగా భవాని, ప్రముఖ న్యాయవాదులు భాగ్యలక్ష్మి, సీనియర్ విశాలాంధ్ర రిపోర్టర్ రాఘవ లను ఈ కమిటీలో ఉంటారని తెలిపారు. అనంతరం వారితో సమావేశాన్ని నిర్వహించి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాల్సిన పలు అంశాలపై వారు కమిటీకి వివరించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా రాష్ట్రంలో ఎన్నో కేసులు పరిష్కారం అవుతున్నాయని, ఈ దిశలో మన ధర్మవరం డివిజన్లోని 10 పోలీస్ స్టేషన్లో కూడా మంచి మార్గదర్శనముతో ఉండాలని తెలిపారు. ధర్మవరం డివిజన్లో వన్ టౌన్ పోలీస్ స్టేషన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, బత్తలపల్లి పోలీస్ స్టేషన్, తాడిమర్రి పోలీస్ స్టేషన్, ముదిగుబ్బ పోలీస్ స్టేషన్, రామగిరి పోలీస్ స్టేషన్, కనగానపల్లి పోలీస్ స్టేషన్, చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్, పట్నం పోలీస్ స్టేషన్ ఈ కౌన్సిలింగ్ కమిటీకి వస్తాయని తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి ధర్మవరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబిన్ కు ధర్మవరం పట్టణ భారతీయ జనతా పార్టీ శుభాకాంక్షలు



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)..** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నవీన్ కు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ అధ్యక్షతన పట్టణ పార్టీ కార్యాలయం దగ్గర బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం భాస్కర్ నాయక్ మాట్లాడుతూ భాజపా లో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షులు కాగలరని, ఇందుకు నితిన్ నబిన్ ఉదాహరణ అని, 45 ఏళ్లకే అధ్యక్షుడు అవటం చాలా గర్వించదగ్గ విషయం అని, ఉమ్మడి బీహార్ నుంచి పార్టీ అధ్యక్షులు అయిన మొదటి వ్యక్తి వీరేనని,ఈ పదవి పొందటానికి ఆయన కృషి, పట్టుదల ఎంతైనా ఉందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అనిల్ గౌడ్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ షేక్షవలి,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ గౌడ్, మధుబాబు, మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి నబి రసూల్, జిల్లా మహిళమోర్చా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, జిల్లా మహిళమోర్చా కార్యదర్శి శారదమ్మ, మైనారిటీ మోర్చా కార్యదర్శి అక్బర్, సుహైల్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు మహేష్ ప్రజాపతి, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షేక్షవలి మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోతుకుంటలో చర్చి ధ్వంసం

**- మతం ముసుగులో రాజ్యాంగ విలువలపై దాడి : బీఎస్పీ**

**- "పాస్టర్ జాన్ డానియల్, మేరీ పాస్టర్స్‌తో కలసి చర్చి ధ్వంసానికి ఖండన"**



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)..** మండలం పోతుకుంట గ్రామంలో ఉన్న బిర్సేబా ఆరాధన మందిరాన్ని గుర్తుతెలియని దుండగులు మతం ముసుగులో ధ్వంసం చేసిన ఘటనను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, వ్యక్తి భద్రత, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘోర దాడిగా బీఎస్పీ ధర్మవరం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ పేర్కొన్నారు.చర్చి ధ్వంసం ఘటన అనంతరం బీఎస్పీ నాయకులు పోతుకుంట గ్రామానికి చేరుకొని చర్చిని సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అనంతరం చర్చి ప్రాంగణంలో క్రైస్తవ పాస్టర్లు, ప్రజాసంఘ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, మతం ముసుగులో జరుగుతున్న ఇలాంటి దాడులను ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏమాత్రం సహించకూడదని, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన దోషులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే చర్చికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం పూర్తిగా పూరించాలని, స్థానిక ఎమ్మెల్యే శ్రీ సత్య కుమార్ యాదవ్ ఈ అంశంపై తక్షణమే స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎఫ్ అధ్యక్షుడు అభినయ్ దర్శన్, పాస్టర్ జాన్ డానియల్, మేరీ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఈ చర్చిని శాంతియుతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చర్చికి తొలి వ్యవస్థాపకుడు స్వర్గీయ రాబర్ట్ కెనడీ అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కేశగాళ్ల శీనా, ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు షేక్ మోసెస్, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సొలొమోను, ట్రెజరర్ గ్రేసయ్య, రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఈటెల స్వామిదాసు, సీపీఎఫ్ అధ్యక్షుడు అభినయ్ దర్శన్, ఐప్రాఫ్సా, బీఎస్పీ నాయకులు సాకే హరి, రామాంజనేయులు, బోర్డు సభ్యుడు థామస్ రెడ్డి, కోలా ప్రసాద్, జిల్లా పాస్టర్ డి. జాన్ డానియల్, మేరీ (డి. రాబర్ట్ కెనడీ భార్య), వారి కుమారులు ఎఫ్రోన్, సిమ్యోన్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళలు మన సంస్కృతికి ప్రాణంలాంటివి

**- కళలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి - పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ రెడ్డి**



పలమనేరు జనవరి 21 ( మనసులో మాట): జానపద కళలు కేవలం వినోద సాధనాలు కాదని అవి మన సంస్కృతికి ప్రాణంలాంటివని పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా పెద్దపంజాణి మండలము సుద్దగుండ్లపల్లి గ్రామానికి చెందిన మహిళలు పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం గొబ్బెమ్మ పాటలను పాడి అలరించారు. ఈ సందర్భంగా వారు పాడిన జానపద పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించి బహుమతి అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ... మన సంస్కృతి, సాంప్రదాయాలు సమాజానికి మూలస్తంభాల వంటివన్నారు. తరతరాలుగా మనకు వారసత్వంగా వచ్చిన జీవన విధానం ఆచారాలు, పండుగలు, కళలుఇవన్నీ కలిసి మన సంస్కృతిని నిర్మిస్తాయని ఈ సంస్కృతిలో జానపద కళలు ముఖ్యమైన భాగమని అన్నారు. గ్రామీణ ప్రజల జీవనశైలి భావోద్వేగాలు కష్టసుఖాలు జానపద కళల ద్వారా వ్యక్తమవుతాయని కాబట్టి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ జానపద కళలను ప్రోత్సహించడం అత్యంత అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి రేణుకా రెడ్డితో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు నివారించడానికే

**పలమనేరు జనవరి 21 ( మనసులో మాట)..** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మహాసముద్రం టోల్‌ప్లాజా 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 సందర్భంగా చిత్తూరు జిల్లా కె.జి. సత్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రాథమిక రోడ్డు భద్రతా నియమాలు, రహదారి దాటే సురక్షిత పద్ధతులు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించి, భవిష్యత్తులో సురక్షిత రహదారి ప్రవర్తనను అలవర్చే లక్ష్యంతో నిర్వహించబడిందన్నారు.

ఈ కార్యక్రమంలోసేఫ్టీ మేనేజర్ రవికుమార్,రూట్ మేనేజర్ గిరి బాబు,రూట్ ఆఫీసర్ పృథ్వి, తదితరులుపాల్గొన్నారు.

## సచివాలయ హెల్త్ కార్యదర్శి అకాల మరణం

# అత్యంత విషాదకరం

**ఏపీ విలేజ్ అండ్ వార్డు సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా**



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)** వైయస్సార్ జిల్లా కడపలోని గన్నవరం సచివాలయంలో విధులు కొనసాగిస్తున్న హెల్త్ సెక్రటరీ విజయకుమారి (42) అకాల మరణం అత్యంత విషాదకరమని ఏపీ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పులిబండ్ల నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంతకాలములో ఎండుటాకులు రాలినట్లు యువ ఉద్యోగులైన స్వర్ణ ఉద్యోగులు మృత్యువాత పడుతుండడం విషాదకరమని తెలిపారు. స్వర్ణ గ్రామ, వాడు ఉద్యోగులపై అతిగా పెరిగిన పరివారం, ఒత్తిడి, టార్గెట్ ప్రెజర్ వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పని భారం తగ్గించేరా తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్వర్ణ ఉద్యోగుల మరణాలపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తమ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ రూల్స్ అండ్ ప్రమోషన్ల విధానాలకు ఏర్పాటుచేసిన మంత్రుల ఉప కమిటీ ఈ అంశాలతో పాటు మరణాలపై కూడా దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మరణించిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, వాడు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానవతా విలువలు పెంపొందించేలా ప్రతి ఒక్కరి

# కృషి ఎంతో అవసరం

**- మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి.**



**ధర్మవరం జనవరి 20 (మనసులో మాట)..** మానవతా విలువలు పెంపొందించేలా ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరము సమాజానికి అని మానవతా సంస్థ చైర్మన్ నారాయణమూర్తి, అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ చెన్నకేశవ పురంలో అతి పేదరాలైన కుటుంబానికి తల్లి చనిపోవడంతో, శిశువుకు గత ఐదు నెలలుగా లాక్టోజిన్ పాల పౌడర్ ను విరాళాలుగా సేకరించి అందజేయడం జరుగుతోందని వారు తెలిపారు. మానవతా సంస్థ వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని, దాతల సహాయ సహకారాలతోనే తాము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రవికుమార్, రాజశేఖర్, ఆశా కార్యకర్తలు రజియా సుల్తాన్ ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 21 జనవరి 2026


# భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొన్న కంటెయినర్**

**● ప్రమాదంలో నలుగురు దుర్మరణం**

**నిర్మల్, జనవరి 20:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు- కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజ రాం పటేల్, రాజన్న, వికాస్‌గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కారు అదుపుతప్పి కంటైనర్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



# యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు



- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి
- మంత్రి తుమ్మల ఆదేశం

**హైదరాబాద్,జనవరి 20:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్‌ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందిం చిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మిన్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్ లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలనికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు. అధికశాతం కచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ఎ÷-లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా కూరగాయల సాగును ప్రోత్సహించాలని, కూరగాయల సాగులో విజయవంతం అయిన రైతులను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఇతర రైతులతో మాట్లాడించాలి. గ్రామాలలోనే కాకుండా పట్టణాలలో కూడా అందుబాటులో ఉన్న స్థలాలలో మరియు టెర్రస్ ల మీద కూరగాయలు పండించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ల్గ÷తులకోసం డిపార్ట్ మెంట్లలో గాని, యూనివర్సిటీలలో గాని మరియు కార్పోరేషన్లలో గాని ఏర్పాటు చేసే ప్రతి కమిటీలలో అధికారులతో పాటు రైతుల ప్రాతినిధ్యం వహించేలా కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా కమటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉన్న్లైతే రైతుల అవకాశాలు, అవసరాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవచ్చని అన్నారు. రైతు వేదికల దగ్గర సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. డిపార్ట్ మెంట్లకు సంబంధించి ఉన్న ఖాళీ ప్రదేశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయి మిగిలిన కరెంట్ ను గ్రిడ్ కు అమ్ముకొవచ్చని అన్నారు.




దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం మొదటి రోజు బిజీ బిజీగా గడిపింది. మంగళవారం ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ చైర్మన్ అలోన్ స్టోపెల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ ఇన్నోవేషన్‌తో పాటు హెల్త్ టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఎరోస్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వామ్యం పంచుకోవడానికి అంగీకారం తెలిపింది. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యం

## దావోస్‌లో బడా కంపెనీలతో సీఎం చర్చలు

- తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి
- భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి యూఏఈ తోడ్పాటు
- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ
- దావోస్‌లో తెలంగాణ బృందం బిజీ

**హైదరాబాద్, జనవరి 20:** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈ ఎఫ్-2026) సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం తొలిరోజే సత్తా చాటింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యట న చేస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలు, వివిధ దేశాల మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తూ తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరిస్తున్నారు. 'తెలంగాణ రైజింగ్' నినాదంతో సాగుతున్న ఈ పర్యటనలో మొదటి రోజే పలు కీలక ఒప్పందాలకు పునాది పడింది. గూగుల్, యూనిలీవర్, ఫిలిప్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో పాటు యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ టెక్, స్కిల్ డెవలప్‌మెంట్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కీలక రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక సహకారం అందించేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. సీఎం వెంట మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలువురు అధికారులతో కూడిన బృందం బిజీబిజీగా గడిపింది.

### ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీతో కీలక భేటీ

సీఎం రేవంత్ రెడ్డి ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ చైర్మన్ అలోన్ స్టోపెల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పుల రంగాల్లో ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారం అందించడంపై చర్చించారు. ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌టెక్, హెల్త్ టెక్, సైబ ర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ప్రకటించింది. త్వరలో ఇజ్రాయెల్ స్టార్టప్‌లతో కలిసి తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది.

### ఫ్యూచర్ సిటీకి యూఏఈ బాసట

హైదరాబాద్ శివార్లలో తలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం తమ సహకారం అందిస్తుందని ఆ దేశ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టులో ఏఐ, విద్య, ఆరోగ్యం వంటి జోన్ల ఏర్పాటుపై సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఇరు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

### స్కిల్ యూనివర్సిటీలో సౌదీ 'ఎక్స్‌పర్టైజ్' భాగస్వామ్యం

సౌదీ అరేబియాకు చెందిన పారిశ్రామిక సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో చేతులు కలిపేందుకు ఆసక్తి చూ పింది. ఆ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ సీఎంతో భే టీ అయ్యారు. ఏటా తమకు అవసరమైన 5 వేల మంది నిపుణులను స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఎంపిక చేసుకు నేందుకు, వారికి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. పెట్రో కెమికల్స్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో అవసరమైన శిక్షణను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది.

### ఏఐ, హెల్త్ టెక్‌లో ఫిలిప్స్ ఆసక్తి

ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్.. తెలంగాణలో ఏఐ ఆధారిత ఆరోగ్య సేవల విస్తరణకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో 'నాలెడ్జ్ హబ్' ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని, నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు ఇదే సరైన సమయమని మంత్రి శ్రీధర్ బాబు వారిని కోరారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీని ఫిలిప్స్ బృందం ప్రశంసించింది.

### గూగుల్ గ్లోబల్ ప్రెసిడెంట్‌తో చర్చలు

గూగుల్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగం, వాతావరణ మార్పుల వంటి అంశాల్లో తెలంగాణ ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందించేందుకు గూగుల్ అంగీకరించింది. కోర్ సిటీని కాలుష్య రహితంగా మార్చేందుకు, రైతుల సమస్యల పరిష్కారానికి గూగుల్ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నారు.

### హైదరాబాద్‌లో యూనిలీవర్ జీసీసీ?

కన్స్యూమర్ గూడ్స్ దిగ్గజం యూనిలీవర్ సంస్థ హైదరా బాద్‌లో తమ 'గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్' (జీసీసీ) ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. ఆ సంస్థ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్‌తో జరిగిన భేటీలో సీఎం రేవంత్ ఈ ప్రతిపాదన ఉంచారు. హైదరాబాద్ ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, పెప్సీకో వంటి సంస్థల జీసీసీలకు కేంద్రంగా ఉందని, యూనిలీవర్ రాకకు అన్ని రకాల అనుమతులు వేగంగా ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిపై సంస్థ సానుకూలంగా స్పందించింది.

# సినిమా టికెట్ రేట్ల పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

**హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి నోటీసులు**

**హైదరాబాద్, జనవరి 20:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యవహారంపై దాఖలైన పిటిషన్ పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్‌కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్-1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా మళ్లీ ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# మెట్రో ఫేజ్ 2 కోసం నిరంతర సంప్రదింపులు

**● కిషన్‌రెడ్డికి లేఖలో సీఎం విజ్ఞప్తి**

**హైదరాబాద్, జనవరి 20:** హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 ప్రాజెక్టు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి మంగళవారం సీఎం లేఖ రాశారు. కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో ఇటీవల జరిగిన సమావేశం నేపథ్యంలో, మెట్రో ఫేజ్2 కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన అన్ని ప్రక్రియలను ఇప్పటికే ప్రారం భించినట్లు సీఎం తన లేఖలో వివరించారు. జనవరి 15న కిషన్ రెడ్డి రాసిన లేఖను ప్రస్తావిస్తూ, మెట్రో ఫేజ్ 2 నిర్మాణానికి సంబంధించి కేంద్రం నుంచి ఇద్దరు అధి కారులు, రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారులు ఉండే సం యుక్త కమిటీ ఏర్పాటు విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఈ కమిటీలో రాష్ట్ర తరఫున అధికారుల నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఇప్పటికే కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 ప్రాజెక్టుకు త్వరితగతిన ఆమోదం లభించేలా తన పలుకుబడిని ఉపయోగించాలని కిషన్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కీలక ప్రాజెక్టును వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని లేఖలో స్పష్టం చేశారు.





# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

## చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు

## కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్

**కామారెడ్డి, జనవరి 20 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. తనకు ఓటేసి గెలిపించిన ప్రజల కష్ట సుఖలను గాలికి వదిలేసి కేవలం ఓట్ల కోసమే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పని చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ గొప్ప పార్టీ అని.. అలాంటి పార్టీలో ఉండటం అదృష్టమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్బంధలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.

# వేధింపుల కేసులు మీకు అలవాటు

## మీ హయాంలో నేనూ బాధితుడినే

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జనవరి 20:** బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతలపై అనేక వేధింపు కేసులు పెట్టిన విషయం మరిచనట్లు ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం హరీశ్‌రావు అవయవాలు దానం చేసినట్లు.. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా? లేదా.? నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలుంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుటానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని.. ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ.. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు? మీకు ఎవరైనా కోవర్టులు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.

# సింగరేణి అవినీతిలో వారిది సమాన వాటా

- దానిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకున్నవి
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సీబిఐ విచారణ చేయించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**న్యూఢిల్లీ, జనవరి 20 :** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.



# జాతీయగీతాలపనకు నిరాకరణ

## తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్

**చెన్నై, జనవరి 20:** తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరగా అందుకు నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్‌భవన్ వెల్లడించింది.

# నటుడు అక్షయ్ ఖన్నాకు తప్పిన ప్రమాదం

**ముంబై, జనవరి 20:** బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ వాహనానికి సోమవారం రాత్రి భారీ ప్రమాదం జరిగింది. అక్షయ్ కుమార్, ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా విదేశీ పర్యటన నుంచి తిరిగి వస్తుండగా కాన్వాయ్‌లోని ఒక ఎస్కార్ట్ వాహనాన్ని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతినగా, ఆటో డ్రైవర్‌తో పాటు ఒక ప్రయాణికుడికి గాయాలయ్యాయి. అక్షయ్, ట్వింకిల్ ప్రయాణిస్తున్న కారుకి స్వల్పంగా దెబ్బ తగిలినప్పటికీ.. వారిద్దరూ సురక్షితంగా ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం ముంబై జుహూ ప్రాంతంలో వేగంగా వచ్చిన ఒక మెర్సిడెస్ కారు ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఆ ఆటో అదుపు తప్పి రోడ్డుకు అవతలివైపు ప్రయాణిస్తున్న అక్షయ్ ఎస్కార్ట్ కారును ఢీకొట్టినట్లు సమాచారం.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



## మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం

## 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు ● రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి20 :** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, జనవరి 20:** కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృథా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

# పుల్లూరులో ముందస్తు మామిడి పూత

**రైతుల్లో చిగురిస్తున్న ఆశలు**

- 25 రోజుల ముందుగానే విరబూసిన వనాలు
- గత నాలుగైదు ఏళ్లలో ఇదే ప్రథమం
- పుల్లూరు రహదారి పక్కన కనువిందు
- దిగుబడి పెరుగుతుందని అన్నదాతల ఆనందం





**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామ పరిసరాల్లో మామిడి తోటలు ముందుగానే పూతతో విరబూస్తుండటం రైతుల్లో కొత్త ఆశలను నింపుతోంది. గత నాలుగైదు ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మామిడి చెట్లకు సుమారు 25 రోజుల ముందుగానే పూత రావడం విశేషం. ప్రతి మామిడి చెట్టు పూతతో నిండిపోవడంతో తోటలు చూడముచ్చటగా మారాయి. ముఖ్యంగా పుల్లూరు రహదారి పక్కన ఉన్న మామిడి చెట్లు నిండుగా విరబూసి ప్రయాణికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో దిగుబడులు మెరుగ్గా ఉంటాయన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, పురుగుల దాడుల వల్ల మామిడి దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే ఈ ఏడాది ముందస్తు పూత రావడం, చెట్లు కళకళలాడుతుండటంతో మంచి దిగుబడులు వస్తాయన్న నమ్మకంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం ఇలాగే సహకరిస్తే ఈ ఏడాది మామిడి పంట లాభదాయకంగా మారుతుందన్న ఆశ గ్రామంలో నెలకొంది.

# బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మరమ్మతులు చేపట్టాలి

- మున్సిపల్ కమిషనర్‌కు మాదిగ సంఘం వినతి
- ఊడిపోయిన ఆవిష్కరణ శిలాఫలకం
- అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన
- చౌరస్తాలో ప్రమాదాల నివారణకు చర్యలు అవసరం



**మనసులో మాట - సిద్దిపేట**

పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ (బీజేఆర్ చౌరస్తా) విగ్రహానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మాదిగ సంఘం కోరింది. ఈ మేరకు సంఘం సభ్యులు మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకుడు జువ్వన్న ప్రసాద్ మాట్లాడారు. విగ్రహానికి సంబంధించిన ఆవిష్కరణ శిలాఫలకం ఊడిపోయి చాలా రోజులు గడుస్తున్నా.. అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విగ్రహానికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. బీజేఆర్ చౌరస్తాలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ శాఖలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చౌరస్తా చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం సభ్యులు నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# వైశ్య భవనంలో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ వేడుకలు

*భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన*

- భక్తులకు అన్నప్రసాద వితరణ
- పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలోని వైశ్య భవనంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వైశ్య భవనం అధ్యక్షుడు అయిత బాల రాజేశం, కోశాధికారి గంప కృష్ణమూర్తి, సెక్రటరీ పోసేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# యుద్ధం కాదు.. శాంతి మార్గమే శరణ్యం

- వాసవీ మాత ఆత్మార్పణ సందేశం అదే
- లోక కళ్యాణం కోసమే అమ్మవారి త్యాగం
- ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం
- వైశ్య సంఘం నేతలు మల్యాల భాస్కర్, ఇరుకుల్ల రాజు



**మనసులో మాట - సిద్దిపేట**

యుద్ధం ద్వారా కాకుండా శాంతి మార్గం ద్వారానే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ ఉదంతం స్పష్టం చేస్తోందని నంగునూరు వైశ్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్యాల భాస్కర్, ఇరుకుల్ల రాజు పేర్కొన్నారు. మాఘ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నంగునూరులోని ఆర్య వైశ్య సంఘం కార్యాలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విష్ణువర్ధన రాజు కన్యకాపరమేశ్వరి మాతను వివాహం చేసుకునేందుకు దండయాత్రకు సిద్ధమయ్యాడని, ఆ సమయంలో ఆమె తండ్రి కుసుమ శెట్టి 102 గోత్రాల పెద్దలతో సమావేశమై యుద్ధ నివారణకు కృషి చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ యుద్ధ భయం నెలకొనడంతో, రక్తపాతాన్ని నివారించి లోక కళ్యాణం కోసం అమ్మవారు ఆత్మార్పణ చేసుకున్నారని వివరించారు. ఈ చారిత్రక ఘట్టం ప్రపంచమంతా యుద్ధ వాతావరణాన్ని వీడి, సోదరభావంతో శాంతియుతంగా జీవించాల్సిన ఆవశ్యకతను చాటిచెబుతోందని వారు తెలిపారు. ప్రజలంతా శాంతి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యం, మల్యాల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ట్రాన్స్‌జెండర్లకు 'మైత్రి చికిత్స'

- ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం
- 200 మందికి వైద్య పరీక్షల నిర్వహణ
- ఒక్కో విద్యార్థికి ఐదుగురు దత్తత
- వైద్య కళాశాల డాక్టర్ దేశం వెల్లడి



**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో 'మైత్రి చికిత్స' పేరిట ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ విమల థామస్, సూపరింటెండెంట్ సంగీత, డాక్టర్ సదానందం ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరమ్మ కాలనీలో ట్రాన్స్‌జెండర్లు నివసిస్తున్న ప్రాంతంలోనే ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి రక్త పరీక్షలు, లివర్ ఫంక్షన్ టెస్టులతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశం మాట్లాడుతూ సమాజంలో చిన్నచూపు చూస్తున్నారనే భావనతో, ఆత్మన్యూనతతో ట్రాన్స్‌జెండర్లు ఆసుపత్రులకు వచ్చి చికిత్స తీసుకునేందుకు వెనుకాడుతున్నారని తెలిపారు. అందుకే వారి కోసం ప్రత్యేకంగా వారి నివాసాల వద్దే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్య విద్యార్థి ఐదుగురు ట్రాన్స్‌జెండర్లను దత్తత తీసుకుని వారికి నిరంతర వైద్యం అందిస్తున్నారని వివరించారు. ట్రాన్స్‌జెండర్ సంఘం అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ సమాజంలో తాము ఎదుర్కొంటున్న వివక్ష మధ్య ఇలాంటి కార్యక్రమాలు తమపై విశ్వాసాన్ని పెంచుతాయని హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని 200 మందికి ఒకేసారి వైద్య పరీక్షలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డాక్టర్ దేశం, డాక్టర్ నిహారికలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలి

- సిద్దిపేటను ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం
- మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు
- మైనర్లకు బండి ఇస్తే తల్లిదండ్రులపై కేసులు
- రాజగోపాల్ పేట ఎస్సై వివేక్

**మనసులో మాట- సిద్దిపేట**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ పాల్గొని వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్సై సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలంతా సహకరించి సిద్దిపేట జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల స్వయంగా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అతివేగంతో వాహనాలు నడపడం, పరిమితికి మించి లోడుతో (ఓవర్‌లోడింగ్) ప్రయాణించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఎస్సై స్పష్టం చేశారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనదారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# బంగారుపల్లి శివారులో అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి

**మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల నుంచి రాక?**

**వృద్ధాప్యంతో మరణించిందా? పోస్టుమార్టం నివేదిక కోసం నిరీక్షణ**

**భయాందోళనలో జుక్కల్ ప్రజలు**



**జుక్కల్, జనవరి 20 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బంగారుపల్లి శివార్లలో చిరుతపులి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా సంచలనం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున స్థానికులు ఇచ్చిన సమాచారంతో అటవీ శాఖ అధికారులు, పశువైద్యాధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.దట్టమైన అడవి గానీ, అటవీ ప్రాంతం గానీ లేని ప్రదేశంలో చిరుత మరణించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అయితే మృతదేహం లభించిన ప్రాంతానికి సమీపంలో గుట్టలు ఉండటం గమనార్హం. ఘటనా స్థలం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులకు అత్యంత సమీపంలో ఉంది. దీంతో చిరుత పులి అవతలి రాష్ట్రాల అటవీ ప్రాంతాల నుంచి ఇక్కడికి వలస వచ్చి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మృతి చెందిన చిరుత వయస్సు కూడా ఎక్కువగా ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మరణానికి గల కచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే వెల్లడవుతాయని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు, ఊహించని ప్రాంతంలో చిరుత మృతదేహం కనిపించడంతో జుక్కల్ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

# ప్రజల అభివృద్ధే ధ్యేయం

**సొంత నిధులతో ఆలయం వద్ద బోరు**

**మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేస్తా**

**ఎర్రవల్లి, సింగారం ప్రజలకు అండగా ఉంటా**

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్**



**గజ్వేల్, జనవరి 20 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి పోచమ్మ ఆలయం వద్ద జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ తన సొంత నిధులతో మంగళవారం బోరు వేయించారు. బోరులో పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 7వ వార్డు పరిధిలో ఉన్న ఎర్రవల్లి, సింగారం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతానని తెలిపారు. ఆర్అండ్ఆర్ కాలనీ వాసుల కోరిక మేరకే పోచమ్మ దేవాలయం వద్ద బోరు వేయించానని, ప్రజల అభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు.రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. వచ్చే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేస్తానని, ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ నేత గంగారాం భౌతిక కాయానికి నివాళులు

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు పరామర్శ**

**పార్టీకి ఆయన సేవలు చిరస్మరణీయం**

**కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే**



**జుక్కల్, జనవరి 20 (మనసులో మాట):**

బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కల్లోల గంగారాం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు మంగళవారం వారి ఇంటికి వెళ్లి గంగారాం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గంగారాం మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీకి, ప్రజలకు గంగారాం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్- మనసులో మాట**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మెదక్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్ పి మహేందర్,డి ఆర్ ఓ భుజంగ రావు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



- 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ చీర
- సంఘ సభ్యులకేనన్న అపోహ వద్దు
- గజ్వేల్‌కు 3500 ఇందిరమ్మ ఇళ్లు
- కలెక్టర్ కే. హైమావతి వెల్లడి

**గజ్వేల్, జనవరి 20 (మనసులో మాట):**

గజ్వేల్ ఐఓసీలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ పట్టణంలోని మహిళలకు జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. బాధ్యతలు స్వీకరించాక ఐఓసీలో మహిళలను కలుసుకోవడం ఇది ఎన్నోసారని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో మహిళలకే ప్రథమ ప్రాధాన్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి మహిళ ఇందిరమ్మ చీర తీసుకునేందుకు అర్హులేనని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం పొదుపు సంఘాలలోని (గ్రూపుల్లోని) వారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని సూచించారు. వార్డుల వారీగా అధికారులే అర్హత గల ప్రతి మహిళకు చీరల పంపిణీ చేపడతారని, వార్డుల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, జిల్లా వ్యాప్తంగా 12,500 ఇళ్లు మంజూరయ్యాయని కలెక్టర్ వివరించారు. ఇందులో 90 శాతం ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని (గ్రౌండింగ్), 80 శాతం మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఆయా దశలకనుగుణంగా నిధులు జమ చేశామని తెలిపారు. అలాగే జిల్లాలో రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 390 కోట్లు జమ చేశామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు వినియోగం ఉన్న గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. గజ్వేల్ అర్బన్ పరిధిలోని స్వశక్తి సంఘాలకు కోటి 28 లక్షల వడ్డీ లేని రుణాలు అందజేశామన్నారు. సన్నబియ్యం కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియతో పాటు, పాత కార్డులలో సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్య, ఏఎంసీ చైర్మన్ నరేందర్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకిషన్, తహసీల్దార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ తప్పనిసరి

- కలెక్టర్ హైమావతి
- ప్రజ్ఞాపూర్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఆదేశం
- సిలబస్, చదువుపై విద్యార్థులతో ముఖాముఖి
- విద్యా బోధన, భోజనం విషయంలో రాజీ పడొద్దు

**గజ్వేల్, జనవరి 20 (మనసులో మాట):**

గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను, విద్యార్థుల కోసం వండిన బీరకాయ పప్పు, సాంబారును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ కామన్ డైట్ మెనూ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్.. ఉదయం అల్పాహారం ఏం తీసుకున్నారు, మధ్యాహ్న భోజనం బాగుంటుందా, సిలబస్ ఎంత వరకు పూర్తయింది, చదువు ఎలా సాగుతోందని అడిగి తెలుసుకున్నారు. ఉదయం రాగిజావ తాగుతున్నామని, పర్యవేక్షణ పెరిగినప్పటి నుంచి భోజనం నాణ్యత మెరుగైందని, సిలబస్ సగం కంటే ఎక్కువ పూర్తయిందని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, సమయం వృథా చేయకుండా బాగా చదవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి పలు



సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల చదువు, మధ్యాహ్న భోజనం విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

# పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన



**జుక్కల్, జనవరి 20 (మనసులో మాట)**

మద్నూర్ మండలంలోని పెద్ద తడగూర్, ఆవల్గావ్, కొడిచర, గ్రామాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు ఎంపీడీవో రాణి, ఎంపీవో వెంకట నరసయ్య ఏపీవో, పద్మ సందర్శించి ఆయా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వారు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రత్యేక అధికారి సూచించినట్లు తెలిసింది. అధికారుల పర్యటనలతో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అధికారులు ఆదేశాల మేరకు వాటిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని తెలిపారు. అధికారుల గ్రామాల సందర్శన పనులపై పరిశీలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింతగా ముందుకు సాగేలా కృషి చేస్తామని సర్పంచులు అధికారులతో మాట్లాడుతూ తెలిపారు.

# మామిడ్ల.. మంచి మెజారిటీతో గెలవాలి

- కేటీఆర్ ను కలిసిన మామిడ్ల ఆంజనేయులు
- ఆల్ ది బెస్ట్ చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- మెదక్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరాలి
- కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి



**మెదక్, జనవరి 20 (మనసులో మాట):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తెలంగాణ ఉద్యమ నేత మామిడ్ల ఆంజనేయులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మామిడ్ల ఆంజనేయులకు కేటీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో కలిసి జిల్లా నాయకులు కేటీఆర్ ను కలిశారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కేటీఆర్ సూచించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి మొదలైందని, బీఆర్ఎస్ పై విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. రెండేళ్లు గడుస్తున్నా హామీలు అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కేటీఆర్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# జూపిటర్ హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



**జూలపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

చదువుల తల్లి సరస్వతి అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా జూలపల్లిలోని జూపిటర్ హైస్కూల్ (భారతి క్షేత్రం)లో వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఉచిత అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఉచిత అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అందే కుమార్ మంగళవారం తెలిపారు. చిన్నారులకు విద్యాబుద్ధులు సిద్ధించాలని సామూహిక అక్షరాభ్యాసం, బీజాక్షర క్రతువులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని పూజిస్తూ, పసుపు రంగు దుస్తులు ధరించి, హోమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కొత్త పుస్తకాలు, పెన్నులు, సంగీత వాయిద్యాలను పూజించి విద్యాభ్యాసం ప్రారంభించడానికి ఇది అత్యంత శుభదినమని తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను పాఠశాలలో నమోదు చేసుకోవాలని సూచించారు.

- ఉచిత అక్షరాభ్యాసం, ప్రవేశాలు
- 22, 23 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు
- సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ అందే కుమార్

# ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

- బిబిరాజుపల్లెలో మందుల పంపిణీ
- పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు
- సర్పంచ్ తిరుపతి



**గొల్లపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బిబిరాజుపల్లెలో పశుసంవర్ధక శాఖ, పశు గణన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తిరుపతి ప్రారంభించారు. వెటర్నరీ డాక్టర్లు రవీందర్, అశోక్ పశువులకు గర్భకోశ చికిత్సలు చేసి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు పశు సంపదను పెంచుకోవడం కోసం పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఎదకు రాని పశువులకు తగిన మందులు వాడాలని తెలిపారు. పశు గణన అభివృద్ధి సంస్థ జిల్లా సూపర్ వైజర్ నరసయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయని తెలిపారు. పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రులచే కృత్రిమ గర్భధారణ చేయించుకుంటే మేలు జాతి రకపు దూడలు జన్మిస్తాయని వివరించారు. పుట్టిన దూడలకు 15 రోజుల నుంచి నట్టల నివారణ మందును తాగించడం వల్ల అవి ఆరోగ్యంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్యారాణి, వార్డు సభ్యులు, పశు వైద్య సిబ్బంది రాజశ్రీ, నిశాంత్, నరసయ్య, గోపాల మిత్రులు శ్రీకాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నావికాదళానికి ఎంపికైన నవీన్‌కు సన్మానం

**సర్పంచ్ పావని దస్తగిరి చేతులమీదుగా సత్కారం**



**గొల్లపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెందోలి గ్రామానికి చెందిన అంకతి నవీన్ భారత నావికాదళంలో ఉద్యోగం సాధించారు. ఇటీవల విడుదలైన నేవీ సీనియర్ సెకండరీ రిక్రూట్మెంట్ ఫలితాల్లో నవీన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల పావని దస్తగిరి, ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్ మంగళవారం నవీన్‌ను, ఆయన తల్లిదండ్రులు సమత, తిరుపతిని సంఘ భవనం ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో నవీన్ ఎన్ సీ సీలో చేరారు. నావికాదళానికి సంబంధించిన పరీక్షలకు సాధన చేసి, గత సంవత్సరం రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు పూర్తి చేసి ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతం, వార్డు సభ్యులు జక్కుల లక్ష్మీరాజ్యం, మామిడాల నాగరాజు, పల్లెల నారాయణ, యువకులు, పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న డిప్యూటీ తహసీల్దార్‌కు వీడ్కోలు

**అనిల్ కుమార్‌కు ఘన సన్మానం**

**జూలపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ (డిప్యూటీ ఎంఆర్ఓ) అనిల్ కుమార్ ఎలిగేడు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంఆర్ఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. అనిల్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా నాయకుడు మనుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అనిల్ కుమార్ బదిలీపై వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భవాని ప్రసాద్ మల్లికార్జున్, అబ్బాపూర్ వార్డు సభ్యుడు పబ్బాల శంకర్, చీమలపేట ఉప సర్పంచ్ తొంటి మధుకర్, అబ్బాపూర్ వార్డు సభ్యుడు బొడిగె లక్ష్మణ్, రెవెన్యూ జీపీఓలు శేఖర్, మానస రవీందర్ రావు, జూనియర్ అసిస్టెంట్ చందు, జీపీఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**గజగట్లపల్లి సర్పంచ్ నాగభూషణం**

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**గ్రామ సభలో సమస్యలపై చర్చ**

**ప్రజలకు అండగా ఉంటానని హామీ**



**చిన్నశంకరంపేట, జనవరి 20 (మనసులో మాట):**

చిన్నశంకరంపేట మండల పరిధిలోని గజగట్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ బండారి నాగభూషణం అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం దిశగా గ్రామస్తులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిధులను వినియోగించి గజగట్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెన్నంటి ఉండి బాసటగా నిలుస్తానని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిపై పలు అంశాలను గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడు మహేష్‌కు స్కూటీ అందజేత

**మంత్రి అడ్లూరి చొరవతో మంజూరు**

**ధర్మపురి క్యాంపు కార్యాలయంలో పంపిణీ**

**అగ్గిమల్ల గ్రామానికి చెందిన లబ్ధిదారుడు**



**గొల్లపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు మల్లెత్తుల మహేష్‌కు త్రిచక్ర వాహనం (స్కూటీ) అందజేశారు. ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దీనిని లబ్ధిదారుడికి అందించారు. వెంటనే స్పందించిన మంత్రి తనకు స్కూటీ కావాలని మహేష్ ఇటీవల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కోరారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి స్కూటీని మంజూరు చేయించారు. మంత్రి చొరవతో వాహనం అందడం పట్ల లబ్ధిదారుడు ఆనందం వ్యక్తం చేశారు.

# కనబడని సూచిక బోర్డు.. పొంచి ఉన్న ప్రమాదం

**రోడ్డుపై అడ్డంగా పైపులు, డబ్బాలు**

**పాఠశాల విద్యార్థులకు, వాహనదారులకు ముప్పు**

**అహ్మదీపూర్ ఎక్స్ రోడ్డులో దుస్థితి**

**చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**




**గజ్వేల్, జనవరి 20 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ ఎక్స్ రోడ్డు వద్ద గజ్వేల్ నుంచి సిద్దిపేట వెళ్లే మార్గంలో సూచిక బోర్డులు కనిపించడం లేదు. రోడ్డుకు ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా పైపులు, వాటర్ డబ్బాలు పెట్టడంతో వాహనదారులకు ముందున్న రోడ్డు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పక్కనే ప్రైవేట్ పాఠశాల ఉండడంతో అటుగా వెళ్లే విద్యార్థులకు కూడా ఈ ఆక్రమణలు ప్రమాదకరంగా మారాయి. అనుమతి లేకుండా రోడ్డుపైనే సామాగ్రి పెట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్ వెంటనే స్పందించి రోడ్డుపై అడ్డంగా పెట్టిన డబ్బాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దాడులు, కుట్రలను ప్రోత్సహిస్తున్న జగన్

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. వైసీపీ నాయకులు కుట్రలు, హత్యలకు పాల్పడుతున్నారు

- వైసీపీ హయాంలో బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారిమళ్లించారు
- రిజర్వేషన్లలో కోత పెట్టడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు నాడు దూరమయ్యారు
- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

### బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హతమార్చారు



**విజయవాడ ( మనసులో మాట):**

అధికారం కోల్పోయి, ఓటమిని జీర్ణించుకోలేక... కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక హత్యలకు, కుట్రలకు పాల్పడుతూ సమాజంలో అలజడులు సృష్టించి, ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తే కూటమి ప్రభుత్వం సహించదని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హతమార్చారని మండిపడ్డారు. విజయవాడ శివారు బీసీ భవన్ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయబ్రాంతుల్ని చేసేందుకు హత్యా రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు. అధికారం కోల్పోయాక ప్రజాగ్రహాన్ని జీర్ణించుకోలేక అలజడులు సృష్టించే కుట్రపన్నుతున్నారని వైసిపి నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు అమరావతిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. ప్రపంచంలో ఉన్న దిగ్గజ కంపెనీలన్నీ ఏపీ వైపు చేసేలా కృషి చేస్తుంటే, పనికిమాలిన డైలాగ్స్ రప్పా రప్పా అంటూ పిలుపునిచ్చి, దాడులకు, కుట్రలను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కుట్రతో, బడుగు, బలహీన వర్గాలపై వైసీపీ నేతలు దమనకాండకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ నేతలకు బీసీలంటే గిట్టదని , అంచలంచెలుగా ఎదిగి గుర్తింపు తెచ్చుకుంటున్న బీసీ నేతలను అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది తప్పు చేసిన వారిని ఎవరినీ వదలిపెట్టేదిలేదు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అండతో వైసీపీ నేతలు బీసీలపై దమనకాండకు పాల్పడ్డారు.. ఇప్పుడు కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో కోత పెట్టడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారిమళ్లించారు, ఆదరణ రద్దు చేశారు,బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసి ఇప్పుడు బీసీలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కుపిలి నాగ బాబు, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, బ్రహ్మశ్రీ ధనాలకోట శోభన్ బాబు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సుతారి రాఘవేంద్ర కర్నూల్ పట్టణ 37వ వార్డు ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు ఆరికట్ల గోవర్ధన శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్‌పేట్‌లో ఫ్లైఓవర్ లేదా అండర్ పాస్ నిర్మించండి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి జేఏసీ వినతి
- మసీదుబండ రైల్వే అండర్ పాస్ వద్ద నరకయాతన
- రెండు రోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా
- శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



**శేరిలింగంపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

హఫీజ్‌పేట్ డివిజన్‌లోని మసీదుబండ వెళ్లే రహదారిలో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం చుట్టుపక్కల ఉన్న సుమారు 15 కాలనీల అసోసియేషన్ల సభ్యులు జేఏసీగా ఏర్పడి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే తక్షణం ఒక ఫ్లైఓవర్ లేదా మరో అండర్ పాస్ నిర్మించాలని జేఏసీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుని సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే.. ఇది రైల్వే శాఖ (ఎస్సీఆర్) పరిధిలోని అంశమని, నిర్మాణానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ చర్యల కోసం రెండు రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని చెప్పారు. సంబంధిత అధికారులను అక్కడికే పిలిపించి తాత్కాలిక ఉపశమన మార్గాలను అన్వేషిస్తామన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయకనగర్ కాలనీ అధ్యక్షుడు కనికిరెడ్డి, శారదానగర్ అధ్యక్షుడు త్రినాథ్, కార్యదర్శి రంగారావు, ప్రకాష్ నగర్ నుంచి వెంకటరెడ్డి, వైశాలినగర్ నుంచి శాస్త్రి, శ్రీకాంత్, హాలీవుడ్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ, శిల్పా ఎన్ క్లేవ్, ఉషోదయ ఎన్ క్లేవ్ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం అందించాలి

- నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావు లేదు
- ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
- మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు




**మెదక్ -మనసులో మాట**

నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత సంఖ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యాచార, పోక్సో కేసుల్లో దర్యాప్తును మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులో దోషులను న్యాయస్థానం ముందు హాజరు పరచాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి, ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్టులను త్వరగా పొంది కేసులను ఫైనల్ చేయాలని సూచించారు. నెంబర్ పెండింగ్ కేసుల్లో సంబంధిత మెజిస్ట్రేట్‌లతో చర్చించి సీసీ నంబర్లు పొందాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, ప్రజల్లో భద్రతా భావం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు కార్యక్రమ ఉద్దేశ్యం చేరే విధంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలను రోడ్డు భద్రతపై చైతన్యవంతులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు జానా రెడ్డి, రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జిల్లా ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

**పెద్దపల్లి కోర్టులో క్రీడా పోటీల ప్రారంభం**

**గణతంత్ర దినోత్సవ వేడుకల సందడి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**



**పెద్దపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో క్రీడా పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ప్రారంభించారు. కోర్టు ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా, వ్యక్తుల్లో క్రమశిక్షణను కూడా పెంచుతాయని న్యాయమూర్తి తెలిపారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే వారికి ఇలాంటి పోటీలు ఉల్లాసాన్ని ఇస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వప్న రాణి, మంజుల, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీలో వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ పూజ

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు**



**శేరిలింగంపల్లి, జనవరి 20 (మనసులో మాట):**

హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ లలితాదేవి, శ్రీ వాసవి నగరేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఆత్మార్పణ పూజ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఐవీఎఫ్ గ్రేటర్ హైదరాబాద్, తెలంగాణ వాసవి ఐక్యవేదిక, శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ బల్లా పాల్గొన్నారు. శేరిలింగంపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు పబ్బ మల్లేష్ గుప్త, మోహనరావు గుప్త, లక్ష్మీనారాయణ గుప్త, సీత గుండయ్య గుప్త, రాముని లలిత గుప్త తదితరులు హాజరయ్యారు.



## జడేజా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకుంటున్నాడా?

భారత్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా ఉన్న రవీంద్ర జడేజా కెరీర్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్టు కనిపిస్తోంది. గత దశాబ్దం కాలంగా మూడు ఫార్మాట్‌లలో టీమ్ ఇండియాకు వెన్నెముకగా నిలిచిన ఈ సౌరాష్ట్రస్టార్ తాజాగా తన రిటైర్మెంట్‌పై చేసిన వ్యాఖ్య సంచలనంగా మారుతున్నాయి. ఇటివల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జడేజా ప్రదర్శనఆశించిన స్థాయిలో లేదు. ఆల్‌రౌండర్‌గా జట్టులో తన ప్రాధాన్యతను నిరూపించుకోవాల్సిన చోట ఆయన విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం, అలాగే బ్యాటింగ్‌లో మూడు ఇన్నింగ్స్‌లు ఆడి కనీసం 30 పరుగులు కూడా చేయలేకపోవడం అభిమానులను, విశ్లేషకులను విస్మయానికి గురి చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వీడియో విపరీతంగా వైరల్ అవుతుంది. అందులో రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాట్ రిషబ్ పంత్ ఒక కార్యక్రమంలో పాల్గొని సరదాగా ముచ్చటించారు. ఆ సమయంలో వారిద్దరినీ మీరు ఎప్పుడైనా సినిమాల్లో నటించాలని అనుకున్నారా అని ప్రశ్నించగా పంత్ సమాధానమిస్తూ.... నేను ఇంకా దాని గురించి ఆలోచించలేదు. నన్ను క్రికెట్ ఆడనివ్వండి, జడేజా భాయ్ గురించి నాకు తెలియదు. అని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి జడేజా స్పందిస్తూ నవ్వుతూనే ఒక బాంబు పేల్చారు. అంటే నా సమయం అయిపోయిందని పరోక్షంగా చెబుతున్నాడు అని జడేజా వ్యాఖ్యానించారు. పైకి ఇది నవ్వుతూ అన్న మాట అయినప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రస్థానం ముగింపు దశకు చేరుకుదని సంకేతాన్ని ఆయన ఇచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే 2024 టీ 20 ప్రపంచ కప్ తర్వాత జడేజా టీ 20 ఇంటర్నేషనల ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను ప్రస్తుతం ఆయన కేవలం టెస్టు, వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జడేజా తర్వాత వాషింగ్టన్ సుందర్ లేదా అక్షర్ పటేల్‌లలో ఒకరు వన్డేలలో అతని స్థానంలో రావచ్చు. అయితే, ఇద్దరు ఆటగాళ్లు చాలా కాలంగా భారతదేశం కోసం వన్డే క్రికెట్ ఆడుతున్నారు. అక్షర్ ఇప్పటివరకు 71 వన్డేలు, వాషింగ్టన్ 29 వన్డే మ్యాచ్‌లు ఆడారు.

### జడేజా కోహ్లిని చూసి నేర్చుకోవాలి: అశ్విన్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తరహాలో జడేజా తన ఆటను మెరుగుపర్చుకోవాలని సూచించాడు.ఆటలో కొత్త ప్రయోగాలు చేయాలని జడేజాకు తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, కానీ అతను తన బౌలింగ్ శైలిని మార్చుకోడని చెప్పాడు. కొన్నేళ్లుగా బ్యాటింగ్, బౌలింగ్‌లో నిలకడగా రాణిస్తుండటంతోనే జడేజా ఇలా మొండిగా తయారయ్యాడని తెలిపాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో జడేజా దారుణంగా విఫలమయ్యాడు. బ్యాటింగ్‌లో తీవ్రంగా నిరాశపర్చిన జడేజా బౌలింగ్‌లో ఒకే ఒక్క వికెట్ తీసాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతని వైఫల్యం టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేసింది. ఈ సిరీస్‌లో 2 1తో భారత్ ఘోర పరాజయం చవిచూసింది.ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా జడేజా గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'జడేజాకు తాను నమ్మే కొన్ని బలాలు ఉన్నాయి. అతను తన బలాలకు మించి ఏమి చేయడు. కాస్త నెమ్మదిగా.. భిన్నంగా బౌలింగ్ చేయాలని సూచించినా పట్టించుకోడు. ఎందుకంటే జడేజా తన బలాలను నమ్ముకొనే బౌలింగ్ చేస్తాడు.అతని బలాలే కొన్నిసార్లు బలహీనతలుగా మారుతున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లో అతనికి ఉన్న నైపుణ్యం అసాధారణం. కానీ కొత్త ప్రయోగాలు చేయడు. నెట్స్‌లో క్యారమ్ బాల్స్ వేస్తాడు, కానీ మ్యాచ్‌లో మాత్రం ప్రయత్నించడు. లెజెండ్ అయిన జడేజాకు కోల్పోయేదేమీ లేదు. కొంచెం ఫంకీగా ఆడితే చూడాలని ఉంది. అతను నిరూపించుకోవాల్సింది కూడా ఏం లేదు. ఎప్పటికీ జడేజా దిగ్గజమే.విరాట్ కోహ్లిలా జడేజా కూడా తన ఆటను మెరుగుపర్చుకోవాలి. కోహ్లి ప్రస్తుతం ఎలాంటి చింత లేకుండా ఆడుతున్నాడు. ఈ ప్రపంచానికి తానే రాజును అన్నట్లు ఆటను ఆస్వాదిస్తున్నాడు. అందుకే అతను ఇంత బాగా రాణిస్తున్నాడు.జడేజాకు ఇది సవాల్‌తో కూడిన సమయం. అక్షర్ పటేల్ అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్దంగా ఉన్నాడు. జడేజా వన్డేల్లో ఎన్నో గొప్ప ప్రదర్శనలు చేశాడు. కానీ ఇప్పుడు చర్చంతా అతని బ్యాటింగ్ చుట్టూనే తిరుగుతోంది. స్పిన్నర్లపై తక్కువ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడుతున్నారు. అయితే ఇప్పుడే ఎవరి భవిష్యత్తుపై తీర్పు ఇవ్వడం తొందరపాటు అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# తిలక్ వర్మ ప్లేస్‌లో ఆడేది ఎవరు?

**నేటినుండి విండీస్‌తో భారత్ తొలి టీ20 మ్యాచ్**

**జట్టులో కొన్ని కీలక మార్పులకు అవకాశం**

**జట్టులోకి రానున్న శ్రేయస్ అయ్యర్**



వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్‌లోని మొదటి మూడు మ్యాచ్‌లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్‌గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది. ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్‌గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్‌లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్‌పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్‌గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్‌ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.

# ఫ్యాన్స్‌ను నిరాశపరుస్తున్న గంభీర్ కోచింగ్



టాలెంటెడ్ ఆటగాళ్లు, ఎంతో అనుభవం ఉన్న సీనియర్లతో కళకళలాడే భారత జట్టుకు ఇప్పుడు కాలం కలిసి రావడం లేదు. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి టీమచవతీతీచండియా ఊహించని రీతిలో ఘోరమైన ఓటములను చవిచూస్తోంది. మొన్న ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్ చేతిలో 41 పరుగుల తేడాతో ఓడిపోవడమే దీనికి నిదర్శనం. విరాట్ కోహ్లి సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. గంభీర్ హయాంలో భారత్ ఎదుర్కొన్న ఆ 5 చేదు జ్ఞాపకాలు ఏంటి అనే వివరాల్లోకి వెళితే..టీమచవతీతీచండియా చరిత్రలోనే న్యూజిలాండ్ జట్టు మన దేశానికి వచ్చి వన్డే సిరీస్ గెలవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1988 నుంచి 2023 వరకు కివీస్ టీమ్ భారత్‌లో ఏడు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడితే ఏడింటిలోనూ ఓడిపోయింది. కానీ ఈసారి మాత్రం వారు 2–1తో సిరీస్‌ను కైవసం చేసుకుని గంభీర్ కోచింగ్‌లో భారత్‌కు మొదటి దారుణమైన పరాభవాన్ని మిగిల్చారు. అసలు ఇలాంటి రీతిలో సిరీస్ చేజారుతుందని ఎవరూ ఊహించలేదు. జట్టు మంచి ఫామ్‌లో ఉన్నట్లు అనిపిస్తున్నా ఫలితం మాత్రం దారుణంగా ఉంటోంది. నవంబర్ 2024లో న్యూజిలాండ్ జట్టు భారత్‌లో మూడు టెస్టుల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. కనీసం మూడు మ్యాచులు ఉన్న టెస్ట్ సిరీస్‌లో భారత్ తన సొంత గడ్డపై వైట్‌వాష్ అవ్వడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో భారత్ కేవలం 46 పరుగులకే ఆలౌట్ అవ్వడం కూడా గంభీర్ హయాంలోనే జరిగింది. టాప్ ప్లేయర్స్ అందరూ ఒకేసారి ఫామ్ కోల్పోవడం కూడా పెద్ద షాక్ అనే చెప్పాలి. బ్యాటింగ్ లైనప్‌లో క్లారిటీ లేకపోవడం ఈ పరాభవానికి ప్రధాన కారణమని కొందరు సీనియర్లు కామెంట్ చేశారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన రెండు ఎడిషన్లలోనూ భారత్ ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచింది. కానీ గంభీర్ కోచ్‌గా ఉన్నఈ సమయంలో 2027 డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దాదాపు దూరమైంది. న్యూజిలాండ్‌తో జరిగిన 3–0 ఓటమి, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం వల్ల భారత్ ఫైనల్ ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పుడు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 48.15 పాయింట్ పర్సెంటేజీతో ఆరో స్థానంలో ఉంది. ఇకపై భారత్ ఇంకా తొమ్మిది టెస్టులు (శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5) ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌ల్లో వరుస విజయాలు నమోదు చేస్తే 74.07 పర్సెంటేజీకి చేరుకుంటుంది. అప్పుడు ఫైనల్ చేరేందుకు అవకాశాలు ఉంటాయి. కానీ ఇది జరగడం అంత సులభం కాదు! అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో టీమచవతీతీచండియా నుంచి ఇలాంటి ప్రదర్శన ఫ్యాన్స్‌ను నిరాశపరిచింది. ఆగస్టు 2024లో శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 2–0తో కోల్పోయింది. గత 27 ఏళ్లలో శ్రీలంక చేతిలో భారత్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1997లో శ్రీలంక చేతిలో ఓడిపోయిన భారత్, ఆ తర్వాత వరుసగా 13 సిరీస్‌లలో ఓటమి లేకుండా దూసుకుపోయింది. కానీ గంభీర్ రాకతో ఆ రికార్డు బ్రేక్ అయ్యింది. శ్రీలంక ఇతర చిన్న జట్లతో ఓడిపోతున్న సమయంలో భారత్‌ను ఓడించడం పెద్ద షాక్ అనే చెప్పాలి. గడిచిన పదేళ్లలో భారత్ ఒక్కసారి కూడా ఆస్ట్రేలియా చేతిలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీని కోల్పోలేదు. 2018–19 అలాగే 2020–21 లో ఆస్ట్రేలియా గడ్డపైనే వారిని ఓడించి వరుసగా నాలుగుసార్లు ట్రోఫీని నిలబెట్టుకుంది. అయితే 2024–25 లో గంభీర్ కోచింగ్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్ 3–1తో సిరీస్‌ను కోల్పోయి, పదేళ్ల తర్వాత ట్రోఫీని ప్రత్యర్థికి అప్పగించింది. గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత జట్టులో ఆ దూకుడు తగ్గిందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ ఐదు ఘోర పరాభవాలు కూడా జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. మరి రాబోయే టీ20 వరల్డ్ కప్, వన్డే వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీల్లోనైనా టీమచవతీతీచండియా ఈ చేదు జ్ఞాపకాలను చెరిపేస్తుందో లేదో వేచి చూడాలి.

## గంభీర్ తప్పిదం వల్లే ఘోర ఓటమి

**వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైందని వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే అన్నాడు. జట్టులో తరుచూ మార్పులు చేయడం టీమిండియా ఓటమిని శాసించిందని అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2–1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచిన టీమిండియా.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ తొలి వన్డే సిరీస్ గెలిచింది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ పరాజయంపై మాట్లాడిన రహానే.. టీమిండియా ఓటములపై బరాబర్ ప్రశ్నలు వస్తాయని తెలిపాడు. 'జట్టు ప్రదర్శనపై కచ్చితంగా కఠినమైన ప్రశ్నలు ఎదురవుతాయి. భారత్ గత 9 వన్డేల్లో ఐదు ఓడిపోయింది. అందుకు కారణం.. జట్టులో అతిగా మార్పులు చేయడం. అందుకే మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు తమ స్థానాలపై భరోసా కావాలని చెబుతున్నా. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు సిద్ధమవుతున్నప్పుడు మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు భద్రతతో పాటు స్పష్టత అవసరం. ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో కొందరు ఆటగాళ్లను ఆడించాలనుకున్నప్పుడు.. ఆ విషయంలో వారికి స్పష్టత ఉండాలి. ఓటములు ఎదురైనప్పుడు ప్రశ్నలు వస్తాయి. అది చాలా సహజం. ఎందుకంటే అభిమానులు భారత క్రికెట్‌తో అంతగా ముడిపడి ఉంటారు. భారత బాగా ఆడాలని, మ్యాచ్ గెలవాలని, సిరీస్ గెలవాలని కోరుకుంటారు. ముఖ్యంగా భారత్‌లో ఆడుతున్నప్పుడు ఓటమిని ఏ మాత్రం సహించరు. న్యూజిలాండ్‌ది ఏ టీమ్? బీ టీమ్ కావచ్చు. కానీ భారత్ సునాయసంగా 3–0తో ఈ సిరీస్ గెలుస్తుందని అంతా భావించాం. భారత జట్టుపై అంతలా అంచనాలు ఉన్నాయి. కానీ న్యూజిలాండ్ ఆడిన తీరు అద్భుతం. భారత్ కేవలం ప్రక్రియను నమ్ముకోవాలి. మరో ఆరు నెలల వరకు భారత్‌కు వన్డే సిరీస్ లేదు. జట్టును తిరిగి సిద్దం చేసుకోవడానికి మేనేజ్‌మెంట్ ఈ సమయాన్ని ఉపయోగించుకోవాలి. టీ20 ప్రపంచకప్ తర్వాత కూడా ఖాళీ సమయం లభించనుంది. సరైన ఆటగాళ్లను ఎంచుకోవడంతో పాటు కాంబినేషన్‌ను కనుగోవడం, ఆటగాళ్లకు మద్దతుగా నిలవడం కీలకం.'అని రహానే చెప్పుకొచ్చాడు.

## స్టేడియంలో చెలరేగిన మంటలు.. ప్రాణభయంతో పరుగులు తీసిన జనం!

ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (జనవరి 20) పెర్త్ వేదికగా పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్స్ మధ్య క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుండగా, స్టేడియంలోని ఒక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెర్త్ ఆప్టస్ స్టేడియం భవనానికి బయటి వైపు ఉన్న ఒక గది నుంచి నల్లటి పొగ భారీగా ఆకాశంలోకి వ్యాపించడంతో స్టేడియంలో ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరగడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. వెంటనే అప్రమత్తమైన స్టేడియం సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం స్టేడియం బయటి గదిలో జరగడంతో ప్రాణనష్టం తప్పింది. ఆటగాళ్లకు లేదా ప్రేక్షకులకు ఎటువంటి హాని కలగలేదు. కాసేపు గందరగోళం నెలకొన్నప్పటికీ, మంటలు అదుపులోకి రావడంతో మ్యాచ్‌ను యథావిధిగా కొనసాగించారు. అయితే, ఇటీవల సౌతాఫ్రికాలో జరిగిన ఎస్ఏ20 మ్యాచ్ సందర్భంగా స్టేడియం పార్కింగ్‌లో మంటలు రావడం, ఇప్పుడు బిగ్ బాష్‌లో ఇలా జరగడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ క్వాలిఫైయర్ పోరులో పెర్త్ స్కార్చర్స్ బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 30 బంతుల్లో 49 పరుగులతో మెరుపులు మెరిపించినప్పటికీ, మిగిలిన వారు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. కెప్టెన్ ఆష్టన్ టర్నర్ 29 పరుగులు చేయగా, పర్త్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 147 పరుగులు మాత్రమే చేయగలిగింది. సిడ్నీ సిక్సర్స్ బౌలర్లు మిచెల్ స్టార్క్, బెన్ డ్వార్షుయిస్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పర్త్ జట్టును కట్టడి చేశారు. స్టేడియంలో మంటల టెన్షన్ ఉన్నప్పటికీ, మైదానంలో ఆట మాత్రం రసవత్తరంగా సాగింది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆలోచింప చేసే అద్భుత సినిమా దండోరా

## సినిమాను చూసి మెచ్చుకున్న ఎన్టీఆర్





తెలుగులో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు ప్రశంసలు అందుకున్న 'దండోరా' సినిమాపై అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసల వర్షం కురిపించాడు . ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'ఇప్పుడే దండోరా సినిమా చూశాను. ఇది ఎంతో లోతైన, శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే చిత్రం. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, బిందు మాధవిలు తమ నటనతో సినిమా ఆద్యంతం అద్భుతంగా రాణించారు. ఇంతటి బలమైన రచనతో, మన మూలాలకు దగ్గరగా ఉండే కథను ఎంతో చక్కగా తెరకెక్కించిన దర్శకుడు మురళీ కాంత్ గారికి నా హ్యాట్సాఫ్. ఇలాంటి గొప్ప ప్రయత్నాన్ని ప్రోత్సహించి, నిర్మించిన రవీంద్ర బెనర్జీ గారికి అభినందనలు. ఈ గొప్ప చిత్రంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అంటూ జూనియర్ ఎన్టీఆర్ రాసుకొచ్చాడు. అయితే ఎన్టీఆర్ లాంటి గ్లోబల్ స్టార్ నుంచి ప్రశంసలు అందడంతో చిత్ర యూనిట్ అమితానందంలో మునిగిపోయింది. 'ఎన్టీఆర్ అన్న నా పేరు పలికారు, ఇది నాకు చాలు' అంటూ దర్శకుడు మురళీ కాంత్ భావోద్వేగానికి లోనవ్వగా, నిర్మాత ఇది తమకు అసలైన విజయం అని సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఎన్టీఆర్ ప్రశంసలతో ఈ సినిమాకు ఒక్కసారిగా విపరీతమైన క్రేజ్ పెరగడమే కాకుండా, ప్రస్తుతం ఇండియాలో అమెజాన్ ప్రైమ్ టాప్-2లో ట్రెండింగ్‌లో నిలుస్తూ రికార్డు సృష్టిస్తోంది.

# విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా

## హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు





తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్ట్స్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల తర్వాత విజయ్ సేతుపతి కెరీర్‌లో ఈ మణిరత్నం సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లాలా ఎ÷-లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మారుతి తదుపరి ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు




టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మారుతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు, ప్రభాస్‌తో చేసిన ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా సాబ్' అనంతరం ఆయన తదుపరి ప్రాజెక్టుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై తాజాగా ఒక స్పష్టత వచ్చింది, నిజానికి గత కొన్ని రోజులుగా మారుతి ఒక మెగా హీరోతో సినిమా చేయబోతున్నారని, స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. దీనికి తోడు కొన్ని నిర్మాణ సంస్థల పేర్లు, నిర్మాతల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి, ఈ ప్రచారం కాస్తా వైరల్ కావడంతో అభిమానుల్లో అయోమయం నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, మారుతి తదుపరి సినిమా గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలన్నీ కేవలం పుకార్లు మాత్రమే, అవి పూర్తిగా నిరాధారమైనవని, అందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన పీఆర్ టీమ్ ప్రకటించింది, కేవలం క్లిక్ బైట్స్ కోసం లేదా అంచనాల కోసం సృష్టించిన వార్తలుగా వీటిని పరిగణించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మారుతి తన ప్రతి ప్రాజెక్టును చాలా ప్లాన్డ్‌గా అనౌన్స్ చేస్తుంటారు, ఒకవేళ తన తదుపరి సినిమా ఖరారైతే, ఆ వివరాలను ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా, సంబంధిత నిర్మాణ సంస్థల అధికారిక ప్రకటనల ద్వారా వెల్లడిస్తారు అని పేర్కొన్నారు. అనధికారిక మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని షేర్ చేయడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని మారుతి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

# బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా



ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో మ-ంస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.



# దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.



# స్టన్నింగ్ లుక్‌లో సెగలు పుట్టిస్తున్న రాశీ ఖన్నా!

రాశీ ఖన్నా.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. యువత ఫేవరెట్ హీరోయిన్‌గా పేరు దక్కించుకున్న ఈ సుందరి.. తొలిసారి 2013లో విడుదలైన 'మద్రాస్ కెఫే' అనే అని హిందీ చిత్రంలో భారత ఇంటెలిజెన్స్ అధికారి విక్రమ్ సింగ్ భార్య రూబీ సింగ్ పాత్ర ద్వారా సినీ రంగా ప్రవేశం చేసింది. రూబీ సింగ్ పాత్రలో నటించడానికి ప్రత్యేకమైన శిక్షణ కూడా తీసుకుంది రాశి ఖన్నా. తెలుగులో తొలిసారి అక్కినేని ఫ్యామిలీ ప్రెస్టేజియస్ మూవీగా నిలిచిన 'మనం' సినిమాలో చిన్న పాత్ర పోషించి తెలుగు తెరకు పరిచయ-ంమైంది. ఈ ఒక్క పాత్ర ఈమెకు హీరోయిన్గా అవకాశం అందేలా చేసింది. అలా తొలిసారి 'ఊహలు గుసగుసలాడే' అనే సినిమాలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అనే పాత్ర పోషించి తన నటనతో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా హీరోయిన్గా మంచి పేరు దక్కించుకుంది.. ఈ సినిమా తర్వాత వరుసగా జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీం , హైపర్ , జై లవకుశ, రాజా ది గ్రేట్, శ్రీనివాస కళ్యాణం ఇలా పలు తెలుగు చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇటు తెలుగులోనే కాకుండా అటు తమిళ్లో కూడా వరుస సినిమాలు చేసి మెప్పించింది. ఇకపోతే వరుసగా చిత్రాలు చేస్తోంది కానీ స్టార్ హీరోయిన్ రేంజ్ లో అవకాశాలు అయితే లభించడం లేదు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఇందులో శ్రీలీల మరో హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే.. మరోవైపు మరో తెలుగు చిత్రంలో నటిస్తున్న ఈమె అటు హిందీ ' నాగ్జిల్లా: నాగ్ లోక్ కా పెహ్లాకాంద్' అనే హిందీ సినిమాలో కూడా నటిస్తోంది. అంతేకాదు విక్రాంత్ మాస్సే హీరోగా నటిస్తున్న ఒక హిందీ సినిమాలో కూడా అవకాశం దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అలాగే హిందీ వెబ్ సిరీస్ ఫర్జీ 2 లో కూడా రాశిఖన్నా నటిస్తోంది. షాహిద్ కపూర్ తో కలిసి ఈ సీక్వెల్ లో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. అంతేకాదు ఆర్ మాధవన్ తో కలిసి ఒక టైం ట్రావెల్ మూవీ చేస్తున్న ఈమె ఒక పంజాబీ వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861